www.jagritiweekly.com

సంపుటి : 76 సంచిక : 18 పుటలు : 52

జాగృతి

కలి 5125 - శ్రీ శోభకృత్ ఫాల్గుణ శుద్ధ పాడ్యమి

11-17 మార్చి 2024

వెల : ₹20/-

ఆ రాష్ట్రాలకేమయింది?

కర్ణాటకలో అసెంబ్లీ ఫలితాలు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నాయని ఆనాడు తెలిసిన మరుక్షణమే పాకిస్తాన్ అనుకూల శక్తులు రెచ్చిపోవడం మొదలుపెట్టాయి.
తమిళనాడులో డీఎంకే, కేరళలో సీపీఎం తమవైన పంథాలో దేశ వ్యతిరేకతను స్పష్టంగా ప్రదర్శిస్తున్నాయి

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

లక్ష్మణుడి గుడిలో సర్వే

లక్నోలో తీలేవాలి మసీదు ఉంది. గోమతి ఒడ్డున లక్ష్మణ్ తీలే (దిబ్బ) మీద అది ఉంది. ఇదేమీ వింత కాకపోవచ్చు కానీ, దీని వెనుక ఒక మంచి చారిత్రక వాస్తవం ఉంది మరి! ఆ మసీదు ప్రాంగణంలోనే శేషనాగేశ తిలేశ్వర్ ఆలయం ఉంది. ఈ మసీదులో కూడా సర్వే జరిపించాలని ఆదేశించవలసిందిగా కింది కోర్టును ఆశ్రయించవచ్చునని లక్నో జిల్లా కోర్టు కక్షిదారులకు పచ్చజెండా ఊపింది. ఇలాంటి సర్వేలు ఏమీ జరగకూడదంటూ ముస్లిం పక్షం వేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. సున్నీ కేంద్ర వక్ఫ్ బోర్డు అభిప్రాయం ప్రకారం 1991 నాటి ప్రార్థనాస్థలాల చట్టం ప్రకారం ఈ మసీదును యథాతథంగా ఉంచవలసిందే. సరిగ్గా ఈ విషయాన్నే జిల్లా కోర్టు తిరస్కరించింది. నిజానికి ఈ మసీదులో సర్వే జరిపించవచ్చునని సెప్టెంబర్ 25, 2017లోనే న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

లక్ష్మణ్ తీలాను నిర్మించినవాడు రాముడి సోదరుడు లక్ష్మణుడని హిందువులు కోర్టులో వాదించారు. ఇక్కడ పురాతన శేషనాగేశ్ తిలేశ్వర్ ఆలయం ఉండేదని వారి వాదన. ఇంకా కొన్ని హిందూ దేవీదేవతల విగ్రహాలు ఇక్కడ ఉండేవని, వాటిని 2013లో ధ్వంసం చేశారని కూడా హిందువుల ఆరోపణ. ఆ సంవత్సరం వేసిన వ్యాజ్యంలోనే లక్ష్మణ్ తీలే మసీదులో సర్వే జరిపించాలని హిందువులు కోరారు. అక్కడ మసీదు నిర్మాణం కోసం భవ్యమైన హిందూ ఆలయాన్ని ఔరంగజేబు కాలంలో కూల్చారని ఆ కేసులోనే హిందువులు పేర్కొన్నారు. మసీదు కట్టిన ఆ స్థలం హిందువులదని, కాబట్టి దాని అప్పగింతకు ఆదేశాలు ఇవ్వాలని హిందువులు వాదిస్తున్నారు. ఈ కేసును కూడా జ్ఞానవాపి, మథుర కేసులు వాదిస్తున్న న్యాయవాది హరిశంకర్ జైనే వాదిస్తున్నారు. అయోధ్యలో సర్వే జరిగింది. కాశీలో జరిగింది. ఇప్పుడు లక్నో వంతు.

MUDUGANTI
CREATION
A VIRINCHI VARMA FILM
HI'STORY NEEDS TO BE TOLD
PRODUCER MUDUGANTI RAVINDER REDDY
GNANA SHEKAR V.S GOPI SUNDER
VANISRI PODUGU UMA RAVINDER

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.

Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి	అసోసియేట్ ఎడిటర్
సబ్ ఎడిటర్	9959991304

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

ముఖపత్ర కథనం

ఆ రాష్ట్రాలకేమయింది?

6లో

చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ **"To Bank / UPID"** ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు **Remarks** దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 | **సంవత్సర చందా రూ.850**

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

- సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

తమిళనాడు ద్రవిడస్థాన్ అయిపోలేదు. అందుకోసం మహమ్మదలీ జిన్నా తోడుగా ఈవీ రామస్వామి నాయకర్ చేసిన ప్రయత్నం ఆదిలోనే తుస్సుమంది. ఈ ప్రమాదకర, స్వార్థపూరిత కోరికను పాకిస్తాన్ వేర్పాటువాది జిన్నాయే కాదు, బ్రిటిష్ వాడు కూడా చీదరించుకున్నాడు. కానీ తమిళనాడు ఏనాడో ద్రవిడస్థాన్‌గా మారిపోయిందనే పిచ్చి భ్రమలలో ఉంటారు చాలామంది డీఎంకే నాయకులు. కార్యకర్తలనీ, వారసులనీ కూడా ఉంచుతారు. అలాంటివారిలో ఒకడే ఉదయనిధి స్టాలిన్. తమిళనాడు అంటే హిందూ ద్వేషానికి అతి పెద్ద వేదిక అన్నదే ఉదయనిధి పార్టీ నిశ్చితాభిప్రాయం. సనాతన ధర్మాన్ని ఎంత దూషిస్తే తమకు అంత బలమన్న వెర్రితనం కూడా అక్కడ తక్కువేమీ కాదు. అలాంటి రాజ్యానికి తామే శాశ్వత ఏలికలమని ఉదయనిధి పిచ్చి నమ్మకం. సనాతన ధర్మం మీద పేలుడు దాని ఫలితమే.

కానీ తాడిని తన్నేవాడు ఒకడు ఉంటే, వాడి తల తన్నేవాడు వేరొకడు ఉంటాడు. ఇది ప్రకృతిధర్మం. అధికార మదంలో, పదవితో వచ్చిన మత్తులో ఇది గుర్తించరు ద్రవిడవాదంలో కూరుకుపోయిన దౌర్భాగ్యులు. దాని ఫలితం దారుణంగానే ఉంటుంది. ఉండాలి కూడా. 'సనాతన ధర్మాన్ని మార్చడం అన్న ఆలోచనే దండగ. కొన్నింటిని వ్యతిరేకించాలని అనుకోకూడదు. వాటిని వ్యతిరేకించడం కాదు, కూకటివేళ్లతో పెళ్లగించాలి, అంతే. డెంగ్యు జ్వరాన్నీ, దోమలనీ, మలేరియానీ లేదా కరోనానీ వ్యతిరేకించడం కాదు, నిర్మూలించాల్సిందే' ఇవి, మేధావుల పేరుతో చెలామణి అవుతున్న పనికిమాలిన రచయితల వేదిక మీద రెచ్చిపోయి ఉదయనిధి కూసిన కూతలు. ఇన్నాళ్లకి పాపం పాక్షికంగా పండింది. నిరుడు కూసిన ఆ కూతల మీద ఈ ఫిబ్రవరి 4వ తేదీన సుప్రీం కోర్టు గూబ గుయ్యిమనే రీతిలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. సిగ్గూశరం ఉన్న మనిషి ఎవడైనా అత్యున్నత న్యాయస్థానం వ్యక్తం చేసిన ఈ అభిప్రాయానికి వెంటనే రాజీనామా చేసి పోయేవాడు. ఇక్కడ అలాంటి విలువను ఆశించలేం.

'నువ్వొక మంత్రివి! నిరక్షర కుక్షివి కాదు. పరిణామాలు (ఇలాంటి

శాలివాహన 1945 శ్రీ శోభకృత్ ఫాల్గుణ శుద్ధ పాడ్యమి

లోపలి పేజీలలో...

చర్చ

రెండు రాష్ట్రాలకు మేలు చేయనున్న 'షాపూర్ కంది'

20లో

ప్రత్యేక వ్యాసం

చిన్నారుల భవితకు చిరునామా టీకా....

26లో

యాత్ర

పర్యాటకానికి కొత్త నిర్వచనం బుద్ధభూమి వేడుక

34లో

జాగృతి

సంపాదకీయం

కారుకూతల కూసిన తరువాత) ఎలా ఉంటాయో తెలిసి ఉండాలి' ఇదీ అత్యున్నత న్యాయస్థానం అన్నమాట.ఆర్టికల్ 19(1)(ఎ), 25వ అధికరణాల ప్రకారం దక్కిన వాక్‌స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛ హక్కును నీవు పూర్తిగా దుర్వినియోగం చేశావు' అని కూడా కోర్టు కర్రు కాల్చి వాతపెట్టింది. వాగేవన్నీ వాగేసి చివరికి శరణు శరణంటూ ఈ న్యాయస్థానానికి రావడం ఏమిటి అని కూడా కడిగేసింది. నాలుక తీటను ప్రదర్శించిన తరువాత తన మీద వెల్లువెత్తిన కేసులలో ఎఫ్ఐఆర్‌లు అన్నింటిని ఒకే అంశంగా చూడాలంటూ ఈ వీర హిందూ వ్యతిరేక మంత్రి సుప్రీం కోర్టును ఆశ్రయించడం జుగుప్సాకరంగా ఉంది. ఇలా సమాజంలో

సనాతన ద్వేషులకు చెంపదెబ్బ

మంటలు రేపే మాటాలన్నీ మాట్లాడి, పీకల్లోతు కష్టాల్లో మునిగిన తరువాత కోర్టు సాయం కోరడం ఏమిటని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపంకర్ దత్తా నిలదీశారు. నిజమే, నోటినిండా ఇంత రోత ఉన్నవాడిని కూడా కోర్టులు రక్షించడ మేనా అన్న ప్రశ్న వస్తుంది మరి! ఏ కోర్టు పిలిచినా సనాతన ధర్మం గురించి నా అభిప్రాయం ఏదైతే ఉందో అదే చెబుతాను అని జబ్బ చరుచుకున్న వీరాధి వీరుడు ఇతడు. కానీ ఎఫ్ఐఆర్‌ల వెల్లువతో తోక ముడిచాడు. సనాతన ధర్మం సామాజిక న్యాయానికి వ్యతిరేకమని ఇతడు చెప్పేసిన తీర్పును సమున్నత న్యాయ స్థానం ఈడ్చి తన్నిందంటే అతిశయోక్తి కాదు. అసలు సనాతన ధర్మం మీద ఇలాంటి అభిప్రాయం వ్యక్తం చేయడానికి అతడికి ఉన్న హక్కు, అర్హత ఏమిటి?

చెన్నైలో ఉండి సనాతన ధర్మం గురించి నీచాతినీచంగా వాగినంత సులువేమీ కాదు, తరువాతి పరిణామాలను ఎదుర్కొనడం! ఇలాంటి వాగుడుకి వేదికను ఏర్పాటు చేసిన సదరు తైనాతీలు, గంధోళిగాళ్లు, కేతిగాళ్లు ఇప్పుడయితే ముందుకు రారు. ఆ నాలికతీట మనిషిని జుట్టు పట్టుకుని కోర్టు ముంగిట నిలిపాయి ఎఫ్ఐఆర్‌లు. ఇతడి తాత వీర నాస్తికుడు కావచ్చు. ఇతడి తండ్రి ముఖ్యమంత్రి హోదాలో ఉన్న హిందూ వ్యతిరేకి కావచ్చు. అంతమాత్రానే ఏది బడితే అది మాట్లాడితే చెల్లదు. కోట్లాదిమంది మనోభావాలతో ఇష్టారీతిన అడుకుంటానంటే వీలుకాదు. ఇప్పుడు సుప్రీం కోర్టు ఎఫ్ఐఆర్‌లు అన్ని కలిపి చూడాలన్న ఉదయనిధి విన్నపాన్ని మార్చి 15న పరిశీలిస్తానని చెప్పింది.

సనాతన ధర్మాన్ని విమర్శించే ఉదయనిధి వంటి అజ్ఞానులకీ, స్వయం ప్రకటిత ఉదారవాదులకీ, కిరాయి వాగుడుకాయలకీ, నకిలీ మేధావులకీ ఈ దేశంలో లోటు లేదు. ఈ బాపతు చీదర మందకి సుప్రీం కోర్టు మాటల గడ్డి పెట్టాయి. స్టాండప్ కమేడియన్లు, కొందరు రచయితలు, ఇతర మతాల వారు హిందూధర్మాన్ని విమర్శించడానికి పోటీ పడుతూ ఉంటారు. హిందువులు సమున్నత భావంతో పూజించే దేవీదేవతల గురించి ఈ శునకాలు చిరకాలంగా మొరుగుతూనే ఉన్నాయి. హిందువుల సహనమే, ఓరిమే వీళ్లందరికీ చేతకానితనంగా కనిపిస్తున్నది.

ద్రవిడవాదం పేరుతో జరిగిన భారతీయ విలువల విధ్వంసం అంతర్జాతీయంగా దేశం పరువు తీసింది. భారతీయతను అవమానించింది. తమిళనాట ద్రవిడవాదానికీ, రాజకీయానికీ అవినాభావ సంబంధం ఉంది. అలాగే అక్కడి రాజకీయాలదీ, చలనచిత్ర రంగానిదీ విడదీయలేని బంధం. అలా ద్రవిడవాదం భారత చిత్ర పరిశ్రమను, ప్రధానంగా భారత దక్షిణ ప్రాంత రాష్ట్రాల సినిమా పరిశ్రమను బాగు చేయడం ఏమాత్రం సాధ్యం కాని స్థాయిలో భ్రష్టు పట్టించింది. కళా ప్రక్రియలను, రూపాలను విష పూరితం చేసింది. ఈ రుగ్మత తమిళ చలనచిత్ర రంగం నుంచి పలువురు తెలుగు చలనచిత్ర దర్శకులు స్వీకరించారు కూడా. సుప్రీంకోర్టు వ్యాఖ్యలు ద్రవిడవాదపు నోటి దురుసును వదిలిస్తాయేమో చూడాలి! ★

36లో

కథ

బఫూన్

- పుట్టగంటి గోపీకృష్ణ



పోటీకి విముఖత-మందగించిన కారు వేగం (తెలంగాణ) - 14
అప్పుల కోసం తాకట్టులో ప్రభుత్వ ఆస్తులు (ఆంధ్రప్రదేశ్) - 16
రాగ'రత్నం' శ్రీరంగం (మహిళ) - 22
భారత్-గ్రీస్ సంప్రదాయ మిత్రులు (అంతర్జాతీయం) - 24
వాస్తవాలు గమనిస్తున్న ముస్లిం మైనార్టీలు (జాతీయం) - 28
అవినీతి కేసులలో ఎవరూ అతీతులు కారు (తీర్పు) - 40
భారత క్రికెట్ 'చక్రధారి' రవిచంద్రన్ అశ్విన్! (క్రీడ) - 43
కుహనా రాజకీయ చిత్రాలకు చుక్కెదురు! (సినిమా) - 50

కేఫ్‌లో ఐఈడీ బ్యాగ్ ఉంచిన వ్యకి (టోపీతో)

ఆ రాష్ట్రాలకే

ఈ పార్టీల నాయకులు, ప్రభుత్వాధినేతలు ఎవరూ కూడా జరిగిన ఘటనల మీద బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంలో ప్రకటనలు ఇవ్వకపోవడమే వింత. జాతీయ స్థాయి నాయకులు తమకు పట్టనట్టే ఉన్నారు. స్థానిక నాయకులు ఘటనలోని తీవ్రతను తగ్గించి చూపే యత్నం చేస్తున్నారు. ఇందుకు కాంగ్రెస్ మంచి ఉదాహరణ. వాస్తవాలను అంగీకరిస్తే అది మోదీకి అనుకూలమవుతుందేమోనన్న విధ్వంసకర ధోరణి వారిలో కనిపిస్తున్నది.

మరొక దక్షిణాది రాష్ట్రం తమిళనాడులో హిందూత్వ మీద పోరాటం పేరు మాటున భారత వ్యతిరేకత పెచ్చరిల్లిపోతున్నది. కొద్దికాలం క్రితం సాక్షాత్తు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కుమారుడు ఉదయనిధి స్టాలిన్ హిందూత్వను, సనాతన ధర్మాన్ని కూకటివేళ్లతో పెళ్లగించడమే పరిష్కారమన్నాడు. పైగా ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని కోర్టులు పిలిచినా తను అదే మాట చెబుతానని విర్రవీగుతున్నాడు. రాకెట్ లాంచింగ్ కేంద్రం ప్రారంభోత్సవ వేళ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పత్రికా ప్రకటనలో చైనా జెండాతో రాకెట్ బొమ్మ వేయడం మరింత వివాదానికి దారి తీసింది. హిందూ, హిందీ వ్యతిరేకత పేరుతో వేర్పాటువాదాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలన్న తపన ప్రస్తుత డీఎంకే ప్రభుత్వంలో, పార్టీలో కూడా నున్నప్పటం. ఇక భారతీయ జనతా పార్టీని వ్యతిరేకించడానికీ, భారతదేశాన్ని ధిక్కరించడానికి మధ్య విభజన రేఖను వర్తమాన కేరళ ఎప్పుడో మరచిపోయింది. హిందూత్వను అరికట్టాలన్న నినాదంతో ముస్లిం మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న ఘనత అక్కడి అధికార సీపీఎంకూ, పినరయ్ విజయన్ ప్రభుత్వానికి దక్కుతుంది. ఈ మూడు రాష్ట్ర ప్రభుత్వాల రహస్య ఎజెండా విభజన అనేది సుస్పష్టం. ఇందుకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ మద్దతు దండిగా ఉంది. దక్షిణ ప్రాంతా భారత రాష్ట్రాలకు నిధుల విషయంలో అన్యాయం జరుగుతున్నదంటూ పార్లమెంట్ బయట వ్యాఖ్యానించిన సురేశ్ కాంగ్రెస్ సభ్యుడే. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సోదరుడే. కాంగ్రెస్ పార్టీ జాతీయవాదాన్ని మరచి, అదొక విదేశీయుడు స్థాపించిన పార్టీయేనని కాస్త ఆలస్యంగానే అయినా ఇప్పుడు తన వైఖరిని దిగంబరంగా ప్రదర్శిస్తున్నది. డీఎంకే ప్రత్యేక ద్రవిడస్థాన్ కావాలని, అందుకు జిన్నా మద్దతు తీసుకోవాలని ఆలోచించిన పార్టీ. ఇక కమ్యూనిస్టులకు ఈ దేశ జాతీయతకు ఏనాడూ సంబంధం లేదు. బీజేపీ వ్యతిరేకత పేరుతో ఈ మూడు పార్టీలు, వాటి ప్రభుత్వాలు జాతీయ సమైక్యతకు సవాళ్లు విసురుతున్నాయని చెప్పడం తొందరపాటు కాదు. దీనికి తోడు హైదరాబాద్‌లోని ఎంఐఎం పనిచేస్తున్నది.

బీజేపీని ఓడించాలన్న ఒక ముసుగుతో ఇవన్నీ కలసి దేశ ఐక్యతకు, భంగం కలిగిస్తూ వేర్పాటువాదాన్ని బాహాటంగానే ప్రోత్సహిస్తున్నాయి. కర్ణాటకలో బీజేపీ ఓడిపోయి, కాంగ్రెస్ ఎన్నికైన వెంటనే ఎందుకీ జాతిద్రోహం బయటపడింది? దీని గురించి భారతీయులంతా ఆలోచించాలి. పేలుళ్లు, మత కల్లోలాలు లేకుండా గడచిన పదేళ్లుగా దేశాన్ని కాపాడుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని అభాసు పాలు చేయడమే వీటి లక్ష్యమా? మోదీ గ్రాఫ్‌ను దింపడమే ప్రస్తుత కర్తవ్యం అంటూ రైతు ఆందోళనలో పాల్గొన్న ఒక వ్యక్తి చెప్పినట్టు ఈ పార్టీలు, వాటి నాయకుల ఉద్దేశం కూడా అదేనా? ఆ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న హిందూ వ్యతిరేకతను, బుజ్జగింపు రాజకీయాలను మతోన్మాద, పాక్ అనుకూల శక్తులు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నాయని అనుకోవడం కూడా అసమంజసం కాబోదు. మెజారిటీ ప్రజలను, కేంద్ర ప్రభుత్వాన్ని నిరంతరం వ్యతిరేకిస్తూ ఉండడం, అసలు కేంద్ర దర్యాప్తు సంస్థలకు ప్రవేశమే ఉండదని బాహాటంగా చెప్పడం వంటివి కూడా దేశ వ్యతిరేక శక్తులకు ఊతం ఇచ్చేవే. ఇటీవల కర్ణాటకలోనే మరొక ఉదంతం కూడా జరిగింది. అయితే దీనికి పెద్దగా ప్రచారం రాలేదు. రాష్ట్రంలోని కాదబా ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న అమ్మాయిల మీద కొందరు వచ్చి

భారతదేశ దక్షిణ ప్రాంతానికి ఏమైంది? కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్న వారందరినీ వేధిస్తున్న ప్రశ్న ఇది. ఉచిత హామీలతో పది నెలల క్రితం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఫలితాలు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నాయని తెలిసిన మరుక్షణమే పాకిస్తాన్ అనుకూల శక్తులు రెచ్చిపోవడం మొదలుపెట్టాయి. బెలగావి దగ్గర లెక్కింపు కేంద్రం దగ్గర పాకిస్తాన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అదే కలచివేస్తున్న అంశం. తరువాత హిందూ దేవాలయాల మీద పన్ను విధించే సాహసానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఒడిగట్టి భంగపాటుకు గురైంది. అయినా ధీమా ఏమిటో తెలియదు, మళ్లీ అదే చట్టం తీసుకురావడం ఖాయమని కర్ణాటక ఉపముఖ్యమంత్రి నిస్సిగ్గుగా ప్రకటించాడు. ఇది జరిగి వారం కాకముందే శాసనసభలో పాకిస్తాన్ అనుకూల నినాదాలు. అదికూడా రాజ్యసభకు కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికైనప్పుడే. ఆ వెంటనే బెంగళూరులోని రామేశ్వరం కేఫ్ వద్ద ఐఈడీ పేలుడు. వీటికి పరాకాష్ట అన్నట్టు సాక్షాత్తు ఒక రాష్ట్ర మంత్రి శాసనసభలో పాకిస్తాన్ బీజేపీకి శత్రువేమో కానీ, కాంగ్రెస్ పార్టీకి కాదు అని ఒంటి మీద స్పృహే లేనట్టు మాట్లాడాడు. అది పొరుగు దేశం కాబట్టి, పొరుగును ప్రేమించాలి కాబట్టి ప్రేమిస్తాడట. హోంమంత్రి పరమేశ్వరన్ సభ సాక్షిగా చెప్పిన మాటలు ఇవే. ఒక ప్రశ్న. 1947, 1965, 1971 యుద్ధాలు, తరువాత కార్గిల్ సంఘర్షణ పాకిస్తాన్ మిత్రదేశంగానే చేసిందా? దానిని విశ్లేషిస్తూ ఆ మంత్రివర్యుడు కొత్త చరిత్ర రాయాలి. వేయేళ్లు పట్టినా పరవాలేదు, భారత్ మీద మతపరమైన విజయం సాధించాలి కాబట్టి జిహాద్‌ను ప్రకటించిన దేశం మిత్రదేశం ఎలా అవుతుందో కూడా ఇదే సందర్భంలో కాంగ్రెస్ వెల్లడిస్తే దేశప్రజలు ధన్యులవుతారు. తమిళనాడులో డీఎంకే, కేరళలో సీపీఎం తమవైన పంథాలో దేశ వ్యతిరేకతను స్పష్టంగా ప్రదర్శిస్తున్నాయి. దీనికంతకీ వారు పెట్టుకున్న పేరే సెక్యులరిజం. లేదా ఫెడరలిజం రక్షణోద్యమం.

మయింది?

యాసిడ్ చల్లారు. వారంతా కేరళ నుంచి వచ్చారని అనుమానాలు ఉన్నాయి.

ముంబై తరహా పేలుళ్లు, లుంబిని, గోకుల్‌చాట్ విధ్వంసం వంటి వాటిని మళ్లీ మళ్లీ సృష్టించాలని భారత వ్యతిరేక శక్తులు ప్రయత్నిస్తున్నట్టే ఉంది. మార్చి ఒకటో తేదీన బెంగళూరులోని రామేశ్వరమ్ కేఫ్‌లో సంభవించిన పేలుడు ఇలాంటి భావనకు వచ్చేటట్టు చేస్తోంది. మార్చి 1న, పట్టపగలు ఆ కేఫ్‌లో ఈ దుర్ఘటన జరిగింది. ఒక యువకుడు వచ్చి, రవ్వ ఇడ్లీకి ఆర్డర్ ఇచ్చి అది తినకుండానే వెళ్లిపోయాడు. కానీ తను కూడా తెచ్చిన బ్యాగ్‌ను మాత్రం అక్కడే వదిలి వెళ్లాడు. అక్కడ ఉన్న ఈ తొమ్మిది పది నిమిషాలు ఫోన్‌లో మాట్లాడుతూనే ఉన్నాడు. అయితే సీసీ ఫుటేజ్ చూసిన తరువాత అది నకిలీ ఫోన్ అని పోలీసులు నిర్ధారించుకున్నారు. అతడు బస్సు మీద వచ్చి వెళ్లాడని తెలుస్తున్నది. ఆ సమయంలో మొత్తం 26 బస్సులు అక్కడకు వచ్చి వెళ్లాయి. ఇంకొంచెం శోధించిన తరువాత ఒక్క క్లూ దొరికింది. అతడు 500డి బస్సు ఎక్కి రామేశ్వరమ్ కేఫ్‌కు కొంత ముందు (కుందలహల్లి స్టాపు) దిగి, అక్కడి నుంచి నడుచుకుంటూ వెళ్లాడు. గంట తరువాత అతడు తెచ్చిన బ్యాగ్‌లోని ఐఈడీ (ఇంటెన్సివ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్) పేలుడుకు కారణమైంది. పదిమంది గాయపడ్డారు. ఇంతకీ అతడు అంతా కలసి కేఫ్‌లో గడిపినది తొమ్మిది నిమిషాలే. వెంటనే కేసును రాష్ట్ర హోం శాఖ జాతీయ దర్యాప్తు సంస్థకు అప్పగించింది. ఈ నిర్ణయమే రామేశ్వరమ్ కేఫ్ పేలుడు తీవ్రతను వెల్లడిస్తుంది. మొదట సిలిండర్ పేలుడు వంటి అర్థంపర్థం లేని కారణాలు సాక్షాత్తు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చెప్పినా సకాలంలో మాత్రం మేలు కొన్నారు. పేలుడు తీవ్రతను ఆయన గుర్తించారు. ఈ పేలుడు, 2022లో జరిగిన మంగళూరు పేలుడు ఇంచుమించు ఒకే విధంగా ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ చెప్పారు. మంగళూరు పేలుళ్లకు ప్రెషర్ కుక్కర్‌ను ఉపయోగించారు. ఆటోలో ఉంచిన ఆ కుక్కర్ తరువాత పేలింది.ఏమైనా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పదవికి రాజీనామా చేయాలని ప్రతిపక్ష బీజేపీ గట్టిగానే కోరుతోంది. కానీ ఈ విషయం మీద ఇప్పటివరకు రాహుల్ గాంధీ, ఇతర ప్రముఖ కాంగ్రెస్ నాయకులు నోరు విప్పలేదు.

ఆ బ్యాగ్ తెచ్చి కేఫ్‌లో ఉంచడం, వెళ్లిపోవడం ఇవన్నీ ఒక పథకం ప్రకారమే జరిగాయి. బెంగళూరు పోలీసులు ముందు సేకరించిన కొన్ని వివరాలను బట్టి ఇది తెలిసింది. ఆ యువకుడు తన నివాసాలను పదే పదే మార్చాడు. అలాగే ప్రభుత్వ రవాణా సంస్థ వాహనాలలోనే ప్రయాణించాడు. ఐఈడీని అక్కడ ఉంచడానికి ముందు కొన్నిసార్లు రెక్కి కూడా జరిపాడని తేలింది. అతడు బ్యాగ్ ఉంచిన సమయం, పేలుడు జరిగిన సమయం మధ్యాహ్న భోజన సమయం. కాబట్టి తక్కువ శక్తి పేలుడే అయినా ఎక్కువ నష్టం జరుగుతుందని అంచనా వేసి ఉండవచ్చు. పార్లమెంట్ ఎన్నికలకు కాస్త ముందు ఇలాంటి వ్యూహంతో ఉన్న శక్తులు తరువాత విజృంభించవన్న పూచీ ఏమీ లేదు. అది జనం గమనించవలసి ఉంటుంది.

కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కొద్ది కాలమే అయింది. ఈ సమయంలోనే విద్రోహ శక్తులు, సంఘ వ్యతిరేక శక్తులు బలం పుంజుకున్నాయి. ఈ ధోరణిని ప్రోత్సహించే విధంగానే ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. ఇది ఆ పార్టీ కొత్త విధానం. బీజేపీ అధికారంలో ఉంటే అది సహించలేదు. గాంధీనెహ్రూ కుటుంబీకులు కానివారు ప్రధాని పదవిలో ఉన్నా ఆ పార్టీ నాయకులు తట్టుకోలేరు. ఇదే పదే పదే బయటపడుతున్నది.

– జాగృతి డెస్క్

ఇటీవల కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో చోటుచేసుకున్న సంఘటనలు మాతృదేశాభిమానుల్ని కలవరపాటుకు గురిచేశాయి. కర్ణాటకనుంచి రాజ్యసభకు పోటీచేసిన కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు సాధించడంతో ఆయన అనుయాయులు 'పాక్' అనుకూల నినాదాలు చేయడం మొదటిది కాగా, తమిళనాడులో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ 'ఇస్రో'కు చెందిన మరో లాంచింగ్ ప్యాడ్‌ను ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో 'చైనా' పతాకం దర్శనమివ్వడం రెండోది.

పాక్ మీద హిందుత్వ

కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మైనారిటీలను బుజ్జగించే రీతిలో తీసుకుంటున్న వివాదాస్పద నిర్ణయాలు మెజారిటీ వర్గం హిందువుల్లో ఆందోళన, అభద్రతాభావం ఒకపక్క పెరుగుతున్న తరుణంలో ఈ 'పాక్ అనుకూల నినాదాలు' పెనుదుమారం సృష్టించాయి. ఇక తమిళనాడు విషయానికి వస్తే, ప్రభుత్వం 'పొరపాటు' జరిగిందని చెప్పి, తప్పుకోవడానికి యత్నించినా, పొరపాటనేది క్షణకాలంలో జరిగే ఒక తప్పిదమన్న సంగతి ఎవరికి తెలియనిది? ప్రకటన తయారుచేసి దాన్ని డిజైన్ చేసే ప్రక్రియ కేవలం క్షణకాలంలో జరిగేది కాదు. ఎంతో సమయం పడుతుంది. దీన్ని 'పొరపాటు'గా ఎట్లా పరిగణించ గలం? ప్రజాస్వామ్యం పేరుతో మితిమీరిన స్వేచ్ఛ తెస్తున్న విపరిణామాలివి! ప్రతి దేశానికి బయటి శత్రువులుంటారు. మన దౌర్భాగ్యమేమంటే బయటి శత్రువులకంటే అంతర్గత శత్రువులే అధికం. ఈ రెండు రకాల శక్తులతో పోరాటం చేయాల్సిన దుస్థితిని ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్నది. తాము ఎంత పెద్ద తప్పు చేసినా దాన్ని చిన్న 'పొరపాటు'గా చిత్రీకరించడం లేదా దానికి ఎటువంటి ప్రాధాన్యత లేకుండా చేయడం పరిపాటిగా మారింది. 'సెక్యులరిజం'ను అడ్డంపెట్టుకొని 'ఉదారవాదం' పేరుతో చేస్తున్న సంకుచిత రాజకీయాలే నేడు దేశంలో జాతీయవాదాన్ని విస్తృతం కావడానికి దోహదం చేస్తున్నాయి. పై రెండు సంఘటనలు వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఎంతో కొంత మేలు చేస్తాయనడంలో ఎంతమాత్రం సందేహంలేదు.

కర్ణాటక రగడ

కర్ణాటకనుంచి కాంగ్రెస్ నాయకుడు నాజిర్ హుస్సేన్ రాజ్యసభకు ఎన్నికయ్యారన్న ప్రకటన వెలువడగానే, కొందరు ఆయన మద్దతుదార్లు పెద్దగా చప్పట్లు చేస్తూ 'పాకిస్తాన్ జిందాబాద్' నినాదాలిస్తున్న దృశ్యాలు న్యూస్ ఛానళ్లలో ప్రసారం కావడంతో వివాదం చెలరేగింది. దీనికి ముఖ్యమంత్రి సిద్దరామయ్య స్పందిస్తూ ఈ అంశంపై విచారణకు ఆదేశించామని, నినాదాల విషయం నిజమని తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అంతేకాదు "దేశభక్తి గురించి మాకు చెప్పనవసరం లేదు. ఇప్పటికే పోలీసులు సూ మోటో కేసు నమోదు చేసి ఏడుగురిని ప్రశ్నిస్తున్నారు. నేరానికి పాల్పడ్డవారిపై కఠిన చర్యలుంటాయని" స్పష్టం చేశారు. విచిత్రమేమంటే రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నయ్యద్ నాజిర్ హుస్సేన్ ఎన్నికైన సందర్భంగా ఆ పార్టీ సభ్యులు కర్ణాటక అసెంబ్లీలో పాక్ అనుకూల నినాదాలు చేశారని ఫోరెన్సిక్ నిపుణులు నిర్ధారించారు. ఇందుకు సంబంధించిన నివేదికతో పాటు, నినాదాలు చేస్తున్న సందర్భంగా నమోదైన వీడియో, ఆడియోలను సమర్పించడమే కాకుండా, ఇవి నిజమైనవేనని స్పష్టం చేశారు. నిందితుడిని మహమ్మద్ షఫీక్ నాషివుడిగా గుర్తించినట్టు హవేరి ఎస్.పి. అన్నుకుమార్ తెలపడం తాజా పరిణామం. "ఫిబ్రవరి 27న బెంగళూరు విధానసౌధ పోలీస్‌స్టేషన్‌లో కర్ణాటక అసెంబ్లీలో పాకిస్తాన్ అనుకూల నినాదాలపై కేసు నమోదైంది. దీనికి సంబంధించి నిందితుడు మహమ్మద్ షఫీక్ నాషివుడిని అందుపులోకి తీసుకున్నారని" ఆయన తెలిపారు. నిందితుడు హవేరీ జిల్లా బ్యాదగీ పట్టణానికి చెందిన ఎండు మిర్చి వ్యాపారి. కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ నాజిర్ హుస్సేన్ మద్దతుదారు. ఫిబ్రవరి 28న అతను విధానసౌధలోకి ప్రవేశించి, రాజ్యసభకు కాంగ్రెస్ నేత సయ్యద్ నాజిర్ హుస్సేన్ ఎన్నికైన సందర్భంగా పాకిస్తాన్ అనుకూల నినాదాలు చేసిన సంఘటనపై విధానసౌధ పోలీసులు సూ మోటో కేసు నమోదు చేసి ఏడుగురు వ్యక్తులను విచారించినట్లు, ప్రస్తుతం ఇతడిని ప్రశ్నిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఫిబ్రవరి 29న రాష్ట్ర మంత్రివర్గం ఈ ఫోరెన్సిక్ నివేదికను క్షుణ్ణంగా పరిశీలించి విధానసౌధ సెక్యూరిటీ డి.సి.పి.పై అసంతృప్తిని వ్యక్తం చేసింది. మరిప్పుడు ఇది నిజం కావడంతో ఆయన ఏం చర్యలు తీసుకోబోతున్నారని వేచిచూసిన వారికి కేవలం ఈ 'అసంతృప్తి వ్యక్తం చేయడంతో' సిద్దరామయ్య ప్రభుత్వం సరిపెట్టింది. సెక్యులరిజం మాటున బుజ్జగింపు రాజకీయాలు చేసే ప్రభుత్వాలు దేశవ్యతిరేకులపై ఇంతకుమించి కఠినచర్యను మనం ఆశించలేం! ఇక నయ్యద్ నాజిర్ హుస్సేన్ మాట్లాడుతూ, తాను 'నాజిర్ హుస్సేన్ జిందాబాద్', 'నాజిర్ సాహెబ్ జిందాబాద్', 'కాంగ్రెస్ పార్టీ జిందాబాద్' నినాదాలను విన్నాను కానీ 'పాకిస్తాన్ జిందాబాద్' నినాదాలు వినలేదని చెప్పడం కేవలం తన అనుచరుడిని వెనుకేసుకురావడానికి తప్ప మరోటికాదు.

వైరలైన వీడియో

ప్రభుత్వం ఎంతగా కప్పిపుచ్చాలని ప్రయత్నించినా మహ్మద్ షఫీక్ చేసిన నినాదాలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరలైంది. లోక్‌సభ ఎన్నికలు

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

ప్రేమ, అంటే ద్వేషం

సమీపిస్తున్నవేళ విపక్ష భారతీయ జనతాపార్టీకి ప్రభుత్వంపై విరుచుకుపడటానికి ఈ సంఘటన ఒక బలమైన అస్త్రంగా మారింది. నజీరుద్దీన్ మద్దతుదార్లు ఈవిధంగా జాతివ్యతిరేక నినాదాల సంఘటనపై ఎన్ఐఏ/ఐబీల చేత విచారణ జరపాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. దీనిపై అసెంబ్లీలో పెద్ద దుమారమే చెలరేగింది. అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యేలు జై శ్రీరామ్ అన్న నినాదాలు చేయగా, ముఖ్యమంత్రి సిద్దరామయ్య 'జై సీతారామ్' అంటూ ప్రతి నినాదాలు చేయడం విశేషం. ఫిబ్రవరి 29వ తేదీన విపక్ష నేత ఎ. అశోక్ నేతృత్వంలో 'రాజ్‌భవన్ చలో' ర్యాలీని నిర్వహించి రాష్ట్రంలో శాంతిభద్రతలను అదుపు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ డి.ఎన్.ఎలోనే పాకిస్తాన్ వున్నదంటూ, పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే క్షమాపణలు చెప్పాలంటూ బీజేపీ డిమాండ్ చేసింది. కారకాల ఎమ్మెల్యే సునీల్ జాతీయ పతాకం చేతబూని ర్యాలీ నిర్వహించడమే కాకుండా, నాజిర్ హుస్సేన్‌ను కాంగ్రెస్‌నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఇదేం తప్పిదం?

ట్యుటికోర్న్ జిల్లా కులశేఖరపట్టణంలో కొత్తగా నిర్మించబోయే భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోకి చెందిన స్పేస్ రాకెట్ లాంచ్ కాంప్లెక్స్‌కు ప్రధాని నరేంద్రమోదీ ఫిబ్రవరి 28న శంకుస్థాపన చేశారు. ఇది రాష్ట్రంలో రెండో లాంచ్ ప్యాడ్. లాంచ్ కాంప్లెక్స్‌నుంచి ఏటా 24 రాకెట్ ప్రయోగాలు చేపట్టవచ్చు. ఇక్కడ మొబైల్ లాంచ్ నిర్మాణాలు కూడా ఉండటం విశేషం. ఈ లాంచ్ కాంప్లెక్స్ తమిళనాడు మత్స్య, పశుసంవర్ధకశాఖ మంత్రి అనితా రాధాకృష్ణన్ ప్రాతినిధ్యం వహిస్తున్న తిరుచ్చందూర్ నియోజక వర్గంలో ఉండటంలో, ఆమె స్థానిక పత్రికల్లో ఒక ప్రకటన ఇచ్చారు. ఇందులో ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి స్టాలిన్‌ల చిత్రాలు రెండువైపులా మధ్యలో రాకెట్ కొనకు చైనా జాతీయపతాకం చిత్రం ఉండటంలో వివాదం చెలరేగింది. ఇస్రో కార్యకలాపాలు కేంద్ర ప్రభుత్వం పరిధిలోవి కనుక, ఈ లాంచ్‌ప్యాడ్ ఏర్పాటు ఘనత స్టాలిన్‌కి కట్ట బెట్టాలన్న ఉద్దేశంతో అత్యుత్సాహంతో విడుదల చేసిన ప్రకటనలో 'చైనా పతాకం' ఉండటం తమిళనాడు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేసింది. ఎన్నికల వేళ పరిస్థితి చేయిదాటి పోనీయకూడదన్న ఉద్దేశంతో మంత్రి అనితా రాధాకృష్ణన్ స్పందిస్తూ చిన్న పొరపాటు జరిగిందని అంగీకరించారు. తమ పార్టీ అధినేత కరుణానిధి కులశేఖరపట్టణంలో ఇస్రో తొలి లాంచ్ ప్యాడ్‌ను ప్రారంభించిన సంగతి గుర్తుచేశారు. ముఖ్యమంత్రి స్టాలిన్, తూత్తుకూడి లోక్‌సభ ఎంపి కనుమొజీలు లాంచ్‌ప్యాడ్ ఏర్పాటుకు ప్రధానికి గతంలో ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసిన సంగతి గుర్తుచేశారు. డీఎంకే ఎంపీ కనుమొళి ఈ విషయంలో ప్రభుత్వాన్ని వెనకేసుకు రావడానికి ప్రయత్నించిన తీరు హాస్యాస్పదంగా ఉంది. 'చైనాను శత్రుదేశంగా భారత్ ప్రకటించలేదు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను మామలాపురంకు ప్రధాని ఆహ్వానించారు కూడా. అటువంటప్పుడు వాస్తవాలను గ్రహించకుండా విషయాన్ని తప్పుదోవ పట్టించడం ఎంతవరకు సబబంటూ' ఆమె చేసిన వ్యాఖ్యల్లో ఎంతమాత్రం పసలేదు. కానీ బీజేపీ రాష్ట్ర నాయకుడు అన్నామలై మాత్రం డీఎంకే ప్రభుత్వానికి దేశభక్తి లేదని, తన చైనా ప్రేమను ఈ విధంగా వ్యక్తం చేసిందంటూ విరుచుకుపడ్డారు. అంతేకాదు సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ ఆంధ్రప్రదేశ్‌కు తరలివెళ్లడానికి కూడా డీఎంకేనే కారణమంటూ అన్నామలై విమర్శించారు. "ఇస్రో మొట్టమొదటి లాంచ్‌ప్యాడ్‌ను తమిళనాడులోనే ఏర్పాటు చేయాలనుకుంది.

ముఖ్యమంత్రి స్టాలిన్, తూత్తుకూడి లోక్‌సభ ఎంపి కనుమొజీలు లాంచ్‌ప్యాడ్ ఏర్పాటుకు ప్రధానికి గతంలో ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసిన సంగతి గుర్తుచేశారు. డీఎంకే ఎంపీ కనుమొజి ఈ విషయంలో ప్రభుత్వాన్ని వెనకేసుకు రావడానికి ప్రయత్నించిన తీరు హాస్యాస్పదంగా ఉంది.

ఇందుకోసం ఏర్పాటు చేసిన సమావేశానికి అప్పటి డీఎంకే ముఖ్యమంత్రి అన్నాదురై తీవ్రమైన భుజం నొప్పితో బాధపడుతూ తాను హాజరుకాలేక మంత్రి మథియజగన్‌ను పంపారు. సమావేశంలో ఆయన తనకేం సంబంధంలేనట్టు గానే వ్యవహరించడం చరిత్ర. కేవలం ఈ అలసత్వం, నిర్లక్ష్యం కారణంగానే స్పేస్ లాంచింగ్ ప్యాడ్ ఆంధ్రప్రదేశ్‌కు తరలి పోయింది. నిజానికి అప్పటికే ఎంతోకాలగా ఇస్రో వేచివుంది. కానీ డీఎంకే వ్యవహార శైలి కారణంగా తన నిర్ణయాన్ని మార్చుకుంది. ఈ పార్టీ పద్ధతి అప్పుడు ఇప్పుడు ఒకేమాదిరిగా ఉంది. ఒక రకంగా చెప్పాలంటే మరింత దిగజారిందంటూ" విమర్శించారు. తర్వాత తిరునల్వేలి సభలో ప్రసంగించిన ప్రధాని నరేంద్రమోదీ ఈ ప్రకటన విషయంలో డీఎంకే ప్రభుత్వ వైఖరిని తప్పుపట్టారు. అంతరిక్ష రంగంలో భారత్ ప్రగతిని డీఎంకే ఆమోదిస్తున్నట్టు లేదంటూ ఆయన చురకలంటించారు. ఇదిలా వుండగా స్టాలిన్ పుట్టినరోజు సందర్భంగా బీజేపీ మ్యాండరిన్ భాషలో ఆయనకు శుభాకాంక్షలు

ఉదయనిధి

తెలిపింది. ఆయనకిష్టమైన చైనా భాషలోనే ఈ శుభాకాంక్షలు చెబుతున్నట్టు దెప్పి పొడిచింది. బీజేపీ నేత, కేంద్ర మంత్రి ఎల్. మురుగన్ జరిగిన పొరపాటుకు డీఎంకే ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

బీజేపీ చేతికి కొత్త అస్త్రం?

ఈ చైనా పతాకం వివాదం భారతీయ జనతా పార్టీకి ప్రధాన అస్త్రాన్నిచ్చినట్లయింది. ఇప్పటికే రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న ఏఐఏడీఎంకే క్రమంగా బలహీన పడుతున్న తరుణంలో ఆ స్థానాన్ని భర్తీచేయాలని బీజేపీ ప్రయత్నిస్తున్నది. ఏఐఏ డీఎంకేకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు, ఇద్దరు మాజీ ఎంపీలు ఇప్పటికే బీజేపీలో చేరారు. తమిళనాడులో 39 లోక్‌సభ స్థానాలుండగా, పుదుచ్చేరిలో ఒక స్థానం ఉంది. అంటే ఈ రెండు ప్రాంతాలు కలిపి మొత్తం 40 ఎంపీ స్థానాలున్నాయి. 2014 ఎన్నికలతో పోలిస్తే 2019 ఎన్నికల్లో ఏఐఏడీఎంకే 15 శాతం ఓట్లవాటాను కోల్పోయి, 36 లోక్‌సభ స్థానాల్లో ఓటమి పాలైంది. ఈ ఎన్నికల్లో కేవలం 12 అసెంబ్లీ సెగ్మెంట్లలోనే లీడ్‌లో ఉండటం ఆపార్టీ దుస్థితిని తెలుపుతోంది.

కర్ణాటకలో బీజేపీకి ప్రస్తుతం 48% ఓట్లుండగా, జేడీఎస్‌తో కలవడం వల్ల 55% వరకు ఓట్లు సంపాదించవచ్చునని అంచనా వేస్తోంది. తమిళ నాడులో ప్రస్తుతం 12%గా ఉన్న ఓట్లు వచ్చే ఎన్నికల్లో 15%కు పెరగవచ్చని పార్టీ అంచనా వేస్తోంది. ఈ వివాదం నేపథ్యంలో 20%కు చేరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరంలేదని భావిస్తోంది. ఇక మొత్తం దక్షిణ భారత్ విషయానికి వస్తే దక్షిణ భారత్‌లో మొత్తం 130 లోక్‌సభ స్థానాలుండగా, బీజేపీకి 29 సీట్లున్నాయి. వీటిల్లో 25 కర్ణాటకలో, 4 తెలంగాణకు చెందినవి. ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల్లో పరిస్థితి భిన్నం. ఇక్కడ ప్రాథమిక విద్య, ఆరోగ్యం, సామాజిక, ఆర్థిక సమస్యలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. అయితే 2014 నుంచి ఈ రాష్ట్రాల్లో పార్టీ వేగంగా పుంజుకుంటోంది. దక్షిణాదిలో దేశం మొత్తంమీద జనాభాలో 18% మాత్రమే ఉన్నప్పటికీ, దేశ జీడీపీలో 35% వాటా ఈ రాష్ట్రాలదే. ప్రస్తుతం బీజేపీకి లోక్‌సభ లో 303 సీట్లుండగా, 2014లో వీటి సంఖ్య 282. ఈసారి నరేంద్రమోదీ 400 సీట్లు సాధన లక్ష్యంగా పావులు కదుపుతున్న నేపథ్యంలో, పార్టీ ప్రధానంగా దక్షిణాదిపై దృష్టి కేంద్రీకరించింది. కర్ణాటకలో 28, తమిళనాడులో 39, పుదుచ్చేరిలో ఒక లోక్‌సభ స్థానా లున్నాయి. తమిళనాడులో స్థానం సంపాదించేందుకు మోదీ 'కాశీ–తమిళ్ సంగమ్' వంటి కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రస్తుతం రాష్ట్రంలో బలంగా ఉన్న ద్రవిడ రాజకీయాలపై ఈ 'సాంస్కృతిక సమ్మేళన' మార్గం ఎంతమేర పనిచేస్తుందో చూడాలి. ★

కాంగ్రెస్ అనుకూల ఫలితాల వెంటే పాక్ అనుకూల నినాదాలు కూడా

పాక్ జిందాబాద్ నినాదాలకు బీజేపీ ఎమ్మెల్యేల నిరసన

కాలుతొక్కిన రోజే కావురం సంగతి తెలిసిపోతుందని సామెత. దాదాపు పది మాసాల క్రితం కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచిన సందర్భంలోనే పాకిస్తాన్ అనుకూల శక్తులు గళం విప్పాయి. కాంగ్రెస్ గెలుపు సంకేతాలు స్పష్టం కావడంతో మే 15, 2023 తిలక్‌వాడి (బెలగావి) ఓట్ల లెక్కింపు కేంద్రం దగ్గర 'పాకిస్తాన్ జిందాబాద్' అంటూ గుర్తు తెలియని వ్యక్తులు నినాదాలు చేశారు. మే 10వ తేదీన అక్కడ పోలింగ్ జరిగింది. బీజేపీ ఓడిపోతున్నట్టు, కాంగ్రెస్ గెలుస్తున్న ఖరారు కావడంతోనే కొందరు వ్యక్తులు, వారంతా కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులే, రెచ్చిపోయి పాక్ అనుకూల నినాదాలు చేశారని నివేదికలు అందాయి. దీని మీద ఎఫ్ఐఆర్ నమోదయింది. ఈ వార్త సామాజిక మాధ్యమాలలో రావడంతో హిందుత్వ సంస్థలు పలుచోట్ల ధర్ణాలు మొదలుపెట్టాయి. కాంగ్రెస్‌కు మొత్తం 224 అసెంబ్లీ స్థానాలలో 135 దక్కాయి. బీజేపీ 65, జేడీ (ఎస్) 19 స్థానాలు గెలిచాయి.

శాసనసభలలో, బయట పాకిస్తాన్ అనుకూల నినాదాలు చేయడం కశ్మీర్ నుంచి కర్ణాటక వరకు పాకిందని అర్థమవుతుంది. 2018లో మహ్మద్ అక్బర్ లోనే కశ్మీర్ శాసనసభలో పాకిస్తాన్ జిందాబాద్ అని నినాదం ఇచ్చాడు. ఇతడు నేషనల్ కాన్ఫరెన్స్ సభ్యుడు. 2023 వరకు ఈ కేసు నడిచింది. ఇతడు క్షమాపణ చెప్పాలని సుప్రీంకోర్టుకు ఇచ్చిన నివేదికలో కేంద్రం అప్పుడు కోరింది కూడా. బిహార్‌లోని అర్రా జిల్లాలో ఇలాంటి నినాదాలు చేసినందుకు ఐదుగురిని అదుపులోకి (2022) తీసుకున్నారు. పుణేలో జరిగిన ఒక కార్యక్రమంలో పాప్యులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా సభ్యులు పాకిస్తాన్ జిందాబాద్ అంటూ(2022) నినాదాలు చేశారు. ఆగస్ట్ 26,2021న ఉజ్జయినీలో మొహర్రం ఊరేగింపును పోలీసులు నిలిపివేయవలసి వచ్చింది. ఇందుకు కొవిడ్ కారణమని చెప్పినా, నిజానికి ఆ ఊరేగింపులో పాకిస్తాన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. జనవరి 24, 2021న ఢిల్లీలోని ఖాన్‌మార్కెట్ మెట్రో స్టేషన్ దగ్గర పాక్ అనుకూల నినాదాలు చేసిన ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. అఖిల భారత ఐక్య డెమాక్రటిక్ ఫ్రంట్ నాయకుడు (బంగ్లా చొరబాటుదారుల నాయకుడు) సిల్చార్ విమానాశ్రయంలో దిగగానే పలువురు పాకిస్తాన్ అనుకూల నినాదాలు చేశారు.

సీఏఏ వ్యతిరేక ఆందోళనల సమయంలో బెంగళూరులోనే అమూల్య లియోన్ అనే ఆమె పాక్ అనుకూల నినాదాలు చేసి చిక్కుల్లో పడింది. ఆమె మీద దేశద్రోహం కేసు నమోదయింది. ★



నరేంద్ర మోదీ గుజరాత్ నమూనాకు పోటీగా ద్రావిడ నమూనా అని డంబాలు పలుకుతూ, అనవసరమైన హడావిడి చేస్తున్న డీఎంకే ప్రభుత్వం నానాటికి తీసికట్టుగా తయారవుతోంది. ఆ వైఖరి పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్టే ఉంది. మే, 2021లో అధికారం చేపట్టిన ఎం.కె. స్టాలిన్ ప్రభుత్వం, మూడేళ్లుగా అన్ని విధాలుగానూ వైఫల్యాన్ని మూటగట్టుకుంది. అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ అవినీతి పెచ్చు పెరిగి, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత సంవత్సరం మే నెలలో పీఎంఎల్ఏ చట్టం క్రింద అరెస్టు చేసిన మంత్రి సెంథిల్ బాలాజీకి ఇప్పటి వరకు బెయిల్ దొరకలేదు. రాబోయే రోజుల్లో ఇంకో ముగ్గురు మంత్రులు కటకటాల వెనక్కి పోయే అవకాశం ఉంది. గత డిసెంబర్‌లో, గనులు, ఖనిజ శాఖ మంత్రి కె. పొన్ముడి, అతడి భార్యకు మద్రాస్ హై కోర్టు మూడేళ్లు కారాగారశిక్ష విధించింది. మంత్రి పదవి కోల్పోయిన పొన్ముడి అతి కష్టం మీద బెయిల్ సంపాదించగలిగారు. తంగం తెన్నరసు, ఈవీ వేలు, పెరియసామి వంటి వారి మీద అవినీతి కేసులు ఇంకా నడుస్తున్నాయి.

ద్రావిడ నమూనా కాదు, డ్రగ్స్ దందా!

డీఎంకే ప్రభుత్వంలో కాస్తో, కూస్తో మంచి పేరున్న వ్యక్తి డా॥ పళనివెల్ త్యాగరాజన్ (పీటీఆర్). మే 2021 నుండి మే 2023 వరకు రాష్ట్ర ఆర్థిక మంత్రి. ఆర్థిక వ్యవస్థను ఒక గాడికి తెచ్చే ప్రయత్నం చేసాడు. చాలా వరకు విజయం కూడా సాధించాడు. మంచి ఆస్థిపరుల కుటుంబ నేపధ్యం, విదేశాల్లో పై చదువులు, ఉద్యోగం చేసిన అనుభవం ఉన్న పీటీఆర్ బలహీనత ఒక్కటే. నాలిక మీద నువ్వు గింజ నానదు. ఒక ఢిల్లీ జర్నలిస్ట్‌తో జరిగిన టెలిఫోన్ సంభాషణలో ఈయన ముఖ్యమంత్రి స్టాలిన్ కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేసాడు. ముఖ్యమంత్రి కుమారుడు ఉదయనిధి స్టాలిన్, అల్లుడు శబరీశన్ కలసి, రెండేళ్లలో దాదాపు ముప్ఫయి వేల కోట్లు అక్రమంగా సంపాదించారన్నదే ఆ ఆరోపణల సారాంశం. కరుణానిధి జీవిత కాలంలో సంపాదించిన డబ్బు, వీళ్లు కేవలం రెండేళ్లలో సంపాదించారని భాష్యం కూడా చెప్పాడు. ఈ రహస్య సంభాషణ టేపులనే తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై బయటపెట్టారు. ఇది జరిగిన కొద్దిరోజులకే పీటీఆర్‌ను ఆర్థికశాఖ నుండి ఐటి శాఖకు పంపేశారు. దక్షత కలిగిన ఒకే ఒక మంత్రిని అలా మూలకు కూర్చోబెట్టారు. మంత్రులు, ఎంపీలపై జరుగుతున్న సీబీఐ, ఐటీ, ఈడీ దాడులతో సతమతమౌతున్న డీఎంకే ప్రభుత్వానికి గతవారం మరో పెద్ద దెబ్బ తగిలింది. పార్టీ కార్యకర్త ఒకరు మత్తుమందుల కేసులో ఇరుక్కున్నాడు.

మాదకద్రవ్యాల స్వాధీనం

ఫిబ్రవరి 15 వ తేదీన ఢిల్లీ పోలీస్, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) వారు పశ్చిమ ఢిల్లీలో కైలాశ్ పార్క్ ప్రాంతంలో ఉన్న గోదాముపై దాడి చేసి 50 కిలోల సుడోఎఫేడ్రిన్ లేక పీఎస్ఈ ను స్వాధీనం చేసుకొన్నారు. దాదాపు నాలుగు నెలల క్రితమే, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ కస్టమ్స్ అధికారుల నుండి అందిన సమాచారం మేరకు ఈ ముఠా స్థావరాన్ని పసిగట్టగలిగారు. తమిళనాడుకు చెందిన ముగ్గురు దొరికారు. చెన్నై వాసులు ముజీబ్ ఉర్ రెహమాన్, ముఖేష్, విల్లుపురం వాసి అశోక్ కుమార్ పోలీసులకు పలు ఆశ్చర్యకరమైన విషయాలు వెల్లడించారు. ఈ మొత్తం మాదక ద్రవ్య వ్యాపారానికి మూలపురుషుడు చెన్నై నివాసి జాఫర్ సాదిక్. ఇతడు డీఎంకేలో ప్రవాస విభాగం ముఖ్య నిర్వాహకుడు. తమిళ చలనచిత్ర నిర్మాత కూడా. అరెస్టు చేసేలోగానే తప్పించుకున్నాడు. ఎన్‌సీబీ అధికారులు వెతుకుతున్నారు. ఇతడి ఇల్లు తాళం వేసి ఉండగా, కార్యాలయంలో కూడా ఇతడి ఆచూకీ తెలిసిన వారు లేరు. 23వ తేదీన ఎన్‌సీబీ ఎదుట హాజరు కావలసిందిగా నోటీసు కూడా జారీ చేసారు. ఇప్పటి వరకు ఇతడి ఆచూకీ తెలియలేదు. ప్రాథమిక విచారణ మేరకు, ఈ గ్యాంగు గత మూడేళ్లుగా ఈ వ్యాపారం సాగిస్తున్నది. దాదాపు 3500 కేజీల పీఎస్ఈని వీరు పలు దేశాలకు ఎగుమతి చేసినట్లు అంచనా. ఒక కిలో పీఎస్ఈ వెల, దాదాపు కోటిన్నర రూపాయలు.

పీఎస్ఈ ముడి సరకు మాత్రమే. దీనిని ఉపయోగించి మెత్ (METH) అనే (Methamphetamine) అనే కృత్రిమ డ్రగ్ తయారుచేస్తారు. మెత్ ఉత్ప్రేరక ద్రవ్యం. అలసట చెందకుండా ఎక్కువ సేపు మెలకువగా ఉండేలా చేస్తుంది. ఇది ఒక కామోద్దీపన కోసం కూడా ఉపయోగిస్తారు. పబ్బులలో, పార్టీలలో ఇది తీసుకుని గంటల తరబడి గెంతుతారు. తపాలాబిళ్లలో పావువంతు ఉండే పట్టీని నాలుక క్రింద ఉంచుకొని రోజంతా మెలకువగా, ఉత్సాహంగా, శక్తివంతంగా ఉండవచ్చు. దీనిని ఇంజక్షన్ లేదా పీల్చడం ద్వారా కూడా తీసుకుంటారు.

మోడస్ ఆపరెండి

జాఫర్ సాదిక్‌కు కొబ్బరి పొడి, సత్తు పిండి తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేసే వ్యాపారం ఉంది. ఈ పదార్థాలతో బాటు పీఎస్ఈని కూడా

ఎ. రాధాకృష్ణ
విశ్రాంత బ్యాంక్ అధికారి

కస్టమ్స్, పోలీసుల కన్ను గప్పి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, మలేషియా, శ్రీలంక , అమెరికా వంటి దేశాలకు ఎగుమతి జరుగుతూ ఉంటుంది. జాఫర్ సాదిక్‌కు చెన్నైలో ఒక కొరియర్ కంపెనీ, ఫుడ్ డెలివరీ కంపెనీ, పలు రెస్టారెంట్స్ ఉన్నాయి. వీటి మాటున డ్రగ్స్ వ్యాపారం గుట్టుగా జరిగిపోతుందని పోలీసుల అనుమానం. కొరియర్, డెలివరీ బాయ్స్ యంత్రాగాన్ని ఉపయోగించి డ్రగ్స్ చేరవేస్తున్నారని పోలీసుల అంచనా. సమగ్ర విచారణలో పూర్తి విషయాలు తెలుస్తాయి. జాఫర్ సాదిక్ సోదరులు సలీమ్, మైద్దులకు కూడా ఈ వ్యాపారాలలో ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. ఒక ప్రత్యేక పోలీసు బృందం వీరి కోసం గాలిస్తోంది. జాఫర్ సాదిక్ అతని తమ్ముళ్ల మీద లుక్‌అవుట్ నోటీసు కూడా జారీ అయింది.

జాఫర్ సాదిక్ నేపథ్యం

జాఫర్ సాదిక్ స్వస్థలం రామనాథపురం జిల్లా లోని కముది ప్రాంతం. ఇతని చిన్నతనంలోనే వీరి కుటుంబం చెన్నైలో స్థిర పడింది. తండ్రికి బర్మా బజార్‌లో వీడియో కాస్సెట్లు, సీడీల దుకాణం ఉండేది. వీటితో బాటు విదేశీ వస్తువులు అమ్మేవారు. చిన్న హవాలా వ్యాపారం కూడా ఉండేది. వీరికి చెన్నైలోని శాంతోమ్ లో సొంత ఇల్లు, పరశువల్కమ్ లో కార్యాలయం కూడా ఉన్నాయి. వ్యాపారాలతో బాటు జాఫర్ సాదిక్ కుటుంబానికి రాజకీయ ప్రాపకం కూడా ఉంది. డీఎంకేలో పదవితో బాటు క్రియాశీలకంగా ఉండే జాఫర్ సాదిక్, తన తమ్ముళ్లను 'విడుదలై చిరుతై కట్చి' (వీఎస్‌కే)లో సభ్యులుగా చేర్పించాడు. ఇది డీఎంకే కూటమిలోని పార్టీ. పార్టీ చేసే ఏ కార్యక్రమానికైనా వీరు ధారాళంగా ఆర్థిక సాయం అందజేసేవారు. విరాళాలు ఇస్తే ఆయా నాయకులతో ఫోటోలు దిగి, సోషల్ మీడియాలో పంచుకునేవారు. ఎంకే స్టాలిన్, ఉదయనిధి స్టాలిన్‌తో బాటు వీఎస్‌కే నాయకుడు తిరుమావళవన్ తో దిగిన ఫోటోలు, చేసుకున్న ట్వీట్లు ఇప్పటికి సోషల్ మీడియా దర్శనమిస్తాయి. అంతేకాదు, తమిళ సినిమా రంగ ప్రముఖులతో వీరికి మంచి సంబంధాలున్నాయి. ఇటీవల తమిళనాడు డీజీపీ శంకర్ జివాల్ చేతుల మీదుగా జాఫర్ సాదిక్ ఒక సత్కారాన్ని కూడా అందుకున్నాడు.

జాఫర్ సాదిక్, అతని సోదరుల పేరిట జేఎస్ఎం పిక్చర్స్ అనే సినిమా నిర్మాణ సంస్థ ఉంది. ఇది ఏక వ్యక్తి సంస్థగా డిసెంబర్,2021లో నమోదైన ఈ కంపెనీకి ఏకైక డైరెక్టర్ జాఫర్ సాదిక్. 'ఇరైవన్ మిగ పెరియవన్' (దేవుడు చాలా గొప్పవాడు) అనే చిత్ర నిర్మాణం చివరి దశలో ఉంది. ఈ చిత్రానికి దర్శకుడు ఆమీర్. ఈయన ఇప్పటికే నాలుగు తమిళ చిత్రాలకు దర్శకత్వం వహించాడు. ఇది ఐదవ చిత్రం. ఆమీర్‌కు జాఫర్ సాదిక్‌తో బంధుత్వం ఉంది. వీరిద్దరూ భాగస్వాములుగా కొన్ని హోటళ్లు నడుస్తున్నాయి. డ్రగ్స్ విషయం బయటకు వచ్చిన తరువాత, దర్శకుడు ఆమీర్ పూర్తిగా చేతులు దులిపేసుకున్నారు. జాఫర్ సాదిక్ గురించిన విషయాలు విని తానూ కూడా దిగ్భ్రాంతికి గురైనానని, తానెప్పుడూ ఇటువంటి దురాచారాలను ప్రోత్సహించనని తెలిపాడు. అయితే ఆమీర్ మాటలు నమ్మశక్యంగా లేవని ఒక వర్గం మీడియా చెబుతోంది. ఆమీర్ గతంలో పలు వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేసాడు. అవకాశం దొరికినప్పుడల్లా తీవ్రవాద సంస్థలకు మద్దతుగా వితండ వాదం చేసేవాడు. ఆమీర్‌తోనే కాదు, కొందరు హీరోలు, దర్శకులతో కూడా జాఫర్ సాదిక్ కు సంబంధాలున్నాయనేది తమిళ సినిమా రంగంలో చెప్పుకునే మాట. పూర్తి వివరాలు సమగ్ర విచారణ తరువాతే తెలుస్తాయి. తమిళ సినీ ప్రముఖుల నుండి ఈ విషయముపై ఇంతవరకు ఎటువంటి స్పందన రాలేదు. ప్రతి చిన్న విషయానికి మోదీని , బీజేపీని తిట్టే కమల హాసన్, సూర్య వంటి హీరోలు, ప్రకాష్ రాజ్ లాంటి నటులు ఈ విషయంలో మౌనం వహించి, ఏమి జరగనట్లుగా వ్యవహరించడం ఏమిటంటూ సామాన్య ప్రజలే నిలదీస్తున్నారు.

డీఎంకే ప్రభుత్వానికి కోర్టుల్లో చుక్కెదురు

జస్టిస్ ఆనంద్ వెంకటేశన్ పేరు వింటేనే డీఎంకే నేతలకు నిద్ర పట్టదు. మద్రాసు హైకోర్టు జడ్జిగా ఆనంద్ వెంకటేశన్ వ్యవహరించే తీరు ఆయనను తమిళ ప్రజలకు చేరువ చేసింది. డీఎంకే నేతలకు సంబంధించిన కొన్ని కేసులను ఆయన సుమోటోగా స్వీకరించి విచారణకు ఆదేశించారు. క్రింది కోర్టులలో తమ అధికార బలాన్ని ఉపయోగించి బయటకొచ్చినా, హైకోర్టుల్లో వీరి ఆటలు సాగటం లేదు. మంత్రులు కే.కే.ఎస్.ఎస్.ఆర్.రామచంద్రన్, తంగం తెన్నరసు, మాజీ మంత్రి శ్రీమతి వలర్మతి, మాజీ ముఖ్యమంత్రి ఓ. పన్నీరుసెల్వం వంటి నాయకులపై సుమోటో కేసులు చేపట్టింది ఈయనే. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ కూడా ఈ విషయంపై జస్టిస్ ఆనంద్ వెంకటేశన్ అభినందించారు.

దిక్కు తోచని స్థితిలో డీఎంకే ప్రభుత్వం

ఒక వైపు అన్నామలై ప్రభంజనం, మరోవైపు అవినీతి కేసుల్లో కూరుకుపోతున్న మంత్రులు, కుంటుపడ్డ పాలక వ్యవస్థ కారణంగా నానాటికి ప్రజాదరణ కోల్పోతున్న డీఎంకే ప్రభుత్వానికి, డ్రగ్స్ వ్యవహారం రాబోయే రోజుల్లో పెద్ద నష్టాన్నే కలిగించ వచ్చు. జాఫర్ సాదిక్ గురించిన వార్త వెలువడిన వెంటనే, డీఎంకే అతడిని పార్టీ పదవుల నుండి తొలగించి, ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేసింది. ఇంతకుమించి పార్టీ నుండి అధికార పూర్వకంగా ఎటువంటి ప్రకటన వెలువడలేదు. డీఎంకేకు వత్తాసు పలికే మీడియా కూడా ఈ విషయాలను తొక్కి పెట్టే ప్రయత్నం చేస్తున్నాయి. జాఫర్ సాదిక్ గురించి ప్రస్తావించినప్పుడు అతడు ఒక సినీ నిర్మాత అని అంటున్నారే తప్ప, అతడు డీఎంకే కార్యకర్త అని ఎక్కడా అనడం లేదు.

జాఫర్ సాదిక్ అతని తమ్ముళ్లు దొరికితే పలు సంచలనాత్మక విషయాలు బయటపడే అవకాశాలున్నాయి. పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖుల భవిష్యత్తుకు సంబంధించిన విషయం గనుక జాఫర్ సాదిక్‌కు ప్రాణాపాయం ఉంది. బీజేపీ నాయకుడు అన్నామలై తప్ప ఇతర ప్రతిపక్ష నాయకులు ఇంతవరకు పెద్దగా స్పందించలేదు. రాబోయే రోజుల్లో డీఎంకే ఈ విషయంపై ఎలా సంజాయిషీ ఇచ్చుకుంటుందో చూడాలి. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో దీని ప్రభావం బాగానే ఉంటుంది.

ఎన్నికల ఫలితాలను అటుంచితే, ఈ మాదక ద్రవ్యాల కారణంగా నిర్వీర్యమౌతున్న మన యువతరాన్ని కాపాడుకోవాల్సిన అవసరాన్ని ఎవరూ కాదనలేరు. పిల్లలను సక్రమంగా పెంచడమే కాదు, వారికి మనం ఉజ్జ్వల భవిష్యత్తును కూడా కలిగించాలి. దానికి దోహదం చేసే నాయకులను, పార్టీలను ప్రోత్సహించాలి. ★

SURYA

MARCHING
—AHEAD WITH—
INDIA

Integrating India with state-of-the-art products. Adding bright colours to every Indian's life.
Spearheading the league of bringing a change. Setting new landmarks. Understanding global trends in business.
Anticipating challenges. Adopting faster. Upgrading business processes. And delivering.
Just like India, an ever-growing, ever-emerging nation, Surya has been scripting an awe-inspiring growth story for the last 5 decades. No wonder, it has come a long way since its incorporation back in 1973.

I am SURYA | CELEBRATING 50 YEARS OF TRUST | DURABLE PRODUCTS FOR ALL SEGMENTS | ASSURED QUALITY

CONSUMER LIGHTING | PROFESSIONAL LIGHTING | APPLIANCES | FANS | PVC PIPES | STEEL PIPES

SURYA ROSHNI LIMITED
E-mail: consumercare@surya.in I www.surya.co.in I Tel.: +91-1147108000

Toll Free No.: 1800 102 5657
/suryalighting I /surya_roshni

తెలంగాణ ఆవిర్భావం తర్వాత దశాబ్ద కాలం పాటు ఓ వెలుగు వెలిగిన అప్పటి ఉద్యమకాలం నాటి తెలంగాణ రాష్ట్రసమితి..నేటి భారత రాష్ట్రసమితి పార్టీకి గడ్డుకాలం దాపురించింది. కనీసం కలలో కూడా ఊహించని రీతిలో ఆ పార్టీకి ఆటంకాలు ఎదురవుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల ముంగిట ఆ పార్టీ వింత సమస్యను ఎదుర్కొంటోంది. రెండు పర్యాయాలు రాష్ట్రాన్ని పాలించిన ఆ పార్టీ తరపున వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నాయకులు విముఖత చూపిస్తున్నారు. ఈ పరిణామం గులాబీ పార్టీ పెద్దలను కలవర పరుస్తోంది.

పోటీకి విముఖత మందగించిన కారు వేగం

అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత బీఆర్ఎస్ పార్టీలో నమీకరణాలు వేగంగా మారిపోతున్నాయి. పలువురు సిట్టింగ్ ఎంపీలు తిరిగి పోటీకి వెనుకంజ వేస్తున్నట్లు తెలుస్తోంది. వారిని బుజ్జగిస్తున్నా.. కొందరు ససేమిరా అంటున్నట్లు తెలిసింది. దీంతో.. ఆయా స్థానాల్లో ఎవరిని బరిలోకి దింపాలనే అంశంపై బీఆర్ఎస్ అధిష్ఠానం మల్లగుల్లాలు పడుతోంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, మెదక్, పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో తప్ప ఆ పార్టీ పెద్దగా ప్రభావం చూపలేదు. మిగిలిన 13 పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని మెజారిటీ



అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ ఖాతాలో పడడం, ఇప్పటికిప్పుడు ఓటర్ల వైఖరిలో మార్పు వచ్చే అవకాశం లేకపోవడం, చాలాచోట్ల బీఆర్ఎస్ ఓటమితో క్యాడర్ చేజారడం, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీ నడుమే ఉంటుందనే సంకేతాలతో బీఆర్ఎస్‌లోని ముఖ్యనేతలు ఎంపీ స్థానాలపై ఆశలు వదిలేసుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల ఖర్చును అభ్యర్థులే భరించాలని బీఆర్ఎస్ హైకమాండ్ స్పష్టం చేస్తుండడం కూడా లీడర్ల విముఖతకు కారణంగా భావిస్తున్నారు.

జాతీయ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించాలని భావించిన బీఆర్ఎస్ కు పార్లమెంట్ ఎన్నికలు సవాల్‌గా మారుతున్నాయి. అసెంబ్లీ ఫలితాలు నిరాశ పరచినా, పార్లమెంటు ఎన్నికల్లో ఓటమిని అధిగమించేలా మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవాలన్న లక్ష్యంగా పావులు కదుపుతోన్న గులాబీ దళానికి, ఆదిలోనే హంసపాదు ఎదురవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, పెద్దపల్లి ఎంపీ నేతకాని వెంకటేశ్, నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు బీఆర్ఎస్ పార్టీని వీడారు. ఒకటి రెండు రోజుల్లో మరో ముగ్గురు ఎంపీలు పార్టీకి గుడ్‌బై చెబుతారనే ప్రచారం సాగుతోంది.

2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ టికెట్ కోసం గట్టి పోటీ నెలకొన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే, ఇప్పుడు మాత్రం టికెట్ వచ్చినా.. పోటీ చేసే పరిస్థితి లేదని ఆ పార్టీ నేతలే చెబుతున్నారు.

ముఖ్యంగా చేవెళ్ల సిటింగ్ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి పోటీకి నో అంటున్నట్లు సమాచారం. దాంతో ఆ స్థానం నుంచి కాసాని వీరేశం.. లేదా సబితారెడ్డి తనయుడు పటోళ్ల కార్తీక్‌రెడ్డి పేర్లను కేసీఆర్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. రంజిత్‌రెడ్డి బాటలోనే దక్షిణ తెలంగాణలో ఓ సిటింగ్ ఎంపీ కూడా పోటీకి విముఖత వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. త్వరలో ఆయన బీజేపీ తీర్థం పుచ్చుకొంటారని సమాచారం. మహబూబాబాద్ సిటింగ్ ఎంపీ మాలోత్ కవిత కూడా ఈసారి పోటీకి ఆసక్తి చూపడం లేదన్న ప్రచారం జరుగుతోంది.

నిజామాబాద్ పార్లమెంట్ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో బీఆర్ఎస్ 3 చోట్ల, కాంగ్రెస్, బీజేపీ చెరో రెండు చోట్ల గెలిచాయి. కానీ, రాష్ట్రంలో అధికారం కోల్పోవడంతో బీఆర్ఎస్ చతికిలపడింది. క్యాడర్ సైలెన్స్ మోడ్‌లోకి వెళ్లిపోగా, మాజీ ఎమ్మెల్యేలు సహా నాయకులెవరూ బయటకు రావట్లేదు.

ఇలాంటి పరిస్థితుల్లో నిజామాబాద్ నుంచి పోటీ చేసేందుకు ఎమ్మెల్సీ కవిత సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. దీంతో మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేశ్ గుప్తాను పోటీకి ఒప్పించేందుకు హైకమాండ్ ప్రయత్నిస్తున్నా వారు ఆసక్తి చూపడం లేదని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ టికెట్ కోల్పోయిన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ముందు భువనగిరి నుంచి పోటీ చేయాలని భావించారు. కానీ భువనగిరి

పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు కేవలం జనగామలో మాత్రమే బీఆర్ఎస్ గెలవడంతో ఆయన మనసు మార్చుకున్నారు. అందుకే గెలుపు అవకాశాలున్న మల్కాజిగిరి టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు ముత్తిరెడ్డి అనుచరులు చెప్తున్నారు.

మరోవైపు.. తమ కుమారులను లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయించి రాజకీయంగా వారి భవిష్యత్‌కు బాటలు వేద్దామని ఆలోచించిన పలువురు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇప్పుడు మనసు మార్చుకుంటున్నారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సూర్యాపేట తప్ప 11 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలవడంతో ఎంపీ ఎన్నికల్లో పోటీకి అక్కడి బీఆర్ఎస్ నేతలు వెనుకంజ వేస్తున్నారు.

మునుగోడు నుంచి టికెట్ ఆశించి, భంగపడిన గుత్తా సుఖేందర్ కొడుకు అమిత్‌రెడ్డికి ఎంపీ టికెట్ ఇస్తామని అప్పట్లో బీఆర్ఎస్ హైకమాండ్ హామీ ఇచ్చింది. కానీ, మారిన పరిస్థితుల్లో ఆయన కూడా పోటీకి విముఖత చూపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో నల్గొండ నుంచి బీఆర్ఎస్ గెలిచే అవకాశం లేనందున, తన కొడుకును బరిలో దింపితే అతని పొలిటికల్ కెరీర్‌కే ప్రమాదమని గుత్తా భావిస్తున్నట్లు ఆయన అనుచరులు చెప్తున్నారు. అదే సమయంలో అమిత్‌కు చెక్ పెట్టేందుకు హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి పేరును మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ప్రతిపాదిస్తున్నట్లు తెలుస్తోంది.

నాగర్ కర్నూల్ నుంచి సిట్టింగ్ ఎంపీ రాములు.. ఈసారి తాను తప్పుకొని తన కొడుకు, కల్వకుర్తి జడ్పీటీసీ భరత్ ప్రసాద్‌ను బరిలో నిలపాలని ఆశించారు. కానీ, అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు సెగ్మెంట్లకు ఐదు సెగ్మెంట్లు కాంగ్రెసు ఖాతాలో పడడంతో ఆయన తీవ్ర ఆలోచనలో పడ్డారు. ఈ సమయంలో భరత్‌ను బరిలో దింపితే రాజకీయ ఆత్మహత్యే అవుతుందని ఆయన భావించారు. ఇదే విషయాన్ని సన్నిహితుల వద్ద చెప్పుకొచ్చారు. అంతటితోనూ ఆగలేదు. ఇటీవలే బీజేపీ కండువా కప్పుకున్నారు. బీజేపీ నుంచి తన కుమారుడికి నాగర్‌కర్నూల్ టికెట్ ఇప్పించుకున్నారు.

మరోవైపు గత పదేళ్లుగా బీఆర్ఎస్ ఎంపీ స్థానానికి కంచుకోటగా ఉన్న జహీరాబాద్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎంపీ బీబీ పాటిల్ దిల్లీ వెళ్లి బీజేపీలో చేరారు. దీంతో 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ జహీరాబాద్ టికెట్‌ను ఆయనకే ఇచ్చింది. ఇది అక్కడ స్థానిక నేతలు, కార్యకర్తలకు నచ్చలేదు. అయినా బీజేపీ అధిష్ఠానం బీబీ పాటిల్‌కే టికెట్ కేటాయించింది.

పార్లమెంట్ స్థానాల్లో పెద్దపల్లి పేరు చెప్తేనే బీఆర్ఎస్ నేతలు జంకుతున్నారు. కారణం ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లనూ కాంగ్రెస్ గెలుచుకోవడమే.ఆ నియోజకవర్గం పరిధిలో ఏకంగా 56శాతం ఓట్లు రాబట్టిన కాంగ్రెస్, ప్రత్యర్థులకు అందనంత దూరంలో నిలిచింది.

2018 అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ పరిధిలోని 7 సెగ్మెంట్లలో ఆరింటిని గెలుచుకున్న బీఆర్ఎస్ అదే ఊపులో 2019లో ఈ సీటును తన ఖాతాలో వేసుకుంది. ప్రస్తుతం అదే ఊపు కాంగ్రెస్‌లో కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

ఈ పరిస్థితులను బేరీజు వేసుకున్న సిట్టింగ్ బీఆర్ఎస్ ఎంపీ వెంకటేష్ నేత కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ క్రమంలోనే పోటీకి రెడీ కావాలని ఇటీవల బీఆర్ఎస్ హైకమాండ్ పలువురు నేతలకు సూచించినా ఎవరూ ముందుకు రాలేదు. దీంతో, బీఆర్ఎస్ హైకమాండ్ ఇటీవల ధర్మపురి నుంచి పోటీచేసి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన కొప్పుల ఈశ్వర్ పేరును ఖరారు చేసింది.

అసలే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో తల బొప్పికట్టిన బీఆర్ఎస్‌కు సిట్టింగ్ ఎంపీలు గండి కొడుతున్నట్లు జరుగుతున్న ప్రచారం కలకలం రేపుతోంది. కొందరు సిట్టింగ్ ఎంపీలు మళ్లీ పోటీ చేసేందుకు ఆసక్తి చూపడం లేదన్న ప్రచారం గులాబీ పార్టీ నేతలను టెన్షన్ పెడుతోంది. ప్రధానంగా ఖమ్మం, నల్గొండ, వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాలో లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులపై గందరగోళం నెలకొంది. ఈ జిల్లాల్లో ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు కాంగ్రెస్ పార్టీతో సంప్రదింపులు మొదలు పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది. వీరు కాకుండా మరో ఇద్దరు ఎంపీలు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరే ప్రయత్నాలు చేస్తున్నట్లు చెబుతున్నారు.

ఈ క్రమంలోనే ఊహించని పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ భేటీ అయ్యారు. అంతేకాదు.. ఇద్దరూ కలిసి ఉమ్మడిగా మీడియాతో మాట్లాడారు. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మొత్తానికి లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్పీతో బీఆర్ఎస్ పొత్తు ఖరారైంది. ఇరుపార్టీలు.. త్వరలోనే విధివిధానాలు ఖరారు చేయనున్నాయి. మార్చి ఐదోతేదీ ఉదయాన్నే.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌తో.. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భేటీ అయ్యారు. ఈ భేటీలో రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు.

కాంగ్రెస్, బీజేపీలను ఎదుర్కొనేందుకు.. లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని ఇరు పార్టీల అధ్యక్షులు నిర్ణయం తీసుకున్నారు. దీంతో.. ఇరు పార్టీల పొత్తు ఖరారైంది. తెలంగాణను కాపాడేందుకే ఈ పొత్తు పెట్టుకున్నట్టు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భేటీ తర్వాత మీడియాకు క్లారిటీ ఇచ్చారు. ఈ లోక్ సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని స్పష్టం చేశారు. సీట్ల పంపకాల విషయంలో త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని ఆర్ఎస్పీ చెప్పుకొచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం.. తీసుకుంటున్న నిర్ణయాలతో రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారనున్నట్టు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు.

ఐపీఎస్ అధికారిగా తన పదవికి రాజీనామా చేసినప్పటి నుంచి మొదలు.. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల వరకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. అడుగడుగునా బీఆర్ఎస్‌ను, కేసీఆర్‌ను విమర్శిస్తూనే వచ్చారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ విధివిధానాలను ఎండగడుతూనే వచ్చారు. అంతేకాదు.. ప్రగతిభవన్ గడీలను బద్దలు కొడదామని, ఏనుగు ఎక్కి ప్రగతిభవన్‌కు వెళ్దామని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాగా.. ఉన్నట్టుండి ఒక్కసారిగా కేసీఆర్‌తో దోస్తీ కట్టడం చూసి.. రాష్ట్ర ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీలను ఎదుర్కోవాలంటే.. బీఆర్ఎస్‌తో ఒంటరిగా సాధ్యమయ్యే పని కాదన్న నిర్ణయానికి కేసీఆర్ వచ్చారని.. అందుకే బీఎస్పీతో పొత్తు పెట్టుకున్నట్టుగా చర్చ నడుస్తోంది.ఈ పొత్తుపై ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

వైసీపీ పాలనల సంక్షేమ కార్యక్రమాలకే తప్ప అభివృద్ధి పథకాలకు అవకాశం లేకుండా పోయిందని ఒకపక్క ఆవేదన వ్యక్తమవుతుంటే, ఆర్థిక వనరులు సమీకరణ కోసం ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెడుతున్నారని ప్రతి పక్షాలు సహా అన్నివర్గాలు మండిపడుతున్నాయి. ముఖ్యంగా రూ. 370 కోట్ల అప్పుకోసం సచివాలయ భవనాన్ని జగన్ ప్రభుత్వం తాకట్టు పెట్టిందనే వార్తలు చర్చనీయాంశమయ్యాయి. అది రాష్ట్ర ప్రతిష్ఠకే తీరని అవమానంగా వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి.

అప్పుల కోసం తాక

వైసీపీ ప్రభుత్వ దాదాపు అయిదేళ్ల పాలనాకాలంలో చాలినంతగా మూలధన పెట్టుబడులకు నిధులు ఖర్చుచేయకపోవడంతో రాష్ట్రంలో అభివృద్ధి పడకేసింది. అయిదేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి, పారిశ్రామిక, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల జోలికి పోకపోవడంతో అభివృద్ధి నిలిచిపోయింది. కొత్త పరిశ్రమలు రాకపోవడం అటుంచి ఉన్నవి సైతం మూలనపడ్డాయి. కక్ష సాధింపులతో కొన్ని పక్క రాష్ట్రాలకు తరలిపోయాయి. సాగునీటి ప్రాజెక్టులపై దృష్టిపెట్టకపోవడంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి వ్యవసాయం దెబ్బతింది. ఈ ప్రభావం ఉత్పాదక రంగంపై పడింది. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవు. దానికి తోడు పన్నుల భారం ప్రజల జీవన ప్రమాణాలపై తీవ్ర ప్రభావం చూపింది.

నవరత్నాల హామీల అమలుకు దొరికిన చోటల్లా అప్పులు చేశారు. అప్పుల స్థాయిలో ఆదాయం పెరగలేదు. వడ్డీలే అతిభారంగా మారిన తరుణంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో విశాఖలోని రుషికొండపై రూ. 450 కోట్లతో భవనం నిర్మించడం వివాదాస్పదమైంది. అధునాతనంగానే ఉన్న భవనాన్ని పాత భవనంగా చూపి దానిని కూలదోసి కొత్తభవనాన్ని నిర్మించారు. దీనిని వైసీపీ అధినేత నివాసంగా కట్టబెడతారనేది విపక్షాల ఆరోపణ. ఇంతలోనే ప్రభుత్వం మరో వివాదంలో చిక్కుకుంది. రూ. 370 కోట్ల అప్పుకోసం అమరావతి రాజధానిలోని రాష్ట్ర సచివాలయాన్ని తాకట్టు పెట్టినట్లు వచ్చిన విమర్శలు ఎన్నికల ముందు గెలుపుపై ప్రభావం చూపించేవే.

వేల్లూరు జయప్రకాష్ నారాయణ
ఛైర్మన్,సెంట్రల్ లేబర్ వెల్ఫేర్ బోర్డు, కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ

రాష్ట్రానికి అభివృద్ధి ఎంతో ముఖ్యం. అభివృద్ధి పనులు/ప్రాజెక్టులకు నిధులను వెచ్చిస్తూపోతే క్రమంగా రాబడులు పెరుగుతాయి. ఆ పెరిగిన ఆదాయం ప్రజా సంక్షేమానికి ఉపయోగపడుతుంది. ఈ సూత్రాన్ని విస్మరించిన వైసీపీ ప్రభుత్వ నిర్వాకం కారణంగా ఏపీలో ఎటుచూసినా అసంపూర్తి పనులు,ప్రాజెక్టులు, నిర్మాణాలు కనిపిస్తున్నాయని విపక్షాలు విమర్శిస్తున్నాయి. రాష్ట్ర బడ్జెట్ స్వరూపం ఎంతున్నా మూలధన వ్యయం కింద చేసే ఖర్చులే రాష్ట్ర ప్రగతిని నిర్దేశిస్తాయి. ప్రగతికి నిధులే వెచ్చించకుంటే.. ఇక పనులెలా పూర్తవుతాయి? ఫలితాలెలా వస్తాయి? రాష్ట్ర ఆదాయమెలా పెరుగుతుందని ఆర్థిక నిపుణులు ప్రశ్నిస్తున్నారు.

వైసీపీ సర్కారు తమ హయాంలో ఏ ఏడాది మూలధన వ్యయం సరిగ్గా చేయలేదు.

మూలధన వ్యయంపై నిర్లక్ష్యం

మూలధన వ్యయం అంచనాలు తగ్గిపోవడమే కాదు... మొత్తం ఖర్చులోనూ ఈ కేటగిరీ వ్యయం తక్కువే. 2019-20 ఆర్థిక సంవత్సరం నుంచి 2022-23 వరకు పరిశీలిస్తే... మొత్తం బడ్జెట్ అంచనాల్లో మూలధన వ్యయం అంచనాలు వరుసగా 14.60% నుంచి 13.30 శాతానికి, ఆ తర్వాత 8.06 శాతానికి తగ్గిపోయాయి. ఆ తర్వాత 11.97% మేర కేటాయింపులు చూపారు. మొత్తం బడ్జెట్ ఖర్చులో మూలధన వ్యయం కింద చేసిన ఖర్చు బాగా తగ్గిపోతూ వచ్చింది. 2020-21లో అది 10.14% ఉంటే ఆ మరుసటి ఏడాది 8.54 శాతానికి, ఆ తదుపరి ఏకంగా 3.20 శాతానికి తగ్గిపోయింది.

తాజాగా 2022- 23కు సంబంధించిన లెక్కలను కాగ్ ఖరారు చేసేసింది. ఆ ఆర్థిక సంవత్సరంలో మూలధన వ్యయం కింద చేసిన ఖర్చు రూ. 7,244 కోట్లు మాత్రమే. ఆ ఏడాది మొత్తం బడ్జెట్ ఖర్చు రూ. 2. 25,853. 36 కోట్లు. గత ఎనిమిదేళ్లలో ఎప్పుడూ ఇంత అత్యల్ప వ్యయం లేదు. వైసీపీ అధికారంలోకి వచ్చిన 2019-20 ఆర్థిక సంవత్సరంలో మూలధన వ్యయం... అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే మరీ తక్కువగా ఉంది. ఇది ఏకంగా 39% తక్కువ. కాగ్ తెలిపిన ప్రకారం... 2018-19లో మూలధన వ్యయంగా రూ. 19,976 కోట్లను ఖర్చు చేయగా వైసీసీ సర్కారు తొలి ఆర్థిక సంవత్సరం 2019-20లో ఇదే మూలధన వ్యయం రూ. 12,242 కోట్లు మాత్రమే. అంటే అభివృద్ధి పనులపై చేసిన నిధుల ఖర్చు అంతకు ముందు ఏడాది కన్నా 39% తగ్గిపోయింది.

నిరుత్సాహంలో ఆర్థిక రంగం

ప్రభుత్వాలు ప్రగతి పనులకు తగినన్ని నిధులు వెచ్చిస్తేనే ఆర్థికరంగం బలం పుంజుకుంటుంది. ఫలితంగా ప్రజలకు ఉపాధి, ఆదాయమూ పెరుగుతాయి. మౌలిక సౌకర్యాలు కల్పిస్తే పరిశ్రమలు పెరుగుతాయి. ఫలితంగా ఉద్యోగాల సృష్టి జరుగుతుంది. ఈ ఆర్థికచక్రమే... రాష్ట్రం,

రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఉపకరిస్తుంది. ఒక్క సాగునీటి రంగాన్నే తీసుకుంటే 2024 నాటికి మొత్తం 42 ప్రాజెక్టులు పూర్తి చేసేస్తామని ప్రణాళికలు రూపొందించిన ప్రభుత్వం... కేవలం నెల్లూరు, సంగం బ్యారేజీలు, అవుకు రెండో టన్నెల్ పనులు

ట్టులో ప్రభుత్వ ఆస్తులు

మాత్రమే పూర్తి చేసింది. కొత్త ఆయకట్టును సాగులోకి తీసుకురాలేకపోయింది. రోడ్ల నిర్మాణమూ సరిగా జరగలేదు. సాగునీటి ప్రాజెక్టులు, పోర్టులు, ఇతర అభివృద్ధి పనులన్నీ ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

ప్రతి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తామని ఎన్నికల ముందు పాదయాత్రలో జగన్ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక వాటి పట్ల ఆసక్తి చూపించలేదు. ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తాయని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న రైతాంగానికి నిరాశ ఎదురైంది. సంక్షేమ పథకాల పేరుతో ప్రభుత్వ ఆదాయాన్ని పంపిణీ చేస్తూ నాలుగేళ్లు గడిపేశారు. చాలా ప్రాజెక్టు పనులు 65 నుంచి 95 శాతం పూర్తయ్యాయి. మిగిలిన పనులకు నోచుకోవడం లేదు. 72 శాతం పూర్తయిన పోలవరం పనుల్లో కదలికలేదు. నాలుగేళ్లలో లక్షల కోట్ల అప్పులు చేసిన వైసీపీ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను మాత్రం నిర్లక్ష్యం చేస్తోంది. వంశధార, నాగావళి అనుసంధానం పూర్తికాలేదు. హంద్రీ- నీవా ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా 10 వేల క్యూసెక్కులు లిఫ్ట్ చేసేలా సమాంతర కాలువ నిర్మిస్తామని పాదయాత్రలో ఇచ్చిన హామీని ఆయన మరచిపోయారు.

మౌలిక వసతుల కల్పనపై చిత్తశుద్ధి లేదు!

వైసీపీ ప్రభుత్వానికి రాష్ట్ర అభివృద్ధిపై చిత్తశుద్ధి లేకపోవడం కూడా ఉపాధి అవకాశాలను కోల్పోయేలా చేసింది. ఈ ప్రభుత్వం మౌలిక సదుపాయాలను కూడా నిర్లక్ష్యం చేసింది. నాలుగేళ్లలో రూ. 2.20 లక్షల కోట్ల నగదును సంక్షేమ పథకాలకు పంపిణీ చేశామన్న ప్రభుత్వం మౌలిక సదుపాయాలకు మాత్రం అందులో పదిశాతం కూడా ఖర్చుపెట్టలేదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. విశాఖ- చెన్నై పారిశ్రామిక కారిడార్ పరిధిలోని విశాఖపట్నం వద్ద నక్కపల్లి నోడ్, మచిలీపట్టణం నోడ్, దొనకొండ నోడ్, కొప్పర్తి నోడ్, శ్రీకాళహస్తి -ఏర్పేడు నోడ్‌లు, చెనై - బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ కింద కృష్ణపట్నం నోడ్, బెంగళూరు - హైదరాబాద్ పారిశ్రామిక కారిడార్ కింద ఓర్వకల్లు నోడ్, హిందూపూర్ నోడ్, అనంతపురం నోడ్‌లకు ఈ ప్రభుత్వం భూములు కేటాయించకపోవడంతో పారిశ్రామిక అభివృద్ధి జరగక ఉపాధి అవకాశాలు కూడా పెరగలేదు.

తాకట్టుపై నిరసన

రూ. 370 కోట్ల అప్పుకోసం ఏకంగా అమరావతిలోని రాష్ట్ర సచివాలయాన్ని తాకట్టు పెట్టారనే అంశం చర్చనీయాంశమైంది. ప్రభుత్వం రూ. 2.86 లక్షల కోట్లతో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ఆమోదించింది. అంత డబ్బు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉంటే ఏపీ సెక్రటేరియట్ భవనాలను బ్యాంకుకు తాకట్టు పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి.

రాష్ట్రానికి రాజధానిలోని సచివాలయం గుండెకాయవంటిది. రాష్ట్ర సార్వభౌమాధికారానికి ఒక గుర్తు. అలాంటి అధికార కేంద్రాన్ని అప్పుకోసం తాకట్టు పెట్టడాన్ని ప్రజలు కూడా జీర్ణించుకోలేకపోతున్నారు. దీనిని రాష్ట్రం పరువు తీయడంగా భావిస్తున్నారు. రూ. 370 కోట్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి కూర్చునే భవనాన్ని, రాష్ట్ర పాలనా కేంద్రాన్ని తాకట్టు పెట్టడం అంటే ఏంటో తెలుసా? అని ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నారు. తాకట్టు పెట్టింది కేవలం భవనాలను కాదు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని అని ఆవేదన చెందుతున్నారు. ★



15

అసుర ప్రవృత్తులు వారసత్వంగా....

నేటి పరిస్థితికి శ్రీరాముడు పరిపాలించిన కాలానికీ చాలా పోలికలున్నాయి. ఈనాడు భౌతికవాదం పెచ్చు పెరిగింది. విషపు నాలుకలు సాచి విశ్వాసాన్ని కబళించే మార్గంలో గుడ్డిగా ముందుకు పోతూంది. శాస్త్రాలు, విజ్ఞానము, మానవ మేధస్సు ప్రళయాన్ని అతిత్వరలో అతి సులువుగా సృష్టించడానికి పోటీపడుతున్నాయి. ధర్మము, సంస్కృతి, భక్తి, సత్యము అనే పదాల అర్థాలు తారుమారయ్యాయి. "వీటి ఆరాధకులు సమాజంలో వేరుపురుగులు. ధర్మరక్షణ ఆచరించేవాణ్ణి చెరబెట్టాలి, వీణ్ణి కాల్చాలి చంపాలి; ఈ మార్గంలో జరిగే ఏ కార్యాన్నైనాసరే మంటగలిపెయ్యాలి" ఇవీ ఈనాటి అసుర ప్రవృత్తులుజ తత్కార ణంగా మనకెన్ని సంపదలున్నా, ఎన్ని సదవకాశాలున్నా మనల్ని రాక్షస ప్రవృత్తులే రాజ్యమేలుతున్నాయి.

ఆ యుగంలోనూ అంతే. సమస్త ప్రపంచాన్నీ, పంచభూతాల్నీ తన గుప్పె టిలో ఉంచుకొని నవగ్రహాల్నీ ఒక్క అడుగైనా కదలకుండా బంధించాడు రావణుడు. శివభక్తుడే, బలశాలే, కార్యదీక్షాపరుడే, పరాక్రమవంతుడే- ఎన్ని సదవకాశాలుంటేనేం ప్రయోజనం? నడిచాడు పాడి తప్పి. ఇంద్రజిత్తు కుంభకర్ణుడు... ఇట్టివాళ్ల చరిత్రలను తిలకిస్తే లీలగా నేటి ప్రముఖ పాశ్చాత్యవేత్తలు, మహామారణాస్త్ర నిర్మాతలు కళ్ల ఎదుట మెదలుతారు. ఇంతటి శక్తిమంతుల్ని భౌతికవాదాన్ని ఆధ్యాత్మికత్వం జయించినట్లు ఒక్క శ్రీ రామచంద్రుడు లక్ష్మణ సహితుడై, ఆకులలములు మేసే వానర మూకతో నిర్జించి జగత్తులో శాంతిని స్థాపించాడు.

అవతారాలలో రామావతారానికి ఒక విశిష్టత ఉంది. శ్రీరామచంద్రుడు మర్యాదా పురుషోత్తముడు. మాయామానుష నిగ్రహుడు. ధర్మసంస్థాపన, ధర్మసంరక్షణ, ధర్మపాలన కొరకు అవతరించినాడు. ఈ అవతారము భారతీయులకు ప్రదర్శించిన మహోన్నత ఆదర్శాలు-పితృవాక్యపాలన, కర్తవ్యపూర్తి, త్యాగనిరతి, సౌశీల్యము. పినతల్లికిచ్చిన వరములకై తండ్రిమాట జవదాటక పదునాల్గేండ్లు కానలవసించి ధర్మమూర్తి అనిపించుకొన్నాడు. అన్నా- నీవులేని సాకేతము దీపములేని గృహంబు పగిడి నేనేలజాలను; మగిడివచ్చినా కోర్కెమన్నింపు మన్న ముద్దులతమ్ముడు భరతునితో చిత్రకూటమున సీతాసమేతుడై ఉన్న శ్రీరాముడు "నాయనా! భావనకంటె కర్తవ్యము గొప్పద"నుటలో కర్తవ్య పాలనా దీక్ష కనిపిస్తుంది.

రాజ్యభోగ మహిమాతిశయంబులను త్యజించి, జటావల్కలధారియై కందమూలముల దినుచు, ఉన్న తావుననుండక పన్న తావున బండక పదునాలుగేండ్లు వనవాసముగడిపాడు ఏకపత్ని వ్రతుడై భారతీయాదర్శమును నిలబెట్టాడు. చరిత్ర పునఃపునఃమనకు చాటుతున్న పరమసత్యం ఇదే. యుగయుగాల నిద్రావస్తలో మునిగి భారతీయులు కింకర్తవ్య తామూఢులైప్పుడు, మన ధర్మాన్ని విజాతీయులు, విదేశీయులు, మ్లేచ్ఛులు రాక్షస భావాలతో నాశనమొనర్ప ప్రయత్నించినప్పుడు వారి ఆకాంక్షలను గాలిమేడలుగ కూల్చివేసినది ఇదే. ఎంతటి భౌతికశక్తి విజృంభించినను భారతీయత దానిని తుత్తునియలు చేయగలదు. మన సంస్కృతి అజరామరణములు గలది. మనధర్మము ఎన్నటికిని నశింపదు. దుష్టశిక్షణ, శిష్టరక్షణ, ధర్మపాలన మన కర్తవ్యాలు.

ఏ యుగంలోనైనా పతనావస్థలో ఉన్న భారతీయుల సముద్ధరణములకీ అచంచలములైన ఈ ఆ దర్శములు చాలవా? మనం ఎన్నటికైన మరల మహోన్నత పదవి పొందాలంటే ఆ ఆదర్శములే శరణ్యం. దీనిని విడచితి మేని మన మనుగడయే మట్టిపాలగును. ధర్మోద్ధరణ కవతరించిన మర్యాదపురుషోత్తమ రామచంద్రునకు మన భక్త్యంజలి.

శ్రీ శండిల

'జాగృతి' 09.04.1954 సంచిక నుంచి



నర్మదా నదీతీరంలో యజ్ఞ ప్రదేశం 'భృగు కచ్ఛం'లో అతిథి మర్యాదలు తరువాత, వామనమూర్తికి బలి అనంత సంపదలు ఇవ్వజూపాడు. 'బ్రహ్మచారినైన నాకు అవన్నీ ఎందుకు? నా జపతపాలకు మూడడుగులు చాలు' అన్న వామనుని మాటలకు ఆశ్చర్యపడిన బలి...'ఏమి అడిగినా ఇవ్వగల నా దగ్గర ఇంత అల్పమైన కోరికా? స్థాయినైనా పరిగణలోకి తీసుకోవాలి కదా?' అనడంలో సాత్వికాహంకారం ధ్వనించింది. 'దాత ఎంతో ఇవ్వగలిగినా గ్రహీత అవసరం మేరకే స్వీకరించాలి. మనిషికి తృప్తి ప్రధానం. దానికి మించిన సంపద లేదు. ప్రాప్తం కొద్దీ దక్కిన దానితో తృప్తిపడని వారు ఏడు ద్వీపాలలోని భూమిని ఇచ్చినా అదే పరిస్థితి. ('ప్రాప్తంబగు లేశమైన బదివేలనుచున్ఁ దృప్తిం జెందని మనుజుడు సప్తద్వీపములనైనన్ ఁజక్కంబడునే'...) నేను కోరిన మూడడుగులు, మేరువు లాంటి నీకు అల్పం కావచ్చు కానీ నాకది అనల్పం' అని వివరించాడు. ఆ సంవాదాన్ని వింటున్న శుక్రాచార్యుడు ఆ వటువు మారువేషంలో ఉన్న విష్ణువుగా భావించి దాన ప్రక్రియకు అభ్యంతరం చెప్పి, అడ్డుతగిలినా బలి పట్టించుకోలేదు. మాటతప్పలేను ఆత్మాభిమానం కలవారు ఎన్ని కష్టాలు వచ్చిన, ఆఖరికి ప్రాణంపోయినా ఆడినమాట తప్పకపోవడం ('బ్రతుకవచ్చుఁగాక బహు బంధనము లైన/వచ్చుగాక లేమి వచ్చుఁగాక/ జీవధనములైనఁ. జెడుగాక పడుగాక/మాటఁదిరుగ లేరు మానధనులు') ఒక కారణమైతే, సాక్షాత్తు శ్రీకాంతుడి చేయి కిందయి, తన చేయి మీదవడం గర్వకారణం కాదా? అని ప్రశ్నిస్తాడు. అదీగాక

స్వయంకృతాపరాధమే పతన హేతువు

15

ద్యూత, ద్రౌపదీ వస్త్రాపహరణం, ఘోష యాత్రలప్పుడు ధృతరాష్ట్రుడు శాసనాధికారం కలిగి ఉన్నప్పటికి కుమారుల అకృత్యాలను నివారించక పోవడంవల్ల, ఆ ఉపేక్ష దుష్ఫలితాన్ని ఆతడే అనుభవించాడు. సుతులందరు మరణించిన తరువాత ఆతడు సజీవుడై, భీముడప్పుడప్పుడు అంటున్న కర్ణ శూలాయమానములైన అధిక్షేప, నిందా వాక్యాలను వినుచు పాండవుల ఇంటనే భుజించుచు జీవచ్ఛవమై బ్రతకవలసి వచ్చెను. ఇంతకంటే అవమాన నైచ్యములు మరి ఏముంటాయి., కృష్ణుడు ఈ విషయమునే ఉద్యోగ పర్వంలో...

'సారపు ధర్మమునే విమల సత్యము పాపము చేత బొంకుచేఁ
బారం పొందలేక చెడఁబాతినదైన యవస్థ దక్షులె
వ్వారలుపేక్ష నేసిరది వారల చేటగుఁగాని ధర్మ ని
స్తారకమయ్యు సత్య శుభదాయకమయ్యును దైవముండెడిన్'

(3-278) అని ధృతరాష్ట్రునికి తెలిపెను. ఆ కాలమున నివసించిన వారిలో కృష్ణుడు మహాదక్షుడు. అతడు అవతార పురుషుడు 'కృష్ణస్తు భగవాన్ స్వయమ్!' అధర్మము నరికట్టి ధర్మమును ప్రతిష్ఠించుట అతని పని. అతడావని యందు ఉపేక్షించలేదు. కౌరవ పాండవులిరువురికినీ బంధువయ్యును ధర్మపక్షము నవలంబించి అధర్మమునకు అవజయము కలిగించెను అన్న బలరామునివలె అతడు తటస్థుడై ఊరకుండలేదు. సంజయుడు రాయబారమునుండి తిరిగివచ్చి ధృతరాష్ట్రునితో సారాంశము చెబుతూ, 'అనయము పుట్టె జూదమున యప్పుడు యెంతయు చిచ్చుపెట్టి కాల్చినయది నీయుపేక్షయ' అని ఖండితముగా పలికినాడు. వర్తమాన కాలమున అన్ని రంగములందును అధర్మం అధికముగా మగుచున్నది. దక్షులైన వారు కూడ దానిని చూచుచు ఉపేక్ష వహించుచున్నారు. కృష్ణడన్నట్లు "దక్షు లెవ్వారలుపేక్ష నేసిరది వారల చేటగు".

ధర్మరాజునకు శాంతి అనుశాసనిక పర్వములందు భీష్ముడనేక ధర్మములు చెప్పియుండెను. ఆ ధర్మములన్నియు భారతీయులకు అవసరమైనవే. అందులో రాజులు (పాలకులు) అనుసరింపలసిన ధర్మములు అనేకములున్నవి. భారతము క్రీస్తుపూర్వమెప్పుడో రచింపబడినను అందలి ధర్మములు సార్వకాలికములు. మన రాజకీయ వేత్తలు ఇతర విద్య అభ్యసించినను, అభ్యసింపకపోయినను భారతంలో చెప్పిన రాజనీతి ధర్మములను తప్పక అభ్యసింపవలసియున్నది. అభ్యసించుట మాత్రము చాలదు. వాటిని కార్యరూపమున ఉంచుటకు యత్నింపవలయును. మహాభారతమునకు భగవద్గీత హృదయము. అదియే దానికి పంచమ వేదమను ప్రశస్తి కలిగించినది! గీత కర్మ సన్యాసమును బోధింపదు. ఫలాపేక్ష లేని విద్యుక్త ధర్మాచరణమును బోధించును, గీత బోధించు నీ ధర్మము నొక్కదానినీ త్రికరణత్రయ శుద్ధితో ఆచరించినచో లోకం అమభ్యుదయం పొందితీరుతుంది. శాంతి అనుశాసనిక సర్వోక్తములైన సర్వధర్మములను శ్రేయఃకాంక్షులైన మానవులెల్లరికిని శాశ్వత సందేశములు.

అవతార పురుషులు సైతము విధి ప్రభావానికి తలయొగ్గవలసినదే. యాదవుల భవిష్యత నాశనమును, తాను మరణింతునని కృష్ణుడు ఎరిగినవాడు. అయినను అతడు విధిని అరికట్ట దలంపలేదు. 'విధిప్రభావ అనుల్లంఘ్యము. ఈ విషయమును అందరు తెలిసికొనవలసియున్నది. దైవ పౌరుషముల సమ్మేళనముచే కాని యేకార్యమును సిద్ధింపదు.

మహాభారతమున అనేక ఉపాఖ్యానములు ఏదో ఒక సత్సందేశమును ఇస్తాయి. ఆ సందేశములను గ్రహించి పఠితలు తదనుగుణముగా వర్తింప వలయును. భారత పఠనం ఒక విధమైన నిర్వేదము కలిగించును. భగవత్స్వరూపుడై న కృష్ణుడు నిర్యాణమొందెను. లోకోత్తర బలపరాక్రమ సంపన్నులైన పాండవులు మహాప్రస్థానం సాగించిరి. భీష్మ ద్రోణ విదురాదులు కీర్తిశేషులైరి. ఇదంతా పఠించిన వారు మనములందు లౌకిక విషయ వైరాగ్యంఉదయించుట సహజం. అందుచేతనే 'మహా భారతమందలి ప్రధాన రసము శాంతం' అని ఆనంద వర్ధనాచార్యులు అభివర్ణించారు. భోగైశ్వర్యము ఎంత అధికమైనను, అనిత్యములే అని మహాభారత ఇచ్చే సందేశాలలో అగ్రగణ్యమైనది.

శ్రీ దివాకర్ల వేంకటావధాని
'జాగృతి' 04.07.1981 సంచిక నుంచి

'ఎందరో రాజులు, చక్రవర్తులు పుట్టిగిట్టారు కానీ తమతో యశస్సును తప్ప భౌతిక సంపదలను తీసుకు వెళ్లలేదు కదా? (కారే రాజులు రాజ్యముల్ కలుగవే గర్వోతిన్ పొందరే...'అని) అని వైరాగ్యం చూపాడు. వటువు అభీష్టాన్ని బలి మన్నించడంతో వామనుడు 'ఇతింతై వటుడింతై..' మహాత్రివిక్రముడై విరాట్ రూపాన్ని సంతరించుకుని భూమ్యాకాశాలను రెండు పాదాలతో (అడుగులతో) ఆక్రమించాడు. 'నీ తృతీయ పదము నిజము నా శిరమున/నెలవు సేసి పెట్టు నిర్మలాత్మ'అని బలి విస్పష్టంగా చెప్పడంతో మూడవ అడుగుగా తన పాదాన్ని బలితలపై ఉంచి రాక్షసజాతి ఆవాసం రసాతలానికి పంపాడు.

బలి వామనుల సంవాదంలో మానవాళికి తెలియదగిన ఎన్నో అంశాలున్నాయి. ముఖ్యంగా అశాశ్వతమైన జీవితంలో అనంత సంపద కోసం వెంపర్లాట తగదనే హితవు దాగి ఉంది. సంపద, అధికారం శాశ్వతమని విర్రవీగితే పతనం తప్పదు. ఎన్ని సద్గుణాలు ఉన్నా అహం తగదనేందుకు బలిమర్దనమే ఉదాహరణ.

సంపదలు పోయినా స్థిరచిత్తంతో ఉండేవాడే ఉత్తముడు. బలి అలాంటి వాడే. మూడవ అడుగుతో పాతాళానికి వెళతానని తెలిసినా చలించలేదు. గురువు శపిం చినా సత్య సంధతను, ధర్మాన్ని వీడలేదు. అందుకే దేవతలకు కూడా అలవికాని స్థానం పొందాడు. రానున్న సావర్ణి మన్వంతరంలో నా శరణు పొంది ఇంద్రపదవి అధిష్ఠించగలడు. అంతవరకు విశ్వకర్మ నిర్మిత సుతల లోకం సకల శుభశాంతులతో నివాసంగా ఉంటుంది' అని త్రివిక్రమూర్తి అనుగ్రహించాడు.

- రామచంద్ర రామానుజ

వివేకానంద సూక్తిశతి

Each time we control hatred, or a feeling of anger, it is so much good energy stored up in our favour; that piece of energy will be converted into the higher powers.

చెడు తలంపులన్ని చెడ్డ భావనలన్ని
మనిషినెంతొ కలచి మాయజేయ
మనసు నిగ్రహింప మనశక్తి పెరుగదా?
వినుడి స్వామి సద్వివేకవాణి!!



బండిరాజుల శంకర్

జమ్ము, కశ్మీర్ పట్ల భారత ప్రభుత్వం ఎంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, దాని అభివృద్ధిని కాంక్షిస్తున్నదో పట్టి చూపేందుకు ఇటీవలే 'రావీ' నదిపై పూర్తి చేసిన 'షాపూర్‌కంది' ఆనకట్టే సాక్ష్యం. పంజాబ్, జమ్ము కశ్మీర్ సరిహద్దులలో గల ఈ ఆనకట్ట కొన్ని దశాబ్దాలుగా అసంపూర్తిగా ఉండి, పాకిస్తాన్‌కు మేలు చేస్తోంది. కాగా, ఈ ఆనకట్టను పూర్తి చేసి, పాక్‌కు నీటి సరఫరాను నిలిపి వేయడంతో, దీనిని 'భారత్ జల తీవ్రవాదం'గా అభివర్ణిస్తూ ఆ దేశపు మీడియా విరుచుకుపడుతోంది. అందుకు కారణం లేకపోలేదు, మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ చందంగా, అసలే ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న ఆ దేశంలో నీటికి కూడా సంక్షోభం వస్తే అన్న అనుమానం, భయంతో వారు విలవిలాడిపోతున్నారు.



రెండు రాష్ట్రాలకు చేయనున్న 'షాపూ

దేశ విభజన సందర్భంగా అసంపూర్ణంగా మిగిలిపోయిన వ్యవహారం ఈ ఒప్పందం అని విశ్లేషకులు భావిస్తున్నారు. బ్రిటిష్‌వారు భారత్‌ను రెండుగా విభజించిన సమయంలో జరిగిన హింస కారణంగా జలాల పంపిణీ చర్చలలో పాల్గొన్న ప్రతినిధులు రెండు దేశాలూ నీటిని పంచుకోలేవనే భావనకు రావడంవల్ల, ఈ ఒప్పందం కింద ఏకంగా నదులనే పంచేయడంతో వచ్చిన సమస్య ఇది అని నిపుణులు, పర్యావరణవేత్తలు పేర్కొంటున్నారు.

బీజేపీ వైఖరి

భారతీయ జనతాపార్టీ (బీజేపీ) అధికారం చేపట్టినప్పటి నుంచీ పాకిస్తాన్‌తో నదీ జలాల పంపిణీ విషయంలో కఠినమైన వైఖరిని అవలంబిస్తోంది. పాక్ వైఖరితో విసిగిపోయిన ప్రధాని మోదీ, సింధు నదీ జలాల ఒప్పందం కింద పాక్ నుంచి ప్రవహించే రావీ, సట్లజ్, బియాస్ నదీ జలాలను భారత్ ఉపయోగించుకునేందుకు అవకాశం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ, వారు ఇలాగే వ్యవహరిస్తే ఒక్క చుక్క నీరు కూడా భారత్ వారికి ఇవ్వదంటూ 2019లో ప్రకటించడం నాడు సంచలనమైంది.

జలాల నిర్వహణ దిశగా భారత్ చేపట్టిన ఈ వ్యూహాత్మక చర్య 1,150 క్యూసెక్కుల నీటిని నిల్వ చేసేందుకు తోడ్పడుతుంది. గతంలో ఈ జలాలు పాకిస్తాన్‌కు పారేవి. ఇప్పుడు ఈ నీటిని జమ్ము కశ్మీర్‌లో వ్యవసాయ ప్రయోజనాలకు ఉపయోగించనున్నారు.

ఇంతకీ షాపూర్‌కంది ఆనకట్ట ప్రాముఖ్యత ఏమిటి? దీనికి భారత్, పాకిస్తాన్‌ల మధ్య జరిగిన సింధునదీ జలాల ఒప్పందానికి సంబంధమేమిటనేది తెలుసుకోవాలంటే చరిత్రను తవ్వాల్సిందే.

గత కొన్ని దశాబ్దాలుగా షాపూర్‌కంది ఆనకట్ట నిర్మాణాన్ని నిలిపివేశారు. అనలు ఈ నదిపై ఆనకట్టను నిర్మించాలని నిర్ణయించి, 1979లో పంజాబ్ ముఖ్యమంత్రి ప్రకాష్ సింగ్ బాదల్, జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా ఒక ఒప్పందం చేసుకున్నారు. కొన్ని వార్తాపత్రికల ప్రకారం, రెండు రాష్ట్రాల సరిహద్దులలో గల రావీ నదిపై 'రంజిత్ సాగర్' ఆనకట్టను నిర్మించడం, ఆ జలాలను అనుకూలంగా వినియోగించుకోవడం, తర్వాత కాలంలో దిగువ జలాలకు లేదా ప్రవాహానికి కొద్ది దూరంలో పంజాబ్‌లోని గురుదాస్‌పుర్ జిల్లాలో షాపూర్‌కంది వద్ద రెండవ ఆనకట్టను నిర్మించాలని భావించారు. కాగా, రంజీత్‌సాగర్ ఆనకట్టకు 1982లో మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ శంకుస్థాపన చేయగా, ఇది 1998 నాటికి పూర్తవుతుందని అంచనా వేశారు. అయితే, జమ్ము,కశ్మీర్, పంజాబ్‌ల మధ్య వివాదాల కారణంగా ఈ ప్రాజెక్టును నిలిపివేసి, అటకెక్కించేశారు.

కేంద్రం 2018లో జోక్యం చేసుకొని దాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించడంతో మరొకసారి పంజాబ్, జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రులు షాపూర్ కంది ఆనకట్టను మూడేళ్లలో పూర్తి చేయాలనే ఒప్పందంపై సంతకాలు చేశారు. అయినప్పటికీ, నిర్మాణం నత్తనడకే నడిచింది. ఎట్టకేలకు, దానిని పూర్తి చేసినట్టు జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రకటించడంతో పాకిస్తాన్ ఉలిక్కిపడింది. దాదాపు 5.5 మీటర్ల ఎత్తుగల ఈ ఆనకట్ట, మొత్తం స్థాపిత సామర్థ్యం 206 మెగావాట్ల రెండు జలవిద్యుత్ ప్రాజెక్టులతో కూడిన బహుళప్రయోజన నదీలోయ ప్రాజెక్టులో భాగం. ఈ రెండు జలవిద్యుత్ ప్రాజెక్టులు 2025 నాటికి పూర్తవుతాయని అంచనా వేస్తున్నారు.

జమ్ముకశ్మీర్‌లో వేల ఎకరాల వ్యవసాయ భూమిని సాగు చేసేందుకు సంభావ్యతను, సామర్థ్యాన్ని కలిగి ఉంది కనుకనే ప్రధానమంత్రి మోదీ షాపూర్‌కంది ఆనకట్ట ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చారని కేంద్ర మంత్రులు చెబుతున్నారు.

ఒకవేళ ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ 2014లో బాధ్యతలు చేపట్టకపోయి ఉంటే, దశాబ్దాల కింద నిలిపివేసిన షాపూర్‌కంది ఆనకట్ట ప్రాజెక్టు సాకారమయ్యేది కాదని, కథువా జిల్లాలోని తన నియోజకవర్గమైన ఉధంపూర్‌లో మాట్లాడుతూ పిఎంఒ సహాయ మంత్రి డా॥ జితేంద్ర సింగ్ పేర్కొనడం గమనార్హం.

ఆనకట్ట ప్రాముఖ్యత

ఈ ఆనకట్ట జమ్ముకశ్మీర్‌తో పాటు పంజాబ్ ప్రజలకు కూడా లబ్ధిని చేకూర్చనుంది. అధికారుల ప్రకారం కంది ప్రాంతాలలో వ్యవసాయ భూములతో సహా సంబా, కథువా జిల్లాలో జమ్ము– పఠాన్‌కోట్ జాతీయ రహదారిపై దాదాపు 32,000 హెక్టార్ల వ్యవసాయ భూమి సాగుకు తోడ్పడనుంది.

'షాపూర్‌కంది ఆనకట్ట ప్రారంభం కావడంతో, పాకిస్తాన్‌కు నదీ జలాలు పోకుండా రంజిత్‌సాగర్ ఆనకట్టను తాము దాని పూర్తి సామర్థ్యంతో నిర్వహించ గలుగుతామని అధికారులు చెప్తున్నారు. షాపూర్‌కంది దిగువ నీటి జలాలను కూడా నియంత్రిత్వంగా విడుదల చేస్తామని, ఇది మాధోపూర్ బ్యారేజీ వద్ద జలాలు మెరుగ్గా వినియోగం కావడాన్ని

డి. అరుణ

అనుమతిస్తుందని వారు చెప్తున్నారు.

సింధు నదీ జలాల ఒప్పందం, 1960 కింద గతంలో పాకిస్తాన్‌కు కేటాయించిన కనీసం 1,150 క్యూసెక్కుల నీరు ప్రస్తుతం, జమ్ముకశ్మీర్‌కు అందనుంది. దీనితోపాటుగా, ఆనకట్ట ఉత్పత్తి చేసిన జలవిద్యుత్‌లో 20 శాతం జమ్ముకశ్మీర్‌కు వస్తుంది.

ఏమిటీ సింధు నదీ జలాల ఒప్పందం?

సింధు జలాల ఒప్పందం ప్రకారం సత్లజ్, బియాస్, రావి నదులపై భారత్‌కు విశేష హక్కులు ఉంటాయి. వార్షికంగా 33 మిలియన్ ఎకరాల అడుగులు (ఎంఎఎఫ్) నీటికి వ్యవసాయం చేయడానికి తగినంత జలాలు ఉంటాయి. కాగా, మొత్తం 135 ఎంఎఎఫ్ కలిగిన పశ్చిమ నదులైన ఇండస్, ఝీలం, చీనాబ్ జలాలపై ఇస్లామాబాద్‌కు నియంత్రణ ఉంటుంది.

ఈ ఒప్పందంపై మాజీ ప్రధానమంత్రి జవాహర్ లాల్ నెహ్రూ, నాటి పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్‌లు 1960లో సంతకాలు చేయగా, ప్రపంచ బ్యాంకు దీనిపై సాక్షి సంతకం చేసింది. ఒప్పందం ప్రకారం భారత్ ఈ నదుల జలాలను ఉపయోగించుకోవచ్చు కానీ, పశ్చిమ నదులపై నిల్వ వ్యవస్థల నిర్మాణం చేయకూడదన్న ఆంక్షలు ఉన్నాయి. అయితే, నిర్దిష్టమైన నమూనా, సరైన కార్యాచరణ, నిర్వహణతో పశ్చిమ నదీజలాలను ఉపయోగించుకొని, జల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే హక్కు భారత్‌కు

మేలు

ర్ కంది'

ఉంది. కాగా, భారతీయ ప్రాజెక్టుల డిజైన్ పట్ల అభ్యంతరాలు తెలిపే హక్కు పాకిస్తాన్‌కు ఉంది.

అయితే, ఈ ఒప్పందంపై సంతకం చేసినప్పటి నుంచీ భారత్‌కు ఉన్న అతిపెద్ద ఫిర్యాదు– పశ్చిమ నదులైన సత్లజ్, బియాస్, రావీలపై నిల్వ వ్యవస్థల నిర్మాణాన్ని అనుమతించడం లేదని. ఒప్పందం ప్రకారం, అటువంటి వ్యవస్థలను అసాధారణ పరిస్థితుల్లో నిర్మించాలి, కానీ పాకిస్తాన్ తాము ఎటువంటి ప్రయత్నం చేసినా అడ్డుకుంటోందని భారత్ ఫిర్యాదు. ఈ నదులు జమ్ముకశ్మీర్‌లో ఉండడం వల్ల ఏ ఉపయోగం లేదనేది భారత్ అభిప్రాయం.

కాగా, గత ఏడాది జనవరిలో భారత్ సింధు జలాల ఒప్పందంలో మార్పులు చేయాలంటూ పాకిస్తాన్‌కు నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులను ఇండస్ జలాల కమిషనర్ల ద్వారా పంపారు. ఎందుకంటే, భారత్‌కు చెందిన కిషన్‌గంగ, రాట్లె జలవిద్యుత్ ప్రాజెక్టుల గురించి చర్చలు జరిపి, పరిష్కరించేందుకు గత ఐదేళ్లుగా పాక్ తిరస్కరిస్తూ వస్తోంది.

కాగా, భారతదేశ అభిప్రాయంలో సార్వభౌమాధికారం అంటే కేవలం భూభాగాన్ని నియంత్రించడం కాదు, ఆ భూమిపై నుంచి ప్రవహించే ప్రతి నీటి చుక్కపై నియంత్రణ కూడా. కానీ, పాకిస్తాన్ మాత్రం సార్వభౌమాధికారాన్ని యథాతథ స్థితిని కొనసాగించడంగా భావిస్తుంది. అందుకు కారణం, నిన్నటి వరకూ తాము ఉపయోగించుకుంటున్న జలాలపై భారత్ కోత పెట్టడం అంటే తన సార్వభౌమత్వంపై దాడి చేయడమేనని ఆ దేశం భావిస్తోందని, హెయిన్స్ అనే పర్యావరణ చరిత్ర అధ్యాపకుడు, 'ఇండస్ డివైడెడ్: ఇండియా, పాకిస్తాన్ అండ్ ది రివర్ బేసిన్ డిస్ప్యూట్' శీర్షికతో రచించిన తన పుస్తకంలో పేర్కొన్న మాటలు కొద్ది వివాదాస్పదంగా అనిపిస్తాయి. ఎందుకంటే, ఆ జలాలు భారత్‌వి, నిన్నటి వరకూ అడ్డూఆపూ లేకుండా, నీతి నియమాలకు కట్టుబడకుండా పాక్ వాడుకుంటూ వచ్చింది. తనవి కానివి వాడుకుంటూ, వాటి యజమాని దానిపై నియంత్రణ తీసుకోగానే ఏకంగా దానిని తీవ్రవాదంగా అభివర్ణించడం పాక్‌కు సమంజసం కాదు.

పర్యావరణవేత్తల ఆందోళన

వాస్తవానికి ఒప్పందం చేసుకున్న సమయంలో ఇరు దేశాలూ నదీ జలాలు అంటే వాటిని ఉపయోగించి తీరాల్సినవేనని, అవి సముద్రంలో కలిసిపోతున్నా యంటే వృథా అయిపోయినట్టేననే భావనతో చేసుకున్నారు. ఇది పూర్తిగా శాస్త్ర విరుద్ధమని, ఒకప్పుడు వ్యవసాయ భూములను సుసంపన్నం చేస్తూ ఒండ్రు ప్రవహించడమే కాకుండా కోస్తాతీరాలలో మడ అడవుల పెరిగేందుకు తోడ్పడేవని, కానీ ఇప్పుడు సమస్యలను సృష్టిస్తున్నాయని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

హిమాలయాలు, ప్రపంచ మూడవ ధ్రువంగా పేరొందిన హిందూ ఖుష్ పర్వతాలలో హిమానీ నదాలే ఈ ఆరునదులకు జీవనాధారం. ఉత్తర, దక్షిణ ధ్రువాల అనంతరం ప్రపంచంలోనే అత్యధిక మంచునీరు నిల్వ ఉన్న ప్రాంతం కనుకనే దానిని మూడవ ధ్రువమంటుంటారు. కాగా, ఈ హిమానీ నదాలు కూడా పర్యావరణమార్పు కారణంగా ముప్పును ఎదుర్కొంటున్నాయని పర్యావరణ వేత్తలు, కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు. భూతాపం కేవలం 1.5 డిగ్రీల సెల్సియస్ పెరిగితే, ఇందులో మూడొంతులు ఎగిరిపోతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొద టగా, భారీ వరదలు వస్తాయని, తర్వాత అసలు నీరే మిగలదని హెచ్చరి స్తున్నారు.

ఈ ఒప్పందం తాను విభజించిన నదులను ధ్వంసం చేసిందని, నదులకు గల ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను పెరికివేసి, వాటిని మురుగునీటి దిబ్బలుగా మార్చే సంస్కృతిని సృష్టించిందని నదీ ప్రేమికుల భావన. సింధు జలాల ఒప్పందం కేవలం ఒప్పందం కాదని, అది ఒక నది.. ఆ నదిపై ఆధారపడిన ప్రజల మరణమని వారి ఆవేదన.

కీడెంచినా, మేలున్నది

మరొక కోణంలో చూసినప్పుడు, నిన్నటివరకూ తీవ్రవాదంతో కునారిల్లిన ప్రాంతాలకు సాగునీరు సరఫరా కావడంతో అక్కడ భూమి సస్యశ్యామలం కావడమే కాదు, జీవనోపాధిని కూడా కల్పించేందుకు తోడ్పడుతుంది. అలాగే, భూగర్భజలాల మట్టాలు తగ్గిన పంజాబ్ ప్రాంతంలో కూడా దానిని పునరుద్ధరించి, వ్యవసాయానికి తోడ్పడనుంది. ప్రతి చిన్న విషయాన్నీ రాజకీయం చేయడం అలవాటు చేసుకున్న పాక్ ఇప్పటికైనా హేతుబద్ధంగా ఆలోచించకపోతే అధిక నష్టాన్ని చవిచూసేది ఆ దేశమేనన్నది నిర్వివాదం. ★

మార్చి 16 శ్రీరంగం గోపాలరత్నం వర్ధంతి

రాగ'రత్నం'

ఆకాశవాణి. ఆంగ్లంలో ఆలిండియా రేడియో.ఆ ప్రసారాలకు సరిగ్గా శతాబ్ధకాల చరిత్ర. ఒకప్పుడైతే, దేశంలోని ప్రధాన కేంద్రాలు ఆరు. ఇప్పుడు ఆ సంఖ్య వందల్లో! కాలక్రమంలో మార్పు చేర్పులెన్నో. తెలుగునాట రెండు రాష్ట్రాల్లోనూ పలు స్టేషన్లు. సరికొత్తగా మరికొన్ని. ప్రసార పరంపర నానాటికీ నవ్యతను సంతరించుకుంటోంది.

తొలి తెలుగు ప్రసారాలు మద్రాసు నుంచి. అటు తర్వాత విజయవాడ కేంద్రం ఆరంభం. అనంతర క్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో అనేకచోట్ల స్టేషన్ల సంస్థాపన, నిర్వహణ.

రేడియో అనేసరికి తెల్లవారు జాము నుంచీ వీనుల విందు. సంగీత, సాహిత్య, విద్య, శాస్త్రీయ కార్యక్రమాలు అనేకం.

గాన రంగాన లలిత, శాస్త్రీయ సంగీతాల జోరు అనంతం.

ఆ ప్రక్రియలో ఎందరెందరో సప్రసిద్ధులు.

వారిలో ముందు వరసన శ్రీరంగం గోపాలరత్నం.

మీకు గుర్తుందా. ఆనాడు ఒక చిత్రంలోని ఆమె గీతిక.

'ఒక పిలుపులో పిలిచితే పలుకుతావటు
నా పలుకులో కులుకుతావట
ఆపద మొక్కుల సామీ! నీ సన్నిధే నా పెన్నిధి!'

'నా' అనడంలో ఎంతెంతో మార్దవం, హృద్య ఉచ్చారణం.

ఆ స్వరంలో ఎంతో ప్రత్యేకత.నిండుదనం, ప్రతీ అక్షరానా ప్రస్ఫుట తత్వం.

'నల్లని మేని – నగవు చూపులవాడు' పాట.

'మేని' అని పలకడంలో విశిష్టత, ఆమెది.

'ఏమని పొగడుదు....' అని విస్తరించడంలో విలక్షణత.

'అలమేలు మంగా!' పాట ఆలాపనలో 'రూపము? అనేచోట మధుర మధురతర సంవిధాన చాతురి. ఆమె ఆలపించే అన్నమాచార్య కీర్తనలు శ్రోతలెందరికో అద్భుత అనుభూతి. 'నమో నారాయణా' గీతంలో 'నా విన్నపమిదిగో' అంటున్నపుడు 'నా' అక్షరం దగ్గర మెరుపు

అనిర్వచనీయం. పదాలు, భజనలు, కీర్తనలు – ఇలా అన్నింటా తనకు తానే సాటి.

'కొండచీర వచ్చితిని.... అండ చేర్చి కాపాడరా' అంటున్న ఆమెలో, వింటున్న అందరి లోనూ అనంత తన్మయత. రాగరత్నం' అని పిలవాలనిపిస్తుంది ఎవరికైనా!

అంతటి పరిణతి వెనక ఎంతెంతో సాధన దాగుంది. గీతాలాపనకు ముందు ఆమె సాగించిన మనో పరిశ్రమ ఇంతా అంతా కాదు.శ్రద్ధ, ఆసక్తి, అభివ్యక్తి ఎంత అన్నది మాటలకు అందదు. అది శాస్త్రీయమైనా, లలితమైనా తనదైన ముద్ర ఉండి తీరుతుంది. ప్రతీ పదాన్నీ అంత ఇష్టంగా పలకడం ఆమె ప్రత్యేకత.

విజయనగరం ప్రాంతంలో విద్వత్ కుటుంబంలో పుట్టిన ఆమె విజయనగరం మహారాజా కళాశాలలో విద్యాభ్యాసం చేశారు. మొదటిసారి హరికథా గానం చేసినపుడు పట్టుమని పదేళ్లయినా లేవు. విజయవాడ ఆకాశవాణి కేంద్రంలో అడుగుపెట్టినపుడు పద్దెనిమిదేళ్ళ యువతి. అక్కడి నుంచి తన గానప్రస్థానం వైభవప్రాభవాలతో కొనసాగింది. ఒకటా, రెండా, వందలాదిగా ఆలాపనలు. ఏ గీతానికి ఆ గీతం విలక్షణం. ఆమెకు మాత్రమే సొంతమైన గాత్ర నంవద అది.విజయవాడ ఆకాశవాణిలోనైనా; హైదరాబాద్‌లోని సంగీత కళాశాల ప్రధాన అధ్యాపకురాలిగా కూడా; అలాగే తెలుగు విశ్వవిద్యాలయం గౌరవ ఆచర్యగా; తిరుమల – తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్వాంసురాలిగా మరెంతగానో సేవలందించారు.

తనది సర్వసహజంగానే సంగీత నేపథ్యం. పాటనే జీవితంగా భావించారు. ఆశా, శ్వాసా అంతా గీతమే. భక్తిరంజనిలో 'సూర్యస్తుతి'ని తాను పాడితేనే వినాలి.

'లోకాలోక ప్రకాశాయ సర్వలోకైక చక్షు సే
లోకోత్తర చరిత్రాయ భాస్కరాయ నమోనమః
వేదాంగాయ పతంగాయ విహంగా రూఢగామినే
హరిద్వర్ణ తురంగాయ భాస్కరాయ నమోనమః
సత్యజ్ఞాన స్వరూపాయ సహస్ర కిరణాయచ
గీర్వాణ భీతినాశాయ భాస్కరాయ నమోనమః
నిత్యాయ నిరవద్యాయ నిర్మల జ్ఞానమూర్తయే
నిగమార్థ ప్రకాశాయ భాస్కరాయ నమోనమః'

ఇలా ఏది పాడినా సొంత శైలి, ముద్ర, విభిన్నత, వైవిధ్యరీతి.

ఈ అన్నీ ఆమెను సమున్నతరీతిన నిలిపాయి.

పుష్పగిరి ప్రదేశాన జన్మించిన ఆ కళా స్వరూపిణి సంగీత ప్రముఖుల నుంచి విద్యను అభ్యసించి, ఎందరెందరికో విద్యను నేర్పించారు.

వేంకటాద్రి స్వామి కీర్తనలు.నారాయణతీర్థ తరంగాలు మొదలైన అనేకం ఆ స్వరంలోనే ప్రాణం పోసుకున్నాయి. మరొక గీతికను ఇక్కడ ప్రధానంగా ప్రస్తావించుకోవాలి.

లలిత సంగీతానికి సంబంధించి...
చరణాలు చరణాలు ముక్తి సోపానాలు
శరణన్నవారికవి మోక్ష భవనాలు!
ధరణిసిరి హృదయాల తనరారు చరణాలు
గిరిజేశ వాక్పతుల కీర్తించు చరణాలు

శ్రీరంగం

జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్

విరిచూపు గలవాని నిరసించు చరణాలు
సరయూ నదీ తటిని చరియించు చరణాలు
అజ్ఞాన తిమిరమున విజ్ఞాన కిరణాలు
సుజ్ఞానులకు సకల సౌపర్ణాభరణాలు
శాంతికవి నిలయాలు సౌందర్య వలయాలు
సంతోష ద్వారాలు సకల స్మృతి తీరాలు!

ఇందులో – సోపానాలు, భవనాలు, చరణాలు, కిరణాలు, భరణాలు, వలయాలు అనేచోట్ల ఆమె స్వర మధురిమ ఎంతగాన ఆకట్టుకుంటుంది మనందరినీ.

పాటతో పాటు మాటా మనోహరంగా అనిపించేది. చెదరని నవ్వు ప్రత్యేక అలంకారంగా నిలిచేది.

గాయనీగానే కాదు; నటీమణిగానూ పేరు సాధించారు. భక్త సక్కుబాయి, మీరా ఈ రెండు పాత్రలకీ ప్రధానంగా పెట్టింది పేరు.

విడిగా పాడినా, యుగళంగా వినిపించినా... అద్వితీయ, తిరణాలకు వెళ్లే పిల్లను, ఉరుముల మెరుపుల వానను సరిపోలుస్తూ ఆమె పాడిన పాట ఎప్పటికీ గుర్తుండిపోతుంది. అందులోని కొన్ని భాగాలు – ఇవిగో ఇవి :

'తిరునాళ్లకు తరలొచ్చే కన్నెపిల్లలా
మెరుపులతో మెరిసింది వానకారు
నీలి మొయిలు వాలుజడకు, చినుకే చేమంతి
కట్టుకున్న పచ్చదనం పట్టు పరికిణీ!' అలా!....

తాను సమర్పించిన నాటకాలు, రూపకాలు పుష్కలం.

అదే విధంగా చలనచిత్ర గీతాలలో సైతం తానేమిటో నిరూపించుకున్నారు ఆ విదుషీమణి.

'ఇదియే నీ కథ – తుదిలేని వ్యథ

ఎచ్చటి నుండి వచ్చావో, ఎచటికేగినావో'... ఇటువంటి పాటల మాటలు పలికేటపుడు ఆ స్వరంలో ఆర్తి ధ్వనించేది. 'చల్లని నీ దయ జల్లవయ్య ఎల్లలోకముల' అంటుంటే అపార తత్పరత ప్రతిఫలించేది.

అన్ని భావనలూ ఆ స్వరంలో వెల్లివిరిసేవి. పెళ్లి పాటలు పాడినా, కూచిపూడి నాట్య సంగీత ధ్వనులను ఒలికించినా, జానపదులతో మురిపించినా యక్షగానాదులతో మరింతగా ఆకట్టుకున్నా, మరెంతో విస్తృతంగా ఎంకి పాటలు నిపించినా, అందులో తనదైన మధురిమ తొణికిసలాడేది.

పాలకొల్లు ప్రాంతంలో మొదటి గానాలాపన. పద్మశ్రీతో ంగా ప్రభుత్వ సత్కారం .ఎనెన్నో ఘట్టాలు ఉన్నాయి, తన జీవితంలో.ఎన్ని సత్కారాలు వరించి వచ్చినా నిగర్వ భావన, అంకిత తత్వచింతన.ఎన్నెన్నో విశిష్ట గుణసంపన్నురాలు ఆఓమ.

'వాణీ శర్వాణీ వీణాపాణీ పుస్తకధారణీ!' ఈ పాటలోని మాటలన్నీ తనకే వర్తిస్తాయని అనిపిస్తుంది. సంగీత సరస్వతిగా భావించి సంభావించారు ఈ గాయక ప్రముఖరాలిని.

పద్యమైనా, పాట అయినా, శ్లోకమైనా, కీర్తన అయినా, ఆమె పాడితే ఒక తీపిదనం, తెలుగుతనం, ఆత్మీయతత్వం. తిరుప్పావై, సప్తపదులు వంటివి ఇంటింటా మోగాయన్నా, సంగీత శిక్షణలతో తరగతి గదులు ప్రతిధ్వనించాయన్నా అంతా గోపాలరత్నం, దీక్షాదక్షతలు మాత్రమే!

గాయకురాలు, నటీమణి, యక్షగాన ప్రచారకురాలు, సంస్కృత రూపక పాత్రల్లో మేటి పలుచోట పర్యటించి కచేరీలు సాగించిన నిత్య ఉత్సాహి.

'సంగీత చూడామణి'గా పిలిచేవారు అందరూ. అంతటి శిరోరత్న భూషిత, భాషాభారతిగా సుప్రసిద్ధురాలు

ఆ తెలుగు వెలుగును దక్షిణాది ప్రాంతాల – కళాకారులెందరో శ్లాఘించారు. నిలయ విద్వాంసురాలైన ఆమెను ఆకాశవాణి కళావేత్తలనేకమంది ప్రశంసించారు. ప్రత్యేకించి అనేకానేక రూపక ప్రదర్శనల్లో ఆమె ప్రధాన పాత్రధారిణి. అదీ గొప్పతనం. ఆ రూపకాలు – ఉషా పరిణయం భామాకలాపం తదితరాలు.

తనకు వీణ నేర్పించిన గురువు గురించి ఎన్నోసార్లు చెప్తుండేవారు శ్రీరంగం గోపాలరత్నం. వృత్తిలో భాగంగా, ప్రవృత్తికి అనుగుణంగా వందలాదిగా పాడారు. లలితగీతాల పరంగానూ తన అగ్రతను నిలబెట్టుకుంటూ వచ్చారు. ఎంత చక్కగా పాడేవారో, అంత బాగా నట ప్రవీణత కనబరిచారు. బహుముఖ ప్రజ్ఞాశాలి ఆమె!

పద్యాలు ఆలాపించినా అంతే దృఢత్వం, మృదుత్వం. రాగయుక్త పఠనం, ఆ సాంతం నైవిధ్యం ఆమెకే సొంతం.

పురస్కృతుల గురించి తనకంటూ నిశ్చిత అభిప్రాయముంది.'అవార్డులకు సంబంధించి నాకేమీ విముఖత లేదు. అలా అని, అవి రావాల్సిందేనన్న తాపత్రయం అంతకన్నా లేదు.' ఇదీ ఆమె వ్యక్తిత్వస్థాయి. నిబద్ధతకు సూచిక.

ఎంత గొప్ప గాయకురాలిలో అంత చక్కటి రచయిత్రి.సాహిత్యానికి, సంగీతానికి సమ ప్రాధాన్యం ఇచ్చినవారు.

'నిదురమ్మా నిదురమ్మా!
కదలి వేగమే రావమ్మా!'

అనేది ఆమె ఎప్పుడో ఆరున్నర దశాబ్దాల కిందట పాడిన పాట. ఒక చలన చిత్రంలో.

ఇప్పుడు ఆ పాటనే తలచుకుంటే, మన కళ్లముందు మెదిలేది ఆ రత్నమే! మెరుపులా వచ్చి, మెరుపులా వెలిగి, మెరుపులాగే వెళ్లిపోయిన ఆమె అక్షరాలా గంధర్వం గాయని. అంతకుమించి అద్భుత కళాకారిణి.

నేటికీ తన గురించే తలచుకుంటూ ఉంటున్నామంటే, ఆకాశవాణి పరిమళంగా ఆమెనే భావిస్తున్నామంటే... అదీ శ్రీరంగం గోపాలరత్నం నంగీత మూర్తిమత్వం. ఆ మహనీయకు స్వరాభివాదం. ★

తనకు వీణ నేర్పించిన గురువు గురించి ఎన్నోసార్లు చెప్తుండేవారు శ్రీరంగం గోపాలరత్నం. వృత్తిలో భాగంగా, ప్రవృత్తికి అనుగుణంగా వందలాదిగా పాడారు. లలితగీతాల పరంగానూ తన అగ్రతను నిలబెట్టుకుంటూ వచ్చారు. ఎంత చక్కగా పాడేవారో, అంత బాగా నట ప్రవీణత కనబరిచారు. బహుముఖ ప్రజ్ఞాశాలి ఆమె!

రామజన్మభూమిలో ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని భారత్ ఉత్సవంగా జరుపుకున్నప్పుడు ఒక దేశం, ఆ దేశపౌరులు ప్రశంసల వర్షం కురిపించడంతో పాటు, శుభాభినందనలు వెల్లువెత్తించారు. సాంస్కృతిక పునరుద్ధరణకు చట్టాలు చేసిన భారత్, గ్రీస్‌లు పురాతన కాలం నుంచి సన్నిహిత, చారిత్రక, సాంస్కృతిక, నాగరికతాపరమైన సంబంధాలను కలిగి ఉన్నాయి. వాణిజ్యం, విజ్ఞానం ఇచ్చిపుచ్చుకున్న చరిత్ర కలిగిన ఈ దేశాలు సమగ్రమైన సంబంధాలను పటిష్టం చేసుకున్నాయి. ఇవి రెండూ పూర్వం నుంచి సముద్రయానం తెలిసిన దేశాలే. ఈ దృక్పథంలో చూసినప్పుడు హెలెనిక్ రిపబ్లిక్ భారత్‌కు సహజ, సంప్రదాయ మిత్రదేశం. ఈ సంబంధాల బలానికి మరింత ఊతాన్నిస్తూ, హిందూ మహా సముద్ర, మెడిటరేనియన్ ప్రాంత శక్తిమంతమైన భారత్, గ్రీస్‌లు ద్వైపాక్షిక సంబంధాలకు మరింత జీవాన్నిస్తూ నూతన శకానికి నాంది పలికాయి.

భారత్–గ్రీస్ సంప్రదా

సాంస్కృతిక సంబంధాలను సమీక్షించి, పునరనుసంధానిస్తూ, ప్రధానమంత్రి మోదీ ఆగస్టు 2023లో గ్రీసులో పర్యటించారు. భారత ప్రధాని గ్రీస్‌లో పర్యటించడం దాదాపు నలభై ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడే. ఇరుదేశాల నాయకులు తమ సంబంధాలను వ్యూహాత్మక కక్ష్యలోకి తీసుకువెళ్లారు. ద్వైపాక్షిక సంబంధాలను 'సహజ పునఃకలయిక'గా అభివర్ణిస్తూ ప్రధాని మోదీ గ్రీస్ చేరుకున్నారు. తూర్పు యూరప్ ప్రాంతంతో వ్యూహాత్మక సంబంధాలను కలిగి ఉండేందుకు వారిని చేరుకోవాలన్న ఉద్దేశంతో అదే ఊపును నిలకడగా కొనసాగిస్తూ గ్రీసు ప్రధాన మంత్రి కైరియాకోస్ మిత్సోతకిస్‌ను 9వ రైజినా డైలాగ్స్, 2024లో ప్రారంభోపన్యాసం చేసేందుకు భారత దేశం ఆహ్వానించింది. రైజినా డైలాగ్స్‌లో ఒక యూరోపియన్‌ను ముఖ్య అతిథిగా పిలవడం మూడేళ్లలో ఇది వరుసగా మూడవసారి. 2023లో ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీకి, అంతకు ముందు ఏడాది యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డేర్ లెయన్‌కు భారత్ ఆతిథ్యమిచ్చింది.

రెండురోజుల అధికారిక పర్యటన కోసం ప్రధాని మిత్సోతకీస్ ఫిబ్రవరి 21న న్యూఢిల్లీకి వచ్చారు. దాదాపు 15ఏళ్ల తర్వాత గ్రీస్ ప్రధాని తొలి పర్యటన ఇది. దాదాపు 63 మంది సభ్యుల వాణిజ్య బృందం సహా ఉన్నత స్థాయి ప్రతినిధులతో వచ్చిన గ్రీస్ ప్రధాని, సంప్రదాయ గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం, ప్రతినిధి స్థాయి చర్చలను నిర్వహించడమే కాక, ప్రధాని మోదీతో పరిమిత చర్చలు నిర్వహించారు. వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించి, నునంవన్నం చేయాలన్న దృఢ సంకల్పంతో, ద్వైపాక్షిక చర్చల సందర్భంగా 2030 నాటికి వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలన్న లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా తోడ్పడేం దుకు, సహకరించుకునే రంగాలను నాయకులు గుర్తించారు. భారత్–గ్రీస్‌ల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య పరిమాణం 2022–23లో 2 బిలియన్ డాలర్లు.

డా. రామహరిత

ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేసేందుకు, దేశాలు ఫార్మన్యూటికల్ రంగం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, రేవులు, షిప్పింగ్, రసాయన పరిశ్రమ, ఆహారం, సమాచార రంగాలు, వ్యవసాయం, పర్యాటకంలో సహకారంపై దృష్టి పెట్టాయి. వ్యూహాత్మక భాగస్వామ్య వేదికను బలోపేతం చేసేందుకు నాయకులిద్దరూ 2023 ఆగస్టులో ఎన్ఎస్ఎ స్థాయిలో చర్చల కోసం సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. భవిష్యత్ సహకారానికి వేదికను ఏర్పాటు చేస్తూ, గ్రీస్ ప్రధాని భారత పర్యటనకు ముందే ఇరు దేశాలకు చెందిన ఎన్ఎస్ఎలు ఫిబ్రవరి 8వ తేదీన న్యూఢిల్లీలో సమావేశమైన ఇరు దేశాల భాగస్వామ్య దృక్పథానికి అనుగుణంగా సహకారానికి అవసరమైన మార్గాలను గుర్తించారు.

మెరుగైన ద్వైపాక్షిక సహకారం కోసం మార్గాన్ని అనుసరిస్తూ, నాయకులు అంతరిక్ష, నానో టెక్నాలజీ, బయో టెక్నాలజీ, క్వాంటమ్ కంప్యూటింగ్, పర్యావరణ అనుకూల ఇంధనం, పునరావృత ఇంధనం, ఇ–గవర్నెన్స్, ఇ–లెర్నింగ్, ఉద్భవిస్తున్న సాంకేతికతలను తాజా పరచుకోవడం, స్టార్టప్, ఆవిష్కరణ రంగాలలో సహకారానికి సంభావ్యత ఉన్నట్టు నాయకులు గుర్తించారు.

తీవ్రమైన ద్రవ్యోల్బణం, నిరుద్యోగితతో అల్లాడుతున్న గ్రీసు ఆర్థిక వ్యవస్థను మిత్సోతకిస్ తన సంస్థాగత సంస్కరణలతో స్థిరీకరించారు. గ్రీస్ తీవ్రమైన ఆర్థిక మాంద్యంలో చిక్కుకుని, దివాలా తీయడాన్ని నివారించడానికి 260 బిలియన్ల యూరోల విలువైన మూడు భారీ బెయిలౌట్ల అవసరంలో ఉంది. అటువంటి ఆర్థిక వ్యవస్థను ప్రస్తుతం పెట్టుబడి స్థాయికి తీసుకువచ్చారు. రెండవ పర్యాయం ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన కొద్ది నెలల్లోనే ఆయన వృద్ధి వథాన్ని వేగవంతం చేసేందుకు అవసరమైన అనుకూల వ్యాపార వాతావరణాన్ని సృష్టించారు.

ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశలో ఉన్న భారత్‌తో ఆర్థిక భాగస్వామ్యాన్ని నెలకొల్పుకోవాలన్న ఆసక్తితో, ముంబైలో నిర్వహించిన భారత్– గ్రీస్ వాణిజ్య సదస్సులో ప్రధాని మిత్సోతకీస్ భారతీయ వాణిజ్య వేత్తలను లాజిస్టిక్స్, ఇంధన, సరఫరా లంకెల రంగాలలో ఉన్న అవకాశాలను వినియోగించుకోవలసిందిగా ఆహ్వానించారు. భారతీయ కార్మిక కుల వ్యవస్థీకృత వలసలను సులభతరం చేసేందుకు మిత్సోతకీస్ మైగ్రేషన్ అండ్ మొబిలిటీ పార్ట్నర్‌షిప్ అగ్రిమెంట్ (ఎంఎంపిఎ)ను త్వరితగతిన కుదుర్చుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు. నిర్మాణం, ఆతిథ్యం, వ్యవసాయ రంగాలలో కార్మిక శక్తి లోటును గ్రీస్ ప్రస్తుతం ఎదుర్కుంటున్న నేపథ్యంలో భారతీయ ప్రతిభను ఉపయోగించుకోవాలని యోచిస్తోంది.

భౌగోళికరాజకీయంగా అస్థిర ప్రాంతాలలో వ్యూహాత్మకంగా స్థితమై ఉన్న నౌకాదళ శక్తులు భారత్, గ్రీస్‌లు ఒకేరకమైన ముప్పులను, సవాళ్లను ఎదుర్కొంటాయి. జాతీయ భద్రతా సామర్థ్యాలను మెరుగు పరిచేందుకు ఇరు దేశాల క్రమంతప్పకుండా ఉమ్మడి విన్యాసాల ద్వారా స్థిరంగా అంతర్ కార్యాచరణను పెంపొందించాయి. దానిని మరొక స్థాయికి తీసుకు

య మిత్రులు

వెళ్లాలన్న ఆసక్తని ఇరు దేశాలూ ప్రదర్శిస్తూ రక్షణ ఉత్పత్తిరంగంలో ఉమ్మడి వెంచర్లను ముందుకు తీసుకువెళ్లాలని నిర్ణయించుకున్నాయి. ద్వైపాక్షిక సమావేశానంతరం మీడియాతో మాట్లాడుతూ, భారత దేశంలో రక్షణ తయారీలో సహ– ఉత్పత్తి, సహ–అభివృద్ధికి అవకాశాలను సృష్టిస్తున్నామని, ఇది ఇరుదేశాలకూ లాభదాయకమని ప్రధాని మోదీ అన్నారు. ఇరుదేశాలకు చెందిన రక్షణ పరిశ్రమలను అనుసంధానం చేయాలని తాము అంగీకారానికి వచ్చామన్నారు.

మధ్యధరా సముద్రం, ఇండో–పసిఫిక్ ప్రాంతంలో భాగస్వామ్యాలను నిర్మించుకోవాలన్న నిబద్ధతను బలపరుస్తూ, భారత్ ప్రతిపాదిస్తున్న ఇండో–పసిఫిక్ ఓషన్ ఇనిషియేటివ్ (ఐపీఓఐ)లో చేరాలన్న గ్రీస్ నిర్ణయాన్ని మిత్సోతకిస్ ప్రకటించారు.

ఎర్రసముద్రంలో ఎడతెరిపి లేకుండా జరుగుతున్న దాడుల నేపథ్యంలో ఇరు దేశాలకూ వాణిజ్య నౌకలు సురక్షితంగా, భద్రంగా ప్రయాణించగలగడం ప్రధాన సవాలుగా మారింది. కనుక, సముద్రయాన అనుసంధానతను పెంపొందించుకోవలసిన అవసరంతో పాటు, ఇండియా– మిడిల్ ఈస్ట్–యూరోప్ ఎకనమిక్ కారిడార్ (ఐఎంఇసీ) భాగస్వామ్యంతో సహా వైమానిక అనుసంధానత అవసరాన్ని నాయకులు నొక్కి చెప్పారు. సముద్ర యాన అనుసంధానత అన్నది ఐఎంఇసీ పరిధి కిందకి వస్తుంది. భారత్, గ్రీక్‌ల మధ్య వైమానిక అనుసంధానతను మెరుగుపరిచేందుకు ఇరు దేశాల మధ్య నేరుగా విమానసేవలను ప్రారంభించ వలసిందిగా ప్రైవేటురంగాన్ని నాయకులు ప్రోత్సహించారు.

'ఐరోపాకు వెళ్లేందుకు భారత్ నా దేశాన్ని మించిన ప్రవేశద్వారాన్ని కనుగొనలేదు, అలాగే గ్రీస్‌కు ఆసియాను చేరుకునేందుకు భారత్‌తో సన్నిహితమైన వ్యూహాత్మక సంబంధాలను కలిగి ఉండటాన్ని మించిన ప్రవేశద్వారం ఉండబోదు' అని భారత పర్యటనకు బయలుదేరే ముందు మిత్సోతకిస్ పేర్కొన్నారు.

ఐరోపాకు ప్రవేశద్వారం గ్రీస్. 2008లో గ్రీస్ ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొంటున్న సమయంలో చైనా వారికి సాయపడింది. చైనా ప్రభుత్వ షిప్పింగ్ కంపెనీ సీఓఎస్‌సీఓ పోర్ట్ పైరియస్ నిర్వహణ హక్కులను కొనుగోలు చేసింది. క్రమంగా ఆ రేవులో తన యాజమాన్య వాటాను 67శాతానికి పెంచుకుంది. పైరియస్‌లో తన కార్యనిర్వహణ ఆధారంగా, చైనా తన జాడలను ఐరోపాకు విస్తరించింది. కాగా, భారతీయ ప్రైవేటు కంపెనీలు రేవుల నిర్మాణంలో గ్రీకు భాగస్వాములతో చురుకుగా పని చేస్తున్నాయి. ఈ ఉమ్మడి వెంచర్లు ఈ ప్రాంతంలో చైనా చొచ్చుకు పోవడాన్ని నిలవరించగలవు.

బలమైన జీ2జీ భాగస్వామ్యాలతో పాటుగా, ఇరు దేశాలూ బీ2బీ కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నాయి. ఈ పర్యటనలో చెప్పుకోదగిన ఫలితం, ప్రైవేటు రంగంతో పలు ఎంఓయూలు, ఒప్పందాలు ఖరారు కావడం. ఇందులో రెయిజినా డైలాగ్‌కు, డెల్ఫి ఫోరంకు మధ్య; యూరోబ్యాంకు, ఎన్‌సీఐ మధ్య; భద్రతా అంశాలపై ద్వైపాక్షిక చర్చలు, ఎంటర్‌ప్రైజ్ గ్రీస్ –సీఐఐ; ఎంటర్‌ప్రైజ్ గ్రీస్, ఫిక్కీ, ఏథెన్స్

ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీల మధ్య ఎంఓయూలు చేసుకున్నారు.

ఇజ్రాయెల్–హమాస్ ఘర్షణ నిలువరించ లేనప్పటికీ, గతవారం ఐఎంఇసీకి సంబంధించి తన భాగస్వామ్యాన్ని యుఏఈ గతవారం దృఢ పరిచింది. ముఖ్యంగా, ఆరోగ్యవంతమైన లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడంలో తన నిబద్ధతను చూపింది. ఐఎంఇసి సాకరమయ్యే ప్రాజెక్టుకాదని, కలలు కల్లలు అవుతాయనే నకారాత్మక శక్తులకు ఆగ్రహం కలిగించేలా ద్వైపాక్షిక చర్చలు, రెయిజినా డైలాగ్ ఉపన్యాసాలలో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. ఐఎంఇసీ పట్ల విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ, 'శాంతి ప్రాజెక్టు' పట్ల భారత్, గ్రీస్ పట్టుదలతో ఉండాలని మిత్సోతకిస్ వ్యాఖ్యానించారు.

సముద్ర దొంగలు, దేశ సైన్యాలతో పీడనకు గురవుతున్న ప్రాంతాల గుండా వెళ్లవలసిన వాణిజ్య నౌకలకు ప్రత్యామ్నాయ, ఆచరణీయ అనుసంధాన తను ఐఎంఇసీ కారిడార్ కల్పిస్తుంది. ఇరుకైన జలసంధులు, భద్రతలేని ప్రాంతాలతో నిండిన సముద్ర మార్గం నుంచి ఐఎంఇసీ ఉపమార్గంగా ఉంటుంది. ఇది భూసరిహద్దుల గుండా వెళ్లే సురక్షిత భౌగోళిక రవాణా నెట్‌వర్క్ ద్వారా వాణిజ్య రవాణా దారి మార్చేందుకు ఆచరణీయ ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది. తీవ్రంగా దెబ్బతిన్న యుఎస్–ఇరాన్ సంబంధాలు మధ్యప్రాచ్యంలో ఇప్పటికే ఉన్న భద్రతా సవాళ్లను మరింత సంక్లిష్టం చేసి, విశ్వసనీయ అనుసంధానత అవసరాన్ని పెంచాయి.

ఇయుతో ఎఫ్‌టిఏ (స్వేచ్ఛా వాణిజ్య) చర్చల పురోగామ దిశలో ఉన్నందున, ప్రపంచంలోనే అతిపెద్ద వాణిజ్య నౌకాదళాన్ని నియంత్రించే గ్రీసుతో వ్యూహాత్మక భాగస్వామ్యం భారతదేశ ఆర్థిక ఆకాంక్షలకు భారీ ప్రోత్సాహం లభిస్తుంది. అలాగే, గణనీయమైన చమురు, సహజవాయువుల గణనీయ నిల్వలు కలిగిన గ్రీస్, భారతదేశ ఇంధన భద్రతలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది.

ఉక్రెన్ యుద్ధం, పశ్చిమ ఆసియా సంఘర్షణ వంటి అంతర్జాతీయ సవాళ్ల గురించి ప్రత్యక్షంగా ప్రస్తావించకుండా, 'వివాదాలను, ఉద్రిక్తతలను చర్చలు, దౌత్యం ద్వారా పరిష్కరించుకోవాలని అన్ని దేశాలు విశ్వసిస్తున్నాయ'న్నారు.

భారత్‌ను ఏకాభిప్రాయ నిర్మాత, గ్లోబల్ సౌత్‌లో ప్రముఖ ప్రజాస్వామ్యంగా ప్రస్తావిస్తూ, మిత్సోతకిస్ భారత్ ప్రజాస్వామిక వ్యవస్థను ప్రశంసించారు. ప్రజాస్వామిక ధర్మాలను పరిరక్షించడం, నిబంధనల ఆధారిత వ్యవస్థకు కట్టుబడి ఉంటున్న భారత్ అంతర్జాతీయ వేదికలపై విలువను కలిగిన గొంతుకగా, ఒక శక్తిగా ఉద్భవిస్తోందన్నారు. భౌగోళిక రాజకీయ అస్థిరతలు, పెరుగుతున్న ప్రపంచ సవాళ్ల మధ్య భారత్ వంటి విశ్వసనీయ భాగస్వామ్యం కోసం దేశాలు చూస్తున్నాయి.

నాగరికతా పరమైన లంకెలు, సమకాలీన వ్యూహాత్మక కలయికల కోసం నాయకులు తమ భాగస్వామ్యాన్ని తీవ్రతరం చేసేందుకు వేదికను ఏర్పాటు చేశారు. భారీ భౌగోళిక రాజకీయ సంస్థితులు, అస్థిరతల నడుమ ఒక బలమైన పునాదిగా వ్యవహరించేందుకు ఒక స్థిరమైన భాగస్వామ్యాన్ని ఖరారు చేసుకోవాలని ఆకాంక్ష అత్యవసరాన్ని తక్కువకాలపు ఉన్నతస్థాయి పరస్పర పర్యటనలు పట్టి చూపుతాయి. పరస్పర లాభదాయకమైన వ్యూహాత్మక భాగస్వామ్యం అపారమైన సంభావ్యతకు హామీ ఇస్తోంది, నాయకులు ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి. ★

చిన్నారుల భ

చిన్నారులను ప్రాణాంతక జబ్బుల నుంచి కాపాడి వారిని ఆరోగ్యవంతులయిన పౌరులుగా తీర్చిదిద్దటంలో టీకాలు నిర్వహించే పాత్ర విశేషమైనది. అందుకే ప్రభుత్వం ఏడాదిలో ఒకరోజును జాతీయ టీకా దినోత్సవంగా ప్రకటించి ప్రజలను జాగృత పరుస్తోంది. భారతీయ ఆరోగ్య కేలండర్‌లో దానికి విశేష స్థానం కల్పిస్తోంది. మార్చి 16 జాతీయ టీకా దినోత్సవం సందర్భంగా దీని పూర్వాపరాలపై కథనం..

దేశంలో పోలియో మహమ్మారిని తరిమి కొట్టాలనే ప్రధాన ఉద్దేశంతో 1995లో జాతీయ టీకా దినోత్సవాన్ని ప్రకటించారు. 2011లో పోలియో చివరి కేసు నమోదయ్యింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2014లోభారత్‌ను పోలియో రహిత దేశంగా ప్రకటించింది. ప్రస్తుతం మశూచికం లేదా తట్టు (మీజిల్స్) రుబెల్లా నిర్మూలన దిశగా అడుగులు వేస్తోంది.

శిశువు తల్లి గర్భంలో ఉన్నప్పటి వ్యాక్సినేషన్లు ఇస్తారు. పిల్లలకు స్వతహాగా రోగ నిరోధక శక్తి ఉండదు. తల్లే వారికి కావలసిన రోగ నిరోధక శక్తిని తన శరీరం నుంచి అందిస్తుంది. పుట్టగానే పోలియో వ్యాక్సిన్, బీసీజీలు ఇస్తారు. ఇవి కాకుండా 0-10 సంవత్సరాల దాకా వారాలు, నెలలు, సంవత్సరాల వారీగా ఎంఎంఆర్ తదితర వ్యాక్సిన్లను ఇస్తారు. పదేళ్లకు టైఫాయిడ్, కలరాలకు వ్యాక్సిన్లు ఇస్తారు.

జాతీయ టీకా కార్యక్రమ ప్రణాళిక (నేషనల్ ఇమ్యూనైజేషన్ షెడ్యూల్) ప్రకారం, పిల్లలకు పుట్టినప్పటి నుంచి టీకా ఇవ్వడం వల్ల డిఫ్తీరియా, పెర్ట్యూసిస్, టెటనస్, పోలియో, మీజిల్స్, బీసీజీ, టీబీ,హెపిటైటిస్-బి, హిమోఫిలస్ ఇన్‌ఫ్లూయెంజా టైప్ బి, డయేరియా, మంప్స్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షించవచ్చు. ముఖ్యంగా 12 వాక్సినేషన్లు అత్యంత కీలకం. చికెన్‌పాక్స్, డిఫ్తీరియా, టెటనస్, పెర్ట్యూసిస్ వ్యాక్సీన్, హెపటైటిస్ ఎ, హెపటైటిస్ బి వ్యాక్సీన్, ఇన్‌ఫ్లూయెంజా టీకా, హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సీన్, జపనీస్ ఎన్సెఫలిటిస్ (బ్రెయిన్ ఫీవర్) టీకా, మీజిల్స్, మంప్స్ వ్యాక్సీన్, మెనింగోకోకల్ వ్యాక్సిన్, , న్యూమోకోకల్ టీకాలను మరిచిపోకుండా ఇప్పించాలి.

బాక్టీరియాల వల్ల కలిగే డిఫ్తీరియా, పెర్ట్యూసిస్, టెటనస్‌ల నుంచి చిన్నారులను డీటీపీఏ వ్యాక్సీన్ రక్షిస్తుంది. పెర్ట్యూసిస్ శ్వాసకోశ వ్యవస్థకు చెందిన ఇన్ఫెక్షన్. ఆరు నెలలలోపు పిల్లలకు ఇది ఎక్కువగా వస్తుంది. ఊపిరి తిప్పుకోలేనంతగా విపరీతంగా దగ్గు వస్తుంది. దీనివల్ల చిన్నారులు తాగలేరు, తినలేరు. తీవ్రమైన దగ్గు వారాల తరబడి బాధిస్తుంది. ఇది కొన్ని సందర్భాలలో బిడ్డ ప్రాణం మీదకు కూడా తెస్తుంది.

డాక్టర్ పార్థసారథి చిరువోలు
సీనియర్ జర్నలిస్ట్

బోర్డెటెల్లా పెర్ట్యూసిస్ అనే బాక్టీరియా వల్ల ఇది వస్తుంది. పైగా ఇది అంటువ్యాధి. దగ్గు, తుమ్ముల ద్వారా ఒక చిన్నారి నుంచి ఇంకో చిన్నారికి సోకే అవకాశం ఉంటుంది. దీన్ని నిరోధించడానికి పెర్ట్యూసిస్ వ్యాక్సిన్ బాగా పనిచేస్తుంది.

టెటనస్ విష పదార్థాలు ఉత్పత్తిచేసే బాక్టీరియా వల్ల వస్తుంది. నరాల వ్యవస్థ ముఖ్యంగా దవడ, మెడ కండరాల వ్యవస్థను దెబ్బతీస్తుంది. టెటనస్ ఇన్ఫెక్షన్ వల్ల ఊపిరి తీసుకోలేక ఇబ్బంది పడతారు. ఫలితంగా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. హెపటైటిస్-బి ఆందోళనకరమైంది. ఇది కాలేయానికి వచ్చే ఇన్ఫెక్షన్. దీనివల్ల లివర్ సిరోసిస్, కాలేయం క్యాన్సర్ తలెత్తే ప్రమాదం ఉంది. టీకాతో వీటిని నిరోధించవచ్చు.

మెనింగోకోకల్ బాక్టీరియా శరీరంలోని ఏ భాగం లోనైనా అంటే చర్మం, జీర్ణ కోశం (గాస్ట్రోఇంటస్టైనల్ ట్రాక్), శ్వాసకోశ వ్యవస్థ ఇలా ఎక్కడైనా ఇన్ఫెక్షన్‌కు కారణమవుతుంది. మెదడు, వెన్నెముక మీద ఇది ప్రభావం చూపుతుంది. దీనివల్ల కొందరు దీర్ఘకాలికంగా వినికిడి లోపంతో, మెదడు, నరాల సమస్యలతో బాధపడతారు. అవయవలోపం ఏర్పడే (కాళ్లు, చేతులు పడిపోవడం లాంటి) ప్రమాదం కూడా ఉంది. ఈ సమస్య రావడానికి బాక్టీరియా, వైరస్ రెండూ ప్రధాన కారణాలు. ముఖ్యంగా మెనింగోకోకల్ శరీర రోగనిరోధకశక్తిని దెబ్బతీస్తుంది. ఈ వైరస్ నుంచి మెనింగోకోకల్ వ్యాక్సీన్ చిన్నారులను రక్షిస్తుంది.

ఏది ఎప్పుడు ఇస్తారు?

- చికిన్ పాక్స్ టీకా రెండు డోసులు ఇస్తారు. మొదటి డోసు 12-15 నెలల మధ్యలో, రెండో డోసు 4-6 సంవత్సరాల వయసులో ఇస్తారు.
- డిఫ్తీరియా, టెటనస్, పెర్ట్యూసిస్, డీటీఏపీలకు ఐదు డోసుల డీటీఏపీ టీకా అందిస్తారు. మొదటి డోసు రెండు నెలలకు, రెండో డోసు నాలుగు నెలలప్పుడు ఇస్తారు. తర్వాత ఆరు నెలల వయసులో ఒకటి, 15-18 నెలలున్నప్పుడు ఇంకోకొకటి, 4-6 ఏళ్ల వయసులో ఐదో డోసు ఇస్తారు.
- పెంటావ్యాక్సిన్ కంబైన్డ్ వాక్సీన్. ఇది పిల్లలను డిఫ్తీరియా, టిటనస్, పెర్ట్యూసిస్, హెమోఫిలిస్ ఇన్‌ఫ్లూయెంజా టైప్ బి ఇన్ఫెక్షన్, హెపిటైటిస్ బి అనే ఐదు జబ్బుల నుంచి రక్షిస్తుంది. ఇది ఇంట్రామస్కులర్ వ్యాక్సిన్. 6, 10, 14 వారాల వయసు తేడాతో డోసులు ఇస్తారు.
- 'రోటా వైరస్ డయేరియా' నుంచి రోటావైరస్ వ్యాక్సిన్ రక్షణ ఇస్తుంది. దీనిని 6, 10, 14 వారాల్లో వయసుకు అనుగుణంగా ఇస్తారు.
- 'న్యుమోకోకల్ కంజుగేటివ్ వ్యాక్సిన్' న్యుమోనియాను నివారిస్తుంది. 6, 14 వారాల వయసప్పుడు ప్రైమరీ డోసులు ఇస్తారు. 9-12 వయసప్పుడు బూస్టర్ డోస్ ఇస్తారు.
- హెమోఫిలిస్ ఇన్‌ఫ్లూయెంజా టైప్ బి (హిబ్) రాకుండా వ్యాక్సిన్ బ్రాండును బట్టి మూడు లేదా నాలుగు డోసులు ఇస్తారు. మొదటి డోసు రెండు నెలలప్పుడు, రెండో డోసు నాలుగు నెలలప్పుడు, మూడో డోసు (అవసరమైతే) ఆరు నెలల వయసప్పుడు ఇస్తారు. నాల్గో, చివర డోసు 12-15 నెలల వయసు మధ్యలో ఇస్తారు.
- హెపటైటిస్ -ఎకి రెండు డోసుల హెపటైటిస్-ఎ టీకా ఇస్తారు. మొదటి డోసు ఒక ఏడాది వయసున్న ప్పుడు, రెండో డోసు 6-18 నెలల వయసు మధ్యలో ఇస్తారు.

వీతకు చిరునామా టీకా...

* హెపటైటిస్ బి వ్యాక్సిన్ బ్రాండ్‌ని బట్టి మూడు లేదా నాలుగు డోసులు ఇస్తారు. మొదటి డోసు బిడ్డ పుట్టినప్పుడు, రెండో డోసును 1-2 నెలల మధ్యలో ఇస్తారు. మూడవ డోసును నాలుగు నెలలున్నప్పుడు (అవసరమైతే) ఇస్తారు. చివరి డోసు 6-18 నెలల వయసు మధ్యలో ఇస్తారు.
* ఇన్‌ఫ్లూయెంజా (ఫ్లూ) వ్యాక్సినేషన్ ఆరు నెలల చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అవసరం. తొమ్మిదేళ్లకన్నా తక్కువ ఉన్న కొద్దిమంది పిల్లలకు రెండు డోసులు ఇవ్వాల్సి ఉంటుంది. పిల్లల డాక్టర్ సలహా మీద రెండో డోసు మీ చిన్నారికి అవసరమో లేదో తెలుసుకుని వేయించుకోవాలి.
* మీజిల్స్, మంప్స్, రుబెల్లాకు (ఎంఎంఆర్) రెండు డోసుల ఎంఎంఆర్ వ్యాక్సిన్ తీసుకోవాల్సి ఉంటుంది. మొదటి డోసు 12-15 నెలల మధ్యలో ఇస్తారు. రెండవ డోసు 4-6 సంవత్సరాల మధ్యలో ఇస్తారు.
* మెనింగోకోకల్ వ్యాక్సిన్‌ని కొన్ని ఆరోగ్య పరిస్థితులను బట్టి ఇస్తారు. ఒకటి లేదా అవసరాన్ని బట్టి రెండు మెనింగోకోకల్ డోసులు ఇస్తారు.
* న్యూమోకోకల్‌కు నాలుగు డోసుల ప్రివనార్ (పిసివి13) అవసరం అవుతుంది. మొదటి డోసు రెండు మాసాలున్నప్పుడు ఇస్తారు. రెండవ డోసు నాలుగు నెలలున్నపుడు ఇస్తారు. మూడవ డోసు ఆరు మాసాల వయసులో, నాల్గవ డోసు 12-15 నెలల మధ్యలో ఇస్తారు.
* పోలియోకి చిన్నారులకు నాలుగు డోసుల పోలియో వ్యాక్సినేషన్ (ఐపీవీ) ఇస్తారు. మొదటి డోసు రెండు మాసాలకు, రెండవ డోసు నాలుగు మాసాలకు, మూడవ డోసు 6-18 మాసాల మధ్యలో, నాల్గవ డోసు 4-6 సంవత్సరాల మధ్యలో ఇస్తారు.
* రోటావైరస్ (ఆర్‌వీ)ని నిరోధించేందుకు బ్రాండును బట్టి చిన్నారులకు రెండు లేదా మూడు డోసుల రోటావైరస్ వ్యాక్సినేషన్ చేయాలి. ఇది డయేరియా వైరస్. మొదటి డోసు రెండు నెలలప్పుడు, రెండవ డోసు నాలుగు నెలల వయసులో, మూడవది (అవసరమైతే) ఆరు నెలలప్పుడు ఇస్తారు.

జపనీస్ ఎన్సెఫలిటిస్ వల్ల బ్రెయిన్ ఫీవర్ వస్తుంది. దీన్ని నిరోధించడానికి 9-12 నెలల వయసులో వ్యాక్సిన్ ఒక డోసు, 16-24 నెలల వయసులో రెండవ డోసు ఇస్తారు.

టూకీగా..

మనదేశంలో 1978లో ఎక్స్‌పాండెడ్ ప్రోగ్రామ్ ఆఫ్ ఇమ్యూనైజేషన్ (ఈపీఐ)గా ప్రారంభమైంది. 1989-90 నాటికి యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ కార్యక్రమంగా దశల వారీగా దేశమంతా చేపట్టారు.

ఈ వ్యాక్సిన్లను ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా ఇస్తారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గ్రామీణ ఆరోగ్య నర్సులు, హెల్త్ వర్కర్లు వ్యాక్సినేషన్ చేస్తారు. పట్టణ ప్రాంతాలలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా ఇస్తారు. ప్రైవేటు ఆసుపత్రులలో కూడా ఇమ్యూనైజేషన్ వ్యాక్సినేషన్లు అందుబాటులో ఉంటాయి. కానీ వాటికి డబ్బులు చెల్లించవలసి ఉంటుంది. ప్రభుత్వ ఆమోదం పొందిన తయారీదారుల నుంచే ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు వాక్సీన్లను తీసుకుంటాయి.

ఇతర వైద్యవిధానాల మాదిరిగానే, ఏ టీకా కూడా నూరుశాతం సురక్షితమైనది, సమర్థవంత మైనది కాదు. అంటే అవి ప్రమాదరకమైనవని చెప్పటం కాదు. దేశంలో దొరికే వ్యాక్సిన్లన్నింటికీ డ్రగ్ కంట్రోల్ జనరల్ ఆఫ్ ఇండియా లైసెన్స్ ఉంటుంది. కాబట్టి ఇవి సురక్షితమైనవి. కాకపోతే వ్యక్తి శరీర తత్వంపైన ఆధారం పడి వాటి ప్రభావం ఉంటుంది. చిన్న పాటి దుష్ప్రభావాలను ఎదుర్కోక తప్పదు.

వ్యాక్సిన్లను వినియోగించటానికి ముందు రకరకాల క్రినికల్ ట్రయల్స్ నిర్వహిస్తారు. అవి రోగనిరోధకశక్తిని ఎదుర్కోవటంలో ఏ మేరకు సహాయకారిగా ఉంటాయో పరిశీలిస్తారు. మూడు దశల పరీక్షల అనంతరం పబ్లిక్ హెల్త్ సెక్టీ అథారిటీ ఆమోదం కోసం పంపుతారు. మానవుల మీద ప్రయోగించి ఫలితాలను పరిశీలించిన అనంతరం వ్యాక్సిన్ తయారీకి మ్యాన్యుఫ్యాక్చరింగ్ ప్రోటాకాల్స్ ప్రారంభిస్తారు.

ముందున్న సవాళ్లు

మలేరియా, డెంగ్యూలతో ప్రపంచ వ్యాప్తంగా చనిపోతున్నవారు ఎక్కువగా ఉంటున్నారు. జనవరి 22న మలేరియా వ్యాక్సిన్ ఆర్టీఎస్ 5ను ప్రయోగాత్మకంగా పైలట్ ప్రాజెక్టుగా ఆఫ్రికాలోని కామెరూన్‌లో ప్రారంభించారు. తర్వాత కొన్ని ఇతర దేశాలు అనుసరించాయి. 20 లక్షల మంది చిన్నారులకు వ్యాక్సిన్లు అందించారు. దీని ద్వారా చిన్నారుల మరణాలు 13శాతం తగ్గుముఖం పట్టాయి. తాజాగా ఆర్21 అనే మరో వ్యాక్సిన్ అందచేసేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ అనుమతి ఇచ్చింది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ డెంగ్యూని గ్రేడ్ 3 ఎమర్జెన్సీగా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా 4 బిలియన్ల మందికి డెంగ్యూ వైరస్ ముప్పు పొంచి ఉందని అంచనా వేశారు. గత ఏడాది 80 దేశాల్లో 50 లక్షల కేసులు నమోద య్యాయి. ఐదు వేల మంది ప్రాణాలు కోల్పోయారు. వర్యావరణ మార్పులు, ఎల్ నినో ప్రభావం వల్ల దోమల వ్యాప్తి పెరుగుతోంది. ఫలితంగా డెంగ్యూతో పాటు జికా, చికెన్ గున్యా, ఎల్లో ఫీవర్ లాంటి వ్యాధులు సంక్రమిస్తున్నాయి.

నిరంతరం వ్యాక్సిన్లను అందుబాటులోకి తెచ్చి సుస్థిరతను కొనసాగించాలంటే ప్రభుత్వాలు, అంతర్జాతీయ, ప్రాంతీయ ఏజెన్సీలు, పౌర సమాజం, వ్యాక్సిన్ తయారీదారులు, ఇతరులు తమ వంతు పాత్రను పోషించాలి. అప్పుడే సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ సాధ్యపడుతుంది. ★

వాస్తవాలు గమనిస్తున్న

వచ్చేస్తున్నాయి... 2024 సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. కౌంట్ డౌన్ మొదలైంది. ఎన్నికలు అనగానే, కులాలు, మతాలు, ప్రాంతాల వారీగా, ఓటింగ్ సరళి చర్చకు వస్తుంది. ఎవరి ఓటు ఎవరికి అనే చర్చ మొదలవుతుంది. ముఖ్యంగా, ముస్లిం మైనారిటీ ఓటు ఎవరికి అన్న ప్రశ్న చుట్టూ రాజకీయ వర్గాల్లో ఆసక్తి పెరుగుతోంది. మీడియాలో చర్చ జరుగుతోంది. విభిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతాయి. విశ్లేషణలు వినిపిస్తాయి. ఇప్పుడు అదే జరుగుతోంది. చివరకు, తెలుగు రాష్ట్రాలలో జరుగుతున్న పొత్తుల రచ్చలోనూ ముస్లిం ఓటు చర్చకు వస్తోంది.

నిజమే, ఒకప్పుడు అయితే, ముస్లిం ఓటులో బీజేపీ వాటా, ఉంటే నామ మాత్రంగా, కాదంటే, అసలే ఉండేది కాదు. ఇందుకు, చరిత్రలో చాలానే కారణాలు కనిపిస్తాయి. ఇప్పటికీ, కొందరు మీడియా మేధావులు, అవే వాదనలు చేస్తున్నారనుకోండి అది వేరే విషయం.

అయితే, బీజేపీని ముస్లింలు అంతగా ఆదరించకపోవడానికి, ఇతర కారణాలు ఎన్నున్నా, ప్రధాన కారణం మాత్రం, కుహన లౌకికవాద పార్టీలు, ఆ ముసుగులో సాగించిన, ఓటు బ్యాంకు రాజకీయ కుట్రలు, కుతంత్రాలు. సృష్టించిన అపోహలు, అభద్రతా భావం. ఒక విధమైన భయం. అవును. కాంగ్రెస్, కమ్యూనిస్టు ఇతర కుహన లౌకికవాదులు, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ముస్లిం సమాజంలో సృష్టించిన, బీజేపీ భయం, (ఫోబియా) ముస్లిం సమాజానికీ, బీజేపీకీ మధ్య ఎత్తు గోడలు కట్టింది. అయితే, గత పదేళ్లలో వివక్షకు ఆస్కారం లేని విధంగా, 'సబ్-కా-సాత్, సబ్-కా-వికాస్' పథంలో సాగుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలన చూసిన, ముస్లిం సమాజంలో క్రమ క్రమంగా మార్పు చోటుచేసుకుంటోంది. ఫలితంగా కాంగీ, కమ్మీ, ప్రాంతీయ, కుటుంబ పార్టీలు కట్టిన అడ్డు గోడలు కూలిపోతున్నాయి. కుహన లౌకికవాదుల కుయుక్తులను, కుటిల రాజకీ యాలను ముస్లిం ప్రజానీకం గుర్తిస్తోంది. ముస్లిం సమాజం బీజేపీకి దగ్గరవుతోంది. ప్రధానంగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, 'సబ్ కా సాత్ సబ్ కా వికాస్' నినాదం, ఆ నినాదాన్ని ప్రామాణికంగా తీసుకుని, కేంద్ర ప్రభుత్వం, బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు, కుల మతాలకు అతీతంగా లబ్ధిదారులలో విశ్వాసాన్ని పెంచుతోంది. ముఖ్యంగా ముస్లిం సమాజం ఆలోచనల్లో మార్పునకు సబ్ కా సాత్.. సబ్ కా వికాస్.. మూలమంత్రంగా మారింది.

రేపటి ఎన్నికల్లో ..

ఈ నేపథ్యంలో 2024 ఎన్నికల్లో ముస్లిం ఓటర్లు ఎటు ఓటు చేస్తారు? అనే ప్రశ్న సహజంగానే ఆసక్తిని రేకెత్తిస్తోంది. కాంగ్రెస్ సారథ్యంలో ఏర్పడిన విపక్ష ఇండీ కూటమిలోని ఏ రెండు పార్టీల మధ్య ఏ ఒక్క విషయంలోనూ ఏకాభిప్రాయం లేదు. అయినా, చేతులు కలిపారు. సరే, ముహూర్తానికి ముందే ఒకటొకటిగా మూడు ముళ్లు పుటుక్కుమంటున్నాయి అనుకోండి, అది వేరే విషయం. అదలా ఉంచితే, అసలు కలవాలనే ఆలోచనకు మూలం మాత్రం, లౌకికవాదం ముసుగేసుకున్న అధికార దాహం, ఓటు బ్యాంకు రాజకీయాలు. దశాబ్దాలుగా కుహన లౌకికవాద రాజకీయ పార్టీలు, బీజేపీని బూచిగా చూపించి ముస్లిం మైనారిటీలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకున్నాయి. అలాగే, మెజారిటీ మతస్తులలోనూ లేని పోనీ అపోహలు సృష్టించి, పబ్బం గడుపుకుంటూ వచ్చారు. గడచిన పదేళ్ల మోదీ పాలనలో ముస్లిం సమాజం నిజాలను తెలుసుకుంది. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం, సబ్ కాసాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రవాస్ నినాదాన్ని, సంకల్పంగా చేసుకుని తీసుకుంటున్న నిర్ణయాలు, ముస్లిం ఓటర్లలో కుహనా లౌకికవాదులు సృష్టించిన బీజేపీ భయం స్థానంలో విశ్వాసాన్ని నింపుతోంది.

ముస్లిం సమాజంలో సామాజిక న్యాయం

అంతేకాదు, నరేంద్ర మోదీ ప్రభుత్వం ముస్లిం సమాజంలో సామాజిక న్యాయం పై దృష్టిని కేంద్రీకరించింది. ముస్లిం సమాజంలోని మరింత వెనుకబడిన పస్మందా తెగ ముస్లింల సమస్యలను బీజేపీ పదేపదే ప్రస్తావించడమే కాకుండా, పరిష్కారాలను కూడా చూపుతోంది. గత సంవత్సరం హైదరాబాద్‌లో జరిగిన బీజేపీ జాతీయకార్యవర్గ సమావేశాల్లో నరేంద్ర మోదీ, ముస్లిం సమాజంలో వెనకబడిన వర్గాల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, పార్టీ నాయకులూ, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మరోవంక ముస్లిం సమాజంలో ఉన్న సామాజిక, ఆర్థిక అంతరాలను ముస్లిం సమాజం వెనకబడిన వర్గాలు గుర్తించాయి. దీంతో, ఉన్నత తెగలకు చెందిన ముస్లిం నాయకత్వం తమకు చేస్తున్న అన్యాయాన్ని కొంచెం ఆలస్యంగానే అయినా వెనుకబడిన ముస్లిం సమాజం ప్రజలు గుర్తిస్తున్నారు. కేవలం 20శాతం ఉన్న ఉన్నత వర్గాలకు చెందిన ముస్లిం నాయకత్వం 80శాతం పైగా ఉన్న వెనకబడిన తెగలపై చెలాయిస్తున్న రాజకీయ ఆధిపత్యాన్ని ప్రశ్నిస్తున్నారు. ప్రశ్నించడమే కాదు, ముస్లింలు అందరినీ ఒకే గాటన కట్టి, లౌకికవాదం ముసుగులో ముస్లిం నాయకత్వం సాగిస్తున్న ఓటుబ్యాంకు రాజకీయాల నుంచి విముక్తి కోరుకుంటున్నారు. ముస్లిం సమాజంలో, ముఖ్యంగా ముస్లిం రాజకీయాల్లో తమకు జరుగుతున్న అన్యాయానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. అందుకే ఇప్పుడు ముందెన్నడూ లేని విధంగా ముస్లిం రాజకీయాల్లో మార్పు కనిపిస్తోంది. ముస్లిం సమాజం ప్రజాస్వామ్యయుతమైన, సమ్మిళిత రాజకీయాల వైపు మొగ్గుచూపుతోంది.

ఈ నేపథ్యంలో మెజారిటీ ముస్లిం సమాజంలో విశ్వాసం పెంచేందుకు, బీజేపీ ముందడుగు వేసింది. ముస్లిం సమాజానికి దగ్గరయ్యేందుకు, ముఖ్యంగా వెనుకబడిన ముస్లింలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించే దిశగా, బీజేపీ నాయకత్వం సంసిద్ధత వ్యక్తపరుస్తోంది. అంతేకాదు, బీజేపీ ముందడుగుతో పేదరికంలో మగ్గుతున్న ముస్లిం తెగల ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం కోరుకుంటు న్నారు.

రాజనాల బాలకృష్ణ
సీనియర్ జర్నలిస్ట్

ముస్లిం మైనార్టీలు

అంతేకాదు, సమస్యల పరిష్కారం కోసం కుహన లౌకికవాదులను, మతాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయ వ్యాపారం సాగిస్తున్న ఒవైసీలను నమ్ముకుని మోస పోయిన పేద ముస్లింలు ఇప్పుడు బీజేపీ వైపు తెగులు సోకని మతాతీత అభ్యుదయవాదులు ట్రిపుల్ తలాక్ రద్దు నిర్ణయాన్ని స్వాగతించారు. ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ముస్లిం మహిళలలోనే కాదు, ముస్లిం సమాజంలోనే కొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టింది.

కొత్త ఆలోచనలకు బీజం నాటింది. కుహన లౌకికవాద పార్టీలు, ముస్లిం సమాజంలో పెంచి పోషించుకుంటూ వచ్చిన బీజేపీ వ్యతిరేకత, నిజంకాదనే నిజాన్ని, ముస్లిం సమాజం గుర్తించింది. అందుకే, ట్రిపుల్ తలాక్ రద్దు నుంచి ముస్లిం సమాజం దృక్పథంలో మార్పు మొదలైంది. ఇప్పుడు ముస్లిం సమాజం బీజేపీని కొత్త కోణంలో చూస్తోంది. అవును, ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు జరిగిన మధ్య ప్రదేశ్, రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో ఈ ప్రభావం కొంతమేర కనిపించింది. కాగా, మరో రెండు మాసాల్లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ఈ ప్రభావం మరింత స్పష్టమవుతుందని, పరిశీలకులు భావిస్తున్నారు.

ఇస్లామిస్టుల మాటలు నమ్మిన ముస్లిం సమాజం, ఇప్పుడు తమ అనుభవంలోకి వచ్చిన వాస్తవాలను గుర్తించి, నిజాలను చూస్తోంది. 'సీయింగ్ ఈజ్ బిలీవింగ్' అంటోంది. అవును, మోదీ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు విషయంలో ఎక్కడా వివక్ష చూపడం లేదు. కరోనా మహమ్మారి విపత్తు నుంచి పేదలను ఆదుకునేందుకు, ప్రారంభించిన గరీబ్ కల్యాణ్ యోజన ద్వారా, దేశ వ్యాప్తంగా ఇప్పటికీ, 81 కోట్లమంది ప్రయోజనం పొందుతున్నారు. ఇందులో, అన్ని మతాల వారు న్నారు. అన్ని కులాలు, అన్ని ప్రాంతాలవారు ఉన్నారు. ఒక్క గరీబ్ కల్యాణ్ యోజన విషయంలోనే కాదు, మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్దిదారులలో అన్ని మతాల వారున్నారు, అన్ని కులాల వారున్నారు. అన్ని ప్రాంతాల వారున్నారు. అందిరికీ సమానంగా ప్రయోజనాలు అందుతున్నాయి. నిజానికి కొన్ని కొన్ని సందర్భాలలో, ముస్లింలు తమ జనాభాకంటే ఎక్కువగా సంక్షేమ పథకాల ప్రయోజనం పొందు తున్నారు. ఉత్తర ప్రదేశ్ విషయాన్నే తీసు కుంటే, ఆ రాష్ట్ర జనాభాలో ముస్లింలు 19 శాతం మంది మాత్రమే ఉన్నారు. అయినా, ప్రధానమంత్రి ఆవాస యోజన, ఉజ్వల యోజన, ముద్రా యోజన లబ్దిదారులలో 24 నుంచి 30 శాతం మంది ముస్లిం



చూస్తున్నారు. భారతీయ జీవన స్రవంతిలో తమ మూలాలు వెతుక్కుంటున్నారు. జమ్మూ కశ్మీర్ మాజీ ముఖ్య మంత్రులు ఫరూఖ్ అబ్దుల్లా, గులాం నబీ ఆజాద్ వంటి అనేకమంది నాయకులు సైతం, తమ పూర్వీకులు హిందువులు, కశ్మీరీ బ్రాహ్మణులని ప్రకటించుకుంటున్నారు. అంటే, ముస్లిం సమాజం మేల్కొంటోంది. కుహనా లౌకికవాదులు ముసుగులు తొలిగిపోతున్నాయి.

తలాక్ ... తలాక్ ..తలాక్

అలాగే, ట్రిపుల్ తలాక్ రద్దు తర్వాత ముస్లిం మహిళలు బీజేపీ వైపు చూడడమే కాదు, బీజేపీని బహిరంగంగా సమర్థిస్తున్నారు. సొంతం చేసుకుంటు న్నారు. నిజానికి, చాలావరకు ఇస్లామిక్ దేశాలలో సైతం లేని తలాక్ దురాచారం నుంచి విముక్తి లభించినందుకు, ముస్లిం మహిళలే కాదు, 'ఎర్ర' మైనార్టీలున్నారు. ఒక్క ఉత్తర ప్రదేశ్‌లో మాత్రమే కాదు, చాలావరకు రాష్ట్రాలలో ముఖ్యంగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి ఉంది. బీజేపీ యేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో మాత్రం కేంద్ర ప్రభుత్వ పథకాలకు సొంత పేర్లు తగిలించుకుని, ప్రజలను మోసం చేస్తు న్నారు. అయితే, ముస్లిం మైనారిటీ ప్రజలే వాస్తవాలను గుర్తించి మోదీ మిత్రులుగా మారి, ప్రచారం చేస్తు న్నారు. విశ్వకర్మ యోజనలో 18 రకాల చేతివృత్తుల వారు ప్రయోజనం పొందుతున్నారు, అందులోనూ వెనుకబడిన ముస్లింలు లబ్దిదారులుగా ఉన్నారు. అందుకే రేపటి ఎన్నికల్లో ముస్లిం మైనారిటీల ఓటులో బీజేపీ వాటా గణనీయంగా పెరుగుతుందని రాజకీయ పండితులు పేర్కొంటున్నారు. అలాగే, 2024 సార్వత్రిక ఎన్నికలు కుహన లౌకికవాదుల ఓటు బ్యాంక్ రాజకీ యాలకు ముగింపు పలుకుతాయని అంటున్నారు. ★

మోదీ అంటే..

మరోవంక ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం, సంక్షేమం నిర్వచనాన్ని మార్చి వేసింది. సంక్షేమానికి కులం, మతం కాదు, ఆర్థిక స్థోమత (పేదరికం) మాత్రమే ప్రాతిపదిక అనే అర్థాన్ని ఇచ్చింది. సామాజిక అవసరాల విషయంలో వివక్షకు తావు లేని విధంగా, పథకాలను రూపొందించి అమలుచేస్తోంది.అంతే కాదు,మోదీ ప్రభుత్వం, ఆహారం, ఆవాసం, పారిశుధ్యం, వివిధ మానవ అవసరాలను తీర్చడం రాజకీయ బాధ్యతగా స్వీకరించింది. ప్రధానమంత్రి మోదీ సంక్షేమానికి నిర్వచనాన్ని మార్చివేస్తే, ముస్లిం సమాజం, మోదీ అంటే, మాస్టర్ (M) అఫ్ (O) డెవలపింగ్ (D) ఇండియా (I) అంటున్నారు.

ఇంతకాలం కుహనా లౌకికవాదులు, రాజకీయ

నేరగాడు అన్ని వ్యవస్థలను చేతులలోకి తీసుకుంటాడు. కరడుకట్టిన నేరగాడు వాటిని శాసించగలడు. ఇక సాక్షాత్తు అధికార పార్టీ, ప్రభుత్వం అండ ఉంటే వ్యవస్థలను ఆడించగలడు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అనే పశ్చిమ బెంగాల్ ప్రాంతీయ పార్టీకి మొదటికే మోసం వచ్చేటట్టు చేసిన ఘనుడు షేక్ షాజహాన్. భారతదేశ నేర వ్యవస్థలో కొత్త అధ్యాయాన్ని తెరిచాడు. ఇతడు చేసిన ఘోర నేరాల గురించి మహిళలు, కింది వర్గాలకు చెందిన వారిగా చెప్పుకునే మహిళలు కన్నీటి పర్యంతమవుతూ చెబుతున్నా షాజహాన్‌ను చట్టసభలో వెనకేసుకొచ్చిన తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ అతడి నేర చరిత్రలో భాగం పంచుకున్నారు. ఇదంతా ఇటీవలి పశ్చిమ బెంగాల్ ఘన చరిత్ర. ఏమైతేనేం! పశ్చిమ బెంగాల్ హైకోర్టు కళ్లెర్ర చేసిన తరువాత, 75 గంటలలో అరెస్టు చేయకపోతే సందేశ్‌ఖాలీ నుంచి పాలన ఆరంభిస్తానని రాష్ట్ర గవర్నర్ ఆనందబోస్ తుది హెచ్చరిక చేసిన తరువాత ఫిబ్రవరి 29న కరడుగట్టిన ఆ అధికారి పార్టీ స్పాన్సర్డ్ నేరగాడిని 24 పరగణాలు జిల్లాలోని మినాకా అనే చోట, ఒక ఇంటిలో సీఐడీ అరెస్టు చేసింది. వెంటనే పదిరోజుల పోలీసు కస్టడీకి ఇచ్చింది కోర్టు.

నేరగాడిని అరెస్ట్ చేశారట!

'షాజహాన్‌ని భవానీ భవన్ (బెంగాల్ పోలీసు ప్రధాన కార్యాలయం)కు తీసుకువచ్చాం. ప్రశ్నిస్తాం' అని పోలీసులు చెప్పారు. ఇతడి కేసులను విచారించాలంటే కొన్ని దశాబ్దాలు పడుతుందని స్పష్టంగా చెప్పవచ్చు. ఆ కేసుల పరంపరలో తాజా కేసు ఈ జనవరి 5 నాటిది. ఆ రోజునే రేషన్ సరుకుల అవకతవకల వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు షాజహాన్ ఇంటి మీద దాడి చేశారు. పదిమంది పాతిక మందీ కాదు. దాదాపు వేయి మంది వారి మీద దాడికి దిగారు. అక్షరాలా యుద్ధం ప్రకటించారు. అసలే ప్రభుత్వ అండ. పైగా మైనారిటీ కార్డు ఉంది. అధికార పార్టీలో పదవీ ఉంది. అందుకే ఇతడి అనుచరులు ఈడీ అధికారుల మీదే దాడికి తెగబడ్డారు. రక్తాలు కారేటట్టు కొట్టారు. అయితే షాజహాన్ మాత్రం వలాయనం చిత్తగించాడు. 55 రోజుల తరువాత ఇప్పుడు 'నాటకీయంగా' అరెస్టయ్యాడు. ఇతడి మీద విచారించవలసిన కేసులు– వేర్వేరు ఐపీసీ సెక్షన్‌లు భారీగానే ఉన్నాయి. వాటిలో అవతలి వారి మీద దాడి కేసులు 147. హత్యాయత్నం కేసులు 307. సీఏపీఎఫ్, ఈడీ అధికారుల మీద దాడులు చేసి, పారిపోయి, 55 రోజుల తరువాత అరెస్టయిన షాజహాన్ మీద మాకు ఎలాంటి సానుభూతి లేదు అని సాక్షాత్తు కలకత్తా హైకోర్టు నిజాయతీగా చెప్పేసింది. ఇదే కాదు, ఘనత వహించిన తమ క్లయింట్ మీద శ్రీకోర్టు వారు చేసిన వ్యాఖ్యలు షాజహాన్ తరఫున వకాల్తా తీసుకున్న న్యాయవాదులకు వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి. మరీ చిత్రం, అటు షాజహాన్‌కు ముందస్తు బెయిల్ కోసం లావాదేవీలు, ఇటు అరెస్టు ఏకకాలంలో జరిగాయి. సందేశ్‌ఖాలీ ప్రాంతానికి ముప్పయ్ కిలోమీటర్ల దూరంలో ఉండే మినాకాలో తన భజనపరులతో కలసి ఉన్నాడు. అరెస్టు చేయగానే కలకత్తాకు 65 కిలోమీటర్ల దూరంలోని బసీర్‌హాత్ కోర్టులో ప్రవేశపెట్టారు. అక్కడ ఆ రాత్రంతా లాకప్‌లో ఉంచి, మరునాడు న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టారు. ఇతడి అరెస్టు వార్త వినగానే సందేశ్‌ఖాలీ జనం హోలీ పండుగ వలె రంగులు చిమ్ముకుంటూ సంతోషం వ్యక్తం చేశారు.

తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రికీ, ఆ పార్టీ గణాలకీ చట్టాలూ, న్యాయాలూ అంటే ఆట్టే ఖాతరీ ఉండదు. కాబట్టి దేనికైనా తెగబడే అవకాశం ఉంది కాబట్టి పెద్ద ఎత్తున బలగాలను అన్నిచోట్ల మోహరించారు. కావాలనుకుంటే సీబీఐ, ఈడీ, రాష్ట్ర పోలీసులు షాజహాన్‌ని 24 గంటలలోనే అరెస్టు చేయగలరని హైకోర్టు వ్యాఖ్యానించిన 24 గంటలలోనే వారు నిజంగానే సత్తా చూపించారు.

'లాయర్ గారూ! ఈ మనిషి (షాజహాన్) మీద 43 కేసులు ఉన్నాయి. బాగా గుర్తు పెట్టుకోండి! వచ్చే పదేళ్ల పాటు ఈ మనిషి మీకు ఊపిరి సలపనంత పని కల్పిస్తాడు. ఇతడి మీద కేసులని వచ్చే పదేళ్ల పాటు మీరు వాదించుకోవచ్చు. ఇంకో నలుగురైదుగురు సహాయకులను నియమించుకోవాలేమో కూడా' అని కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టీఎస్ శివజ్ఞానం వ్యాఖ్యానించారు. పైగా ఆయన ఈ వ్యాఖ్యలు చేసిన సందర్భం ఏమిటంటే, 'షాజహాన్ కేసును వెంటనే పరిశీలించా'లని అతడి తరఫు న్యాయవాదులు 'సవినయంగా' మనవి చేసినప్పుడు. ఈ కేసు హియరింగ్‌కు అంత తొందరేమీ లేదు' అని న్యాయమూర్తి చెప్పారు. అదృష్టం ఏమిటంటే, అతడు మైనారిటీ కాబట్టి న్యాయమూర్తి ఇలా వ్యాఖ్యానించారని ఇంతవరకు ఏ ఉదారవాదీ నోరు పారేసుకోలేదు.

షాజహాన్ ఫోన్ కాల్స్ ఆధారంగా అతడిని అరెస్టు చేయగలిగామని పోలీసులు చెబుతున్నా, అదేమీ కాదు, అతడు పోలీసుల రక్షణలోనే ఇంతకాలం నిక్షేపంగా ఉన్నాడు అని బీజేపీ నాయకులు ఆరోపిస్తున్నారు. షాజహాన్‌కి మరొక బిరుదు కూడా ఉంది. అదే బేతాజ్ బాద్షా. జిల్లా పరిషత్‌లో ఇతడికి

ఓ పదవి ఉంది. అధికార పార్టీలో ఉంటూ మంత్రులను అంటకాగడం, బడుగు వర్గాల ఆడవారిని తన పార్టీ కార్యాలయానికి లాక్కొచ్చి అనుభవించడం, భూములు కబ్జా చేయడం ఇతడి ఉద్యోగం. ఈ విద్యలన్నీ ఇతడు సీపీఎంలో ఉండగానే బాగా ఆకళింపు చేసుకున్నాడు. 2006 ప్రాంతంలో ముస్లిం షేక్ అనే సీపీఎం నాయకుడికి కుడిభుజంగా ఉంటూ వసూళ్ల బాధ్యతను సమర్థంగా నిర్వహించాడని ప్రతీతి. షాజహాన్ అక్కడితో ఆగిపోలేదు. నెమ్మదిగా రియల్ఎస్టేట్ వ్యాపారంలోకి దిగాడు. తరువాత మత్స్య పరిశ్రమలోకి దిగాడు. ఈ అనుభవంతో షాజహాన్ టీఎంసీ అధికారంలోకి వచ్చాక 2013లో ఆ పార్టీలో ఎదిగాడు. రేషన్ అవినీతి వ్యవహారంలోనే అరెస్టయిన టీఎంసీ మంత్రి జ్యోతిప్రియ మల్లిక్‌కు సన్నిహితుడయ్యాడు.

షాజహాన్‌ను టీఎంసీ నాయకురాలు, ముఖ్యమంత్రి మమత వెనుకేసుకొచ్చిన తీరు అతడి నేర చరిత్రను మించి జుగుప్సాకరంగా ఉంది. ఈడీ అతడిని లక్ష్యంగా చేసుకుందని ఆమె అసెంబ్లీలోనే మాట్లాడారు. ఇప్పుడు పోలీసులు అరెస్టు చేశారు. పైగా హోంశాఖ కూడా ఆమె చేతిలోనే ఉంది. ఇదెలా సాధ్యం? రాజకీయాలలో అత్యంత పతనంతోనే ఇలాంటివి జరుగుతాయి. పైగా ఇంత జరిగిన తరువాత షాజహాన్‌ను పార్టీ నుంచి ఆరేళ్ల పాటు బహిష్కరించారు. షాజహాన్ అనుచరుడు ఆమిర్ అలీ గాజీని జార్ఖండ్‌లో ఇంతకు ముందే అరెస్టు చేశారు. ఇంత జరిగిన తరువాత కూడా మహిళా ముఖ్యమంత్రి తన సహచరుడికి ఇంకా తప్పుకోవడానికి దారి ఉంచారు. షాజహాన్ అరెస్టుకు కారణం చూపే వారంట్‌లో మహిళల మీద అత్యాచారాల ప్రస్తావన లేదు. అయినప్పటికి నిస్సిగ్గుగా తమ ప్రభుత్వం రాజధర్మాన్ని పాటిస్తున్నదని (షాజహాన్ అరెస్టు) టీఎంసీ ఎంపీ శంతను సేన్ తన భుజం తానే చరుచుకుని ఆనందించారు. అవినీతి మంత్రులు పార్థా చటర్జీ, జ్యోతిప్రియ మల్లిక్, ఇప్పుడు షాజహాన్, ఇంతకు ముందు అతని అనుచరులు ఇంతమందిని అరెస్టు చేశాం చూశారా అంటాడు శంతను. షాజహాన్ అరెస్టు, అలాగే పార్టీ నుంచి సస్పెన్షన్‌కు నిర్ణయం తీసుకుని తమ పార్టీ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని రాజ్యసభలో టీఎంసీ ఎంపీ డెరిక్ ఓబరీన్ మరీ అసహ్యకరమైన వ్యాఖ్య చేశాడు. కానీ ఈ నేరగాళ్లందరిని ముందు ఆ పార్టీ, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యథేచ్ఛగా శ్లాఘించారు.కానీ పార్టీలో షాజహాన్ వ్యవహారం చిన్నపాటిదే అయినా చిచ్చు రేపిందనే అనాలి. పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కునాల్ ఘోష్ మార్చి 1న తన పదవికి రాజీనామా చేశారు. ప్రధాన కార్యదర్శి పదవిని కూడా వదులుకున్నట్టు తెలియచేస్తూ తన ఎక్స్‌లో జర్నలిస్ట్, సామాజిక కార్యకర్త అని మాత్రమే పేర్కొన్నారు.

సరే, ఇంతకాలం పాటు షాజహాన్ అరెస్టు ఎందుకు జరగలేదు అని అడిగితే, కోర్టు ఆదేశాలకు సంబంధించి కొన్ని అడ్డంకులు ఉన్నాయని టీఎంసీ ప్రధాన కార్యదర్శి, మమత వారసుడు అభిషేక్ భాష్యం చెప్పారు. ఏ విధంగా చూసినా షాజహాన్ అరెస్టు పరస్పర అంగీకారంతో జరిగిందేనన్న బీజేపీ ఆరోపణలోని వాస్తవం బయటపడడానికి ఎంతో సమయం పట్టదు. దాదాపు 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న మమతా బెనర్జీ పరిపాలన హింసా రాజకీయాల తోనే నిండి ఉంది. ఎప్పుడు ఎన్నికలు జరిగినా, అవి స్థానిక ఎన్నికలు కావచ్చు, రాష్ట్ర అసెంబ్లీ, లేదా పార్లమెంట్ ఎన్నికల కావచ్చు హింస అనివార్యం. నిజానికి షాజహాన్ అరెస్టుతో మమత రాజ్యం బీటలు వారడం మొదలవుతుందన్న అంచనాలు ఇప్పటికే వెలువడినాయి. ఇది అంతానికి ఆరంభం. ఇంక బెంగాల్, అక్కడ కొన్ని ప్రాంతాలలో మరీ దారుణంగా జరుగుతున్న హింసను ఇక సాగనివ్వం అని గవర్నర్ హెచ్చరించారు. ఇది వాస్తవ రూపం దాల్చాలని ఆశిద్దాం. ★

'సముద్రగర్భంలో ఉన్న ద్వారకా నగరంలో ప్రార్థనలు చేయడం అలౌకికమైన అనుభవం. నాకు ఆ కాలానికి వెళ్లిన అనుభూతి కలిగింది' అరేబియా సాగరంలలో మునిగి ఉన్న ద్వారకా నగరంలో కృష్ణభగవానుని ప్రార్థించడానికి ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల స్వరాష్ట్రం గుజరాత్‌లో అరేబియా జలాలలోకి వెళ్లారు. ఈ వార్త సంచలనం కలిగించింది. ఆ తరువాత ఎక్స్ ఖాతాలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కృష్ణునికి సంప్రదాయబద్ధంగా సమర్పించే నెమలి పించాలను కూడా ఆయన తీసుకువెళ్లారు. ప్రధాని వెంట నిపుణులైన డైవింగ్ సిబ్బంది ఉన్నారు. సముద్రగర్భంలో దిగడానికి ఉపయోగించే శిరస్త్రాణం, ఇతరు దుస్తులు కూడా ప్రధాని ధరించారు.

సముద్రగర్భంలో మోదీ పూజలు

బేట్ ద్వారక లేదా శంకోధర్ అని ఈ ద్వీపాన్ని పిలుస్తారు. కంసుని వధించిన తరువాత కృష్ణుడు ఇక్కడికే వచ్చాడని పురాణాలు చెబుతున్నాయి. మహాభారతంలోను, స్కాంద పురాణంలోను ఈ ద్వీపం ప్రస్తావన ఉంది. తన మిత్రుడు సుధాముడిని కృష్ణుడు ఇక్కడే కలుసుకున్నాడని కూడా ప్రతీతి. ఇక్కడి ద్వారకాధీశుని ఆలయం 2500 సంవత్సరాల క్రితం నిర్మించారని ప్రభుత్వ రికార్డులు చెబుతున్నాయి. దీనిని కృష్ణ భగవానునికి అంకితమిచ్చారు. దీనినే మహమ్మద్ బేగాదా ధ్వంసం చేశాడు. మళ్లీ 16వ శతాబ్దంలో పునర్ నిర్మించారు. ద్వారకా పీఠానికి ఇది దగ్గరగా ఉంటుంది. ఈ పీఠం శంకర భగవత్పాదులు ఏర్పాటు చేశారు.

ఇక్కడి ఆలయం గురించి సముద్రంలోను, తీరంలోను కూడా భారత పురావస్తు శాఖ తవ్వకాలు జరిపింది. 1963లో జరిగిన తొలినాటి తవ్వకాలలో కొన్ని పురాతన వస్తువులు బయటపడ్డాయి.

ఇటీవలి తన దక్షిణ భారతదేశ యాత్రలో నరేంద్ర మోదీ దక్షిణ భాగం చివరిలో ఉన్న శ్రీ అరుల్‌మిగ రామనాథస్వామి (రామేశ్వరం) ఆలయాన్ని సందర్శించారు. తన భారతీయ ఆలయాల సందర్శన కార్యక్రమంలో భాగంగా ఇప్పుడు ప్రధాని గుజరాత్‌లోని సముద్రగర్భంలోని కృష్ణుడి క్షేత్రాన్ని దర్శించారు. ద్వారక గురించి భారతంలోను, రామేశ్వరం గురించి రామాయణంలోను ప్రస్తావనలు ఉంటాయి.

ప్రధాని మోదీ ఫిబ్రవరి చివరి వారంలో స్వరాష్ట్రంలో పర్యటించారు. రూ. 4,150 కోట్లతో ద్వారక వద్ద చేపట్టే పలు అభివృద్ధి పథకాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు. పూర్తయిన కొన్ని పథకాలను జాతికి అంకితం చేశారు. దేశంలోనే అతి పొడవైన కేబుల్ స్టేడ్ వంతెనను ఆయన జాతికి అంకితం చేశారు. ఓక్లా నౌకాశ్రయం, బేట్ ద్వారకాలను కలిపే 2.32 కిలోమీటర్ల ఈ వంతెనను రూ.980 కోట్లతో నిర్మించారు. ఇదే సుదర్శన్ వారధి.ఈ వారధి నిర్మాణంతో బేట్ ద్వారకకు వెళ్లేవారికి సదుపాయంగా ఉంటుంది. భగవద్గీతలోని సన్నివేశాలను గుర్తు చేసే చిత్రాలతో, సోలార్ పేనల్స్‌తో దీనిని నిర్మించారు.

అయోధ్యలో ఈ జనవరి 22న జరిగిన బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం కోసం ప్రత్యేక దీక్ష వహించిన నరేంద్రమోదీ తన దక్షిణ భారత యాత్రలో పలు ఆలయాలను సందర్శించారు.

తమిళనాడులోని రామేశ్వరంతో పాటు, ఆంధ్రప్రదేశ్‌లోని లేపాక్షి ఆలయాన్ని కూడా దర్శించుకున్నారు. ఇటీవల మధుర మీనాక్షి ఆలయాన్ని కూడా దర్శించారు. ఆలయ పర్యాటక అభివృద్ధే ధ్యేయంగా ఆయన తన అధికారిక కార్యక్రమంలో ఆలయాల సందర్శనను కూడా భాగం చేశారనిపిస్తుంది.

బేట్ ద్వారక ద్వీపంలో పురాతన కృష్ణాలయం ఒకటి ఉంది. ఇంకా హనుమ, విష్ణు, శివ, లక్ష్మీనారాయణ, జాంబవతీదేవి ఆలయాలు కూడా ఉన్నాయి. దేవభూమిగా పిలిచే ద్వారక యాత్రలో ఈ వంతెన ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. అయితే ఈ ప్రాంతంలో పర్యాటకం మరింత అభివృద్ధి కావడానికి ఇంకొంత కృషి కూడా అవసరం. ఈ ప్రదేశం పాకిస్తాన్ సంబంధాలకు సంబంధించి వ్యూహాత్మకమైనది. ★

ప్రార్థనా స్థలాల చట్టం 1991ని రద్దు చేయాలి



భారత పురావస్తు శాఖ తవ్వకాలలో ఇటీవల బయటపడిన ఆధారాలు, అవే కేంద్రం జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ప్రార్థనాస్థలాల ప్రత్యేక అధికారాల చట్టం 1991ని రద్దు చేయడం అవసరమని ప్రముఖ చరిత్రకారుడు విక్రమ్ సంపత్ అభిప్రాయపడ్డారు. కాశీలోని జ్ఞానవాపి మసీదులో దాదాపు 55 హిందూ దేవీదేవతల ప్రతిమలు బయటపడిన సంగతి తెలిసినదే. త్వరలో పాఠకుల చెంతకు రాబోతున్న డాక్టర్ సంపత్ రచన 'వెయిటింగ్ ఫర్ శివ: అన్‌ఎర్తింగ్ ఆఫ్ ది ట్రూత్ ఆఫ్ గ్యాన్ వాపి'లో ఈ అంశం గురించి విపులంగా విశ్లేషించారు. దురాక్రమణదారుల కారణంగా ఇతర మతాల వారి పరమైన తమ ప్రార్థనా స్థలాలను హిందువులు శాంతియుతంగా, న్యాయపోరాటంతో తిరిగి స్వాధీనం చేసుకునే హక్కును 1991 నాటి ఆ చట్టం భంగపరుస్తున్నదని ఆయన వాదించారు. ఒక ప్రజాస్వామిక దేశంలో అలాంటి చట్టాన్ని ఎలా వర్తింప చేస్తారని ఆయన ప్రశ్నించారు.

పీవీ నరసింహారావు ప్రధానిగా ఉండగా ఆ చట్టం రూపొందించారు. తరువాత ప్రభుత్వాలు మారినా ఆ చట్టాన్ని యథాతథంగా కొనసాగించవలసి వస్తున్నది. అయోధ్యలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగినా, మధుర, కాశీ ఆలయాల వాస్తవ పరిస్థితులు తెలిసినా కూడా ఆ చట్టాన్ని రద్దు చేయలేదు. టర్కీలో జరిగిన పరిణామాలను విక్రమ్ ఉదహరించారు. అక్కడ పురాతన చర్చ్‌లను మసీదులుగా మార్చారు. దీనిని చూసైనా 1991 చట్టం గురించి పునరాలోచించాలని విక్రమ్ పిలుపునిచ్చారు. జ్ఞానవాపి ప్రదేశంతో హిందువులకు ఉన్న ఆధ్యాత్మిక బంధం, హిందూ ధర్మంలో ఆ ప్రదేశానికి ఉన్న ప్రాముఖ్యం గురించి సంపత్ వివరించారు. అలాగే వందల సంవత్సరాల క్రితం అక్కడ శివాలయం ఉండేదన్న సంగతిని కూడా ఆ చరిత్రకారుడు రుజువులతో ప్రస్తావించారు. ఇంతకాలానికి కోర్టు అనుమతితో సెల్లార్‌లో శివుడికి పూజలు చేసుకునే అవకాశం వచ్చింది.

జ్ఞానవాపి మసీదు పేరుతో పిలుస్తున్న స్థలంలో తమకు పూజలకు అనుమతి కావాలని పలువురు హిందువులు కోర్టును ఆశ్రయించడం, కోర్టు అక్కడ తవ్వకాలు జరపవలసిందని భారత పురావస్తు శాఖను ఆదేశించడం తెలిసిందే. ఇప్పుడు మసీదుగా చెలామణి అవుతున్న ఆ కట్టడానికి ముందు 17వ శతాబ్దంలో అక్కడ వేరే కట్టడం ఉండేదని తవ్వకాలు రుజువు చేశాయి. అక్కడ ఉన్న హిందూ ఆలయాన్ని ధ్వంసం చేసి మసీదును నిర్మించారన్నది వాస్తవమని శాస్త్రీయ పరీక్షలు కూడా నిర్ధారించాయి. ఇక్కడ దొరికిన అరబిక్-పర్షియన్ శిలా శాసనాలు ఔరంగజేబు కాలానికి చెందినవి. కాబట్టి అక్కడ అంతకు ముందు ఉన్న హిందూ దేవాలయం ఔరంగజేబు కాలంలోనే కూల్చారని చరిత్రకారులు భావిస్తున్నారు. అలాగే మసీదుగా చెబుతున్న ఆ కట్టడానికి చెందిన పశ్చిమ ప్రాకారం, దాని నిర్మాణం అది కచ్చితంగా ఒకనాడు హిందూ కట్టడమేనని రుజువు చేస్తున్నది. మసీదు నిర్మాణంలో పాత గుడికి సంబంధించిన స్తంభాలు కూడా వినియోగించిన సంగతి కూడా బయటపడింది. నిజానికి ఈ అంశం మీద ఇప్పుడు పెద్ద ఎత్తున హిందువులు న్యాయపోరాటం చేస్తున్నారు. విక్రమ్ సంపత్, ప్రముఖ రచయిత ఆనంద్ రంగనాథన్, సుప్రీంకోర్టు న్యాయవాది, రచయిత సాయిదీపక్ కూడా మసీదులుగా మార్చిన అన్ని హిందూ దేవాలయాల గురించి న్యాయ పోరాటం చేస్తామని ఇప్పటికే హెచ్చరించారు. ఇలాంటి దేశంలో సలభయ్ వేలు ఉంటాయని అంచనా. ★

ఇది నారీశక్తి నగారా..

సంఘ వివిధ క్షేత్రాల తరఫున పనిచేసే మహిళల సమన్వయంతో పాటు, సమాజంలోని వివిధ రంగాల మహిళలను ఒక్క త్రాటిపై తీసుకు రావడం కోసం నిర్వహించినవే మహిళా సమ్మేళనాలు. మహిళా సమన్వయ సంస్థ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 450 మహిళా సమ్మేళనాలు నిర్వహించారు. 20 లక్షలకు పైగా మహిళలు వీటిలో భాగస్వాములయ్యారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 13 ప్రాంతాలలో శ్రీకాకుళం, విశాఖపట్నం, పాడేరు, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కడప, నంద్యాల, తిరుపతి, అనంతపురం, కర్నూల్‌లలో మహిళా సమన్వయం ఆధ్వర్యంలో నారీశక్తి సమ్మేళనాలు జరిగాయి. దాదాపు 40 వేలకుపైగా వ్యాపార, విద్య, వైద్య, సామాజిక, న్యాయ, ధార్మిక, క్రీడా రంగాలతో పాటు వివిధ రంగాల ఉన్న మహిళలను ప్రత్యక్షంగా కలుసుకున్నారు. నారీశక్తి సమ్మేళన లక్ష్యాన్ని చర్చించుకున్నారు.

పెరుగుతున్న సనాతన ధర్మ చైతన్యానికి నిదర్శనంగా 16000కు పైగా మహిళలు ఈ సమ్మేళనాలలో పాల్గొన్నారు. మహిళలలో చైతన్యం కలిగించడం ద్వారా భారతీయ సంస్కృతి, కుటుంబ విలువలను పరిరక్షించడం, దేశ సమగ్ర అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం, వివిధ రంగాలలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి పరిష్కారాలను కనుగొనడం, మహిళలలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం లాంటి లక్ష్యాలను సాధించేందుకు నారీశక్తి సమ్మేళనం నిర్వహించారు. మన దేశం బాగుండాలి మన ధర్మం బాగుండాలి అని ఆలోచించే మహిళలను ఏకం చేయడానికి జరిపిన సమ్మేళనమే నారీశక్తి.

వైదిక కాలంనుండి ప్రఖ్యాతి పొందిన స్ఫూర్తి వంతమైన మాతృమూర్తుల గొప్పతనాన్ని పట్టి చూపే ప్రదర్శనను నిర్వహించారు. కార్యక్రమం కూడా ప్రత్యేక పంథాలో నిర్వహించారు. ఉదయం 8.30 నుంచి సాయంత్రం నాలుగు వరకు జరిగిన ఈ సమ్మేళనాలలో వివిధ రంగాలలోని ప్రముఖులు ముఖ్య అతిథులుగా, వక్తలుగా పాల్గొన్నారు.

సనాతన ధర్మ విశిష్టత, మన భారతీయతలో మహిళలకు ఉన్న ప్రాధాన్యత, భారతీయ మహిళ ఎంత శక్తిమంతురాలిగా, పరాక్రమ వంతురాలిగా ఉన్నది ఇక్కడ చర్చించారు. ఇతర మతాలలో స్త్రీకి లేని కనీస స్వేచ్ఛ గురించి వక్తలు తెలియచేశారు. వీటితో పాటు మన దేశంపై, ధర్మంపై, సాంస్కృతిక వారసత్వంపై జరుగుతున్న అంతర్గత, విదేశీ దాడులను ఏ విధంగా త్రిప్పి కొట్టాలి తదితర అంశాలు తెలియచేశారు. ఇవన్నీ మొదటి కాలాంశంలో భాగం. అంతటి పరాక్రమ భారతీయ మహిళ పరంపరను కొనసాగిస్తూ నేటి భారతీయ స్త్రీ ఏవిధంగా అన్ని రంగాల్లో ముందుకు వెళుతోందో కూడా చర్చించారు. రాబోయే 25 సంవత్సరాల అమృత కాలంలో దేశ వారసత్వ, సాంస్కృతిక, ఆర్థిక, సామాజికాభివృద్ధిలో నారీశక్తి భాగస్వామ్యం అత్యంత కీలకమని, దేశంలోని ప్రతీ మహిళా ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ, సామాజిక స్వావలంబన సాధించినానాడే భారత దేశం వికసితమవుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. మహిళ తనను తాను చైతన్యపరచుకుని, నాయకత్వ లక్షణాలను పెంచుకుని, సేవా, దాతృత్వం, సహృద యతతో నేటి కాలపు అవకాశాలను అందిపుచ్చు కుంటూ, కుటుంబ, సమాజ, దేశ కార్యంలో నియుక్తురాలు కావాల్సిన సమయం ఆసన్నమయినది అన్న అంశాలతో రెండవ కాలాంశం జరుగగా, వివిధ రంగాలలోని మహిళలకు ఉన్న సమస్యలు-పరిష్కారాలు అనే చర్చా గోష్టితో సమ్మేళనాలు ముగిసాయి.

ఆధునిక మహిళకు అన్ని రంగాలలోను సమాన ప్రాతినిధ్యం దక్కుతోంది. కొవిడ్ వైరస్‌కి టీకా కనుగొనడంలో భారతీయ మహిళ పాత్ర ఉంది. భారత చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు చంద్రయాన్-3 విజయం. అందులో మహిళా శాస్త్రవేత్తల సహకారం ఈ దేశం మర్చిపోదు. ఒకప్పుడు మహిళలకు కనీస ప్రవేశం లేనటువంటి రక్షణ దళాలలో నేడు మహిళలకు అత్యున్నత బాధ్యతలను నిర్వహిస్తున్నారు. తోపుడు బండ్ల వ్యాపారం చేసే మహిళ సైతం యూపీఐ డిజిటల్ లావాదేవీలను నిర్వహిస్తున్నారు. మహిళలు సమర్థవంతంగా ఇటు కుటుంబ, సమాజ బాధ్యతను నిర్వహిస్తూ, సంస్కారవంతమైన పిల్లలను దేశానికి అందిస్తున్నారు. ఇంతటి శక్తి కలిగిన మహిళల సంఘటిత చైతన్యం భారత దేశాన్ని విశ్వగురు స్థానంలో నిలుపుతుంది అనడంలో సందేహం లేదు.

- యామిని సాదినేని

తెలంగాణాలో

అఖిల భారత స్థాయిలో మహిళా సమన్వయ యోజనకనుగుణంగా తెలంగాణ ప్రాంతంలో జనవరి, ఫిబ్రవరి మాసాలలో మహిళాశక్తి సమ్మేళనాలు జరిగాయి. మూడు నెలల ముందే తయారీగా జిల్లా, విభాగ్ స్థాయిలలో సంచలనా సమితులను ఏర్పాటుచేసి ఆహ్వానిత శ్రేణులను నిర్ణయించి ఆహ్వానిత సూచీని తయారుచేశారు. ప్రాంతంలో మొత్తం 67 సమ్మేళనాలు జరిగాయి. ప్రతి సమ్మేళనానికి స్వాగత సమితిని ఏర్పాటుచేశారు. ప్రాంతంలో 261మంది ప్రతిష్ఠిత మహిళలు స్వాగత సమితిలో సభ్యులుగా ఉన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలలో ఉన్నత పదవులలో ఉన్న 66మంది మహిళలు ముఖ్య అతిథులుగా, విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. సమ్మేళనాలలో 17,944మంది మహిళలు పాల్గొనగా 37మంది మహిళలు తమ స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలలో సంగోష్ఠులతో మార్గదర్శనం చేశారు. భారతీయ ఆలోచనా విధానం మహిళల పాత్ర, దేశ నిర్మాణంలో మహిళల పాత్ర అనే అంశాలపై ప్రసంగాలతోపాటుగా ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు సామాజిక, సాంస్కృతిక, రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యతపై సంగోష్ఠులు జరిగాయి. ఆ సమస్యలకు తగిన పరిష్కార మార్గాలను గురించి కూడ ఆలోచన జరిగింది. క్రీడ, కళా, సాహిత్య, సామాజిక రంగాలలో ప్రముఖులను కొన్ని సమ్మేళనాలలో సన్మానించారు.

జస్టిస్ మాధవీలత, అపోలో హాస్పిటల్స్ ఛైర్మన్ సంగీతారెడ్డి, పదశ్రీ శోభారాజు, ఇస్రో డిప్యూటీ ఛైర్మన్ ఉమారాణి, నైనా జైస్వాల్ మొదలగు ప్రముఖ మహిళలు పాల్గొని సమ్మేళనాలకు శోభను కలిగించారు. ★

పర్యాటకానికి

ఉత్తరప్రదేశ్ పర్యాటక శాఖ సహకారంతో థాయ్‌లాండ్ సంయుక్తంగా నిర్వహించిన బుద్ధభూమి కార్యక్రమం వైభవంగా జరిగింది. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఫిబ్రవరి 23 నుంచి మార్చి మూడో తేదీ వరకు ఈ ఉత్సవం జరిగింది. ఉత్తరప్రదేశ్‌లో ఉన్న బౌద్ధ క్షేత్రాలకు ప్రచారం కల్పించి, యాత్రికులను, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న బౌద్ధులను ఆకర్షించేందుకు ఈ ఉత్సవం ఏర్పాటు చేశారు. ఆ పదిరోజులలో దాదాపు 15 లక్షల మంది ఉత్సవాన్ని సందర్శించారు. మహా పరినిర్వాణ స్తూపం పేరుతో ఉత్తరప్రదేశ్ పర్యాటక శాఖ బుద్ధుని జీవిత విశేషాలతో ఒక ప్రదర్శన ఏర్పాటు చేసింది. ఒక్క థాయ్‌లాండ్ నుంచే కాకుండా పలు దేశాల నుంచి బౌద్ధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వారంతా తాము ఉత్తరప్రదేశ్‌లోని బౌద్ధక్షేత్రాలను దర్శించాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. నిజానికి థాయ్‌లాండ్‌కు కూడా భారత పర్యాటకుల తాకిడి ఎక్కువే. ఒక్క 2023లోనే 16 లక్షల మంది భారతీయులు అక్కడకు వెళ్లారు. ఇరు దేశాల మధ్య ఉన్న ఈ పర్యాటక బంధాన్ని బుద్ధభూమి ఉత్సవం మరింత పటిష్టం చేస్తుందని చెబుతున్నారు. ఉత్తరప్రదేశ్‌తో పాటు బిహార్, ఇంకొన్ని ఇతర ప్రాంతాలలో కూడా కొన్ని బౌద్ధక్షేత్రాలు ఉన్నాయి. వాటి వివరాలు విదేశీ పర్యాటకులకు తెలియదు.

బుద్ధుడు తన జీవితకాలంలో ఎక్కువ భాగం ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ అని పిలుచుకుంటున్న ప్రాంతంలో గడిపాడు. ఉత్సవం సందర్భంగా బ్యాంకాక్‌లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో అయోధ్య రాముని గాథల ఆధారంగా ప్రదర్శించిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. ఆ సమయంలో జైశ్రీరామ్ నినాదం మారుమోగింది.

మారిన పరిస్థితులలో ఉత్తరప్రదేశ్ పెట్టుబడులకు అనుకూలమన్న సంకేతాలు ఇవ్వడానికి కూడా బుద్ధభూమి ఉత్సవం ఉపయోగపడింది. ముఖ్యంగా పర్యాటక విభాగంలో పెట్టుబడులకు అవకాశాలు ఎంతో మెరుగుపడిన సంగతిని ఆ శాఖ అందరి దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేసింది. బౌద్ధక్షేత్రాలలో యాత్రికులకు చేసిన ఏర్పాట్ల గురించి కూడా ప్రభుత్వం విశేషంగా ప్రచారం చేస్తున్నది. అందులో భాగంగానే ఉత్తర ప్రదేశ్ పర్యాటక వివరాలను వివరించే లఘు చిత్రాలను కూడా అక్కడ పెద్ద పెద్ద మాల్స్‌లో ప్రదర్శిస్తున్నారు. కపిలవస్తు, సార్‌నాథ్, శ్రావస్థి, కౌశాంబి, కుశినగర్, సంకిస, దేవదా వంటి బౌద్ధక్షేత్రాలకు కొత్త రూపును ఇస్తున్నారు. భారతభూమిని సందర్శించాలన్న ఆకాంక్ష చాలామంది విదేశీ పర్యాటకులకు ఉంటుందని ఏనాడో రుజువైంది. భారతదేశ దక్షిణ ప్రాంతంలోని మహాబలిపురం మొదలు, హింపీ-విజయనగరం, అజంతా-ఎల్లోరా, కోణార్క సూర్యదేవాలయం, అండమాన్ కారాగారం వరకు ఎన్నో పురాతన కళాఖండాలు చూడడానికి పర్యాటకులు ప్రపంచం నలుమూలల నుంచి వస్తుంటారు.

అందుకే భారతదేశంలోని పురాతన కట్టడాల పట్ల ప్రపంచ పర్యాటకుల శ్రద్ధ మరింత పెంచడానికి ప్రభుత్వం, స్థానికులు కూడా తమ వంతు కృషి చేయవలసి ఉంటుందని ఇప్పుడు అంతా భావిస్తున్నారు. ఒక దర్శనీయ స్థలం దగ్గర ఎన్ని సౌకర్యాలు కల్పించారో తెలియచేయవలసి ఉంటుంది. ఇటీవలి కాలంలో వెలుగులోకి వచ్చిన అదాలాజ్ ని వావ్ కథ ఇక్కడ గుర్తు చేసుకోవాలి. అదాలాజ్ ని వావ్ అంటే సోపానాలతో నిర్మించిన పెద్ద బావి. అడుగడుగునా శిల్పకళతో అలరారే ఈ బావి గుజరాత్ రాజధాని గాంధీనగర్‌కు సమీపంలోనే ఉంది. 15వ శతాబ్దానికి చెందిన ఈ బావిని చూడడానికి ఇప్పుడు జనం ఎగబడుతున్నారు. ఇందుకు ఒక చిన్న కారణం ఉంది. భారత్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, ఆస్ట్రేలియా జట్టు కెప్టెన్ పాట్ కుమ్మిన్స్ క్రికెట్ కప్పుతో ఈ బావి వద్దనే శిల్పకళతో అలరారుతున్న ఒక స్తంభం వద్ద నిలబడి తీయించుకున్నట్టు ఉన్న ఫోటో.

పర్యాటకం ఏ దేశానికయినా ఒక అద్భుత ఆదాయ వనరు. ఆర్థికాభివృద్ధికీ, ఉద్యోగాల కల్పనకీ కూడా తోడ్పడే మంచి సాధనం. ఇటీవల కేంద్రం ఆరంభించిన వారసత్వ కట్టడాల దత్తత, వాటి గురించి మీడియా ద్వారా చేస్తున్న ప్రచారం మంచి ఫలితాలను ఇస్తున్నది.హార్ట్ ఆఫ్ ఇండియా పేరుతో గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు తమ తమ ప్రాంతాలలోని శిల్ప సంపద గురించి, వారసత్వ కట్టడాల విశిష్టతను తెలుపుతూ నిర్మించిన లఘుచిత్రాలు ఎంతో మేలు

చేశాయి. ఇందులో ప్రముఖ బాలివుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ ప్రయత్నం దేశంలో పర్యాటక రంగానికి కొత్త ఊపును ఇచ్చిందని చెబుతున్నారు.

ఇప్పటి వరకు అనేక ప్రాంతాలలో ప్రాచుర్యం లేక నిర్లక్ష్యం నీడలో ఉండిపోయిన అనేక వారసత్వ కట్టడాలు ఇటీవల కాలంలో వెలుగులోకి వచ్చాయి. ఆర్కియో టూరిజం అని ఈ కృషికి ఒక పేరు కూడా వచ్చింది. దీనితో చాలా వారసత్వ కట్టడాలు యునెస్కో దృష్టికి వెళుతున్నాయి.

ఇంతకాలం పర్యాటకులకు ప్రవేశం లేకుండా ఉంచిన పలు వారసత్వ కట్టడాలను చూడడానికి ఇటీవలి కాలంలో ప్రభుత్వం అనుమతి ఇస్తున్నది. దీని వెనుక ఉద్దేశం వారసత్వ కట్టడాలను ఉపయోగించుకుంటూ, పరిరక్షించడం. రాఖీగఢి, కాలిబంగన్ తవ్వకాలలో బయటపడిన పురాతన కట్టడాలను చూడడానికి అనుమతించడం ఇందులో భాగమే. అయితే ఇలాంటి అద్భుతమైన వారసత్వ సంపదను చూసేందుకు వెళ్లేవారికి వాటి పట్ల గౌరవం ఉండాలి. వెళ్లదలిచిన వారు కచ్చితమైన నిబంధనలు పాటించాలి. ఇది లేకపోతే వాటికి నష్టం జరిగే అవకాశం ఎక్కువే.

రాఖీగఢి హరియాణాలో బయటపడింది. రాఖీఖాస్, రాఖీ షాపూర్ అనే గ్రామాలలో ఈ వారసత్వ కట్టడాలు విస్తరించి ఉన్నాయి. ఎక్కడో ఢిల్లీ నుంచి వచ్చిన ఒక పర్యాటకుడు వాటి దగ్గరకు చేరాలంటే కొంచెం కష్టపడాలి. పొలాలలో ఉండే ఆ పురాతన కట్టడాలను చూడడానికి సన్నటి బాటల వెంట వెళ్లాలి. స్థానికుల ఆచార వ్యవహారాల మేరకు వాటి సందర్శనకు కొన్ని పరిధులు కూడా ఉంటాయి. మరీ దురదృష్టం కొన్ని చోట్ల ఇలాంటి వారసత్వ కట్టడాలు ఉన్న స్థలాలు శ్మశానవాటికలుగా మారాయి. కొన్ని పిల్లలు క్రికెట్ మైదానాలుగా ఉపయోగపడుతున్నాయి. కొన్ని కట్టడాల మీద ఆయా గ్రామాలలోని మహిళలు పిడకలు కూడా కొడతారు. ఇలాంటివి ఆపాలంటే వాటికి ప్రాముఖ్యం ఎంతటిదో స్థానికులకు అవగాహన కల్పించాలి. కాబట్టి పురాతన కట్టడాలను చూడడం, వారసత్వ కట్టడాలను చూడడం వేర్వేరు. కాబట్టి వారసత్వ సంపద పరిరక్షణలో ఆయా ప్రాంతాల వారికి కీలక పాత్ర ఉంటుంది. పర్యాటకులకు కొన్నిచోట్లకుండే వాస్తవిక పరిస్థితులు తెలియవు. ఆగ్రాలో తాజ్‌ను చూసినంత సులభంగా చాలా వారసత్వ కట్టడాలను చూడడానికి సదుపాయాలు ఉండవు. కొంతదూరం నడవవలసి ఉంటుంది. ఇది చాలామందికి సరిపడదు. ఇలాంటి సమస్యలు గుర్తించి సదుపాయాలు కల్పించడానికి స్థానికులే ఏర్పాట్లు చేస్తున్నారు. అది ఉపాధి. పర్యాటకులకు సౌకర్యం. రాఖీగఢీ ప్రాంతమంతా తిప్పి చూపించడానికి ఇప్పుడు అస్తిత్వ పేరుతో ఒక సంస్థ ఏర్పడింది. అలాగే ఆర్కియలాజికల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అమెరికా, ఆర్కియాలజీ మ్యాగజీన్, అడ్వెంచర్ ట్రావెల్‌ట్రేడ్ అసోసియేషన్ పురాతన కట్టడాలను చూసే వారి కోసం ప్రత్యేక పాఠాలనే తయారు చేశాయి. పురావస్తు లేదా వారసత్వ కట్టడాలను మనం చేసే చిన్న హాని అయినా గొప్ప సంపద పట్ల సరిదిద్దుకోలేని తప్పిదంగానే ఉండిపోతుంది. వాటిని మనం తిరిగి సృష్టించలేం. ప్రత్యామ్నాయం తీసుకురాలేం కూడా. వారసత్వ కట్టడాల పరిరక్షణ పర్యావరణ మీద, స్థానికుల దోరణుల మీద ఆధారపడి ఉంటుంది. ఇలా ప్రజలే ఏదో ఒక భావంతో వారసత్వ సంపదను రక్షించుకుంటున్న ఉదాహరణలు కూడా ఉన్నాయి. ఒక ఉదారహరణ: అంబాపూర్‌ని వావ్ అనే సోపానాల బావి గాంధీనగర్‌కు సమీపంలోనే ఉంది. అయితే ఇది అదాలాజ్ ని వావ్ అంతటి ప్రసిద్ధిలోకి రాలేదు. కానీ స్థానికులు దీనిని రక్షిస్తున్నారు.

వారసత్వ సంపద ఆధారంగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసుకోవడం కచ్చితంగా గొప్ప దృష్టి. దీనితో మన పూర్వికుల కళాదృష్టి నేటి ప్రపంచానికి తెలుస్తుంది. సాంకేతిక పరిజ్ఞానం స్థాయి వెల్లడవుతుంది. దీనికి తోడు దేశానికి గొప్ప ఆదాయవనరు అవుతుంది. ★

కొత్త నిర్వచనం బుద్ధభూమి వేడుక

కథ

శరీరానికి గుచ్చాల్సిన సూదులన్నీ గుచ్చి, వాటికి అమర్చాల్సిన ట్యూబులన్నీ అమర్చి, విసుగ్గా రాజన్న వైపు చూసిన నర్సు, "తెలుసుగా! దాదాపు నాలుగు గంటలు పడుతుంది. ఏదన్నా అవసర మయితే పిలువు..." అని అక్కడ నుండి వెళ్లి పోయింది. ఆమె మాటల్లో వినిపిస్తున్న నిర్లక్ష్యాన్ని గమనించినా ఏం చేయలేక మౌనంగా ఉండిపో యాడు రాజన్న.

రాజన్న ఒకప్పుడు నక్సలైటు. దళంలో పనిచేశాడు. వయసు మీరటంతో అనారోగ్య సమస్యలు పెరిగాయి. అడవిలో ఉండలేని పరిస్థితి. పైగా నక్సలిజం బలహీన పడింది. ఒకరి తరువాత ఒకరుగా నహచరులు చనిపోవటవో, లొంగిపోవటమో జరిగిపోయింది. ఇక అతనికి కూడా బయటి ప్రపంచంలోకి రాక తప్పలేదు. లొంగిపోయిన తరువాత కొన్ని రోజులు వార్తల్లో నిలిచాడు. అతనితో ప్రమాదం లేదని నిర్ధారించుకున్న పోలీసులు, రోజు విడిచి రోజు పోలీస్ స్టేషన్లో సంతకం పెట్టమని కండిషన్ పెట్టి అతన్ని వదిలేశారు. తరువాత అతన్ని పట్టించుకునే వారే లేకపోయారు.

అతని రెండు కిడ్నీలు పాడయిపోయాయి. కిడ్నీ ట్రాన్స్ప్లాంట్ చేయటానికి స్నేహితులు, బంధువులు ఎవరయినా దానం ఇవ్వాలన్నారు. అతనికి అలాంటి వారు ఎవరూ లేరు. ఇక మిగిలింది డయాలిసిస్ చేయించుకుంటూ తాత్కాలికంగా చావును వాయిదా వేస్తూ ఉండటం. వారానికి మూడుసార్లు డయాలిసిస్ చేయించుకోవాలి. ఈ ప్రక్రియ పూర్తి కావటానికి గంటల సమయం పడుతుంది. అలా వారంలో ప్రతి రోజు అతను అయితే పోలీస్ స్టేషన్లో లేదా ప్రభుత్వ ఆసుపత్రిలో రోజులు గడపక తప్పటం లేదు.

ఆసుపత్రి నాలుగవ అంతస్తు కిటికీ నుండి బయటకు చూశాడు రాజన్న. బయటి ప్రపంచం ఎప్పటిలానే హడావిడిగా ఉంది. అయితే కిటికీకి ఉన్న అద్దాలు బయటి శబ్దాలను అడ్డుకోవటంతో, బయటి లోకం మూకీ సినిమాలో దృశ్యంలా కనిపిస్తోంది.

డయాలిసిస్ యూనిట్ నుండి వస్తున్న సన్నటి శబ్దం ఒకొకసారి విసుగు, మరొకసారి సాంత్వన కలిగిస్తోంది.

ఆసుపత్రి పక్కన ఒక పెద్ద మైదానం ఉంది. మూడు రోజుల క్రితం వచ్చినపుడు ఆ మైదానంలోకి ఒకదాని వెంట ఒకటిగా అనేక ట్రక్కులు వస్తూ కనిపించాయి. వాటిలో నుండి దిగుతున్న సామాను చూసి, 'మరలా ఏదో ఎగ్జిబిషన్ పెడుతున్నారనుకుంటా...' అనుకున్నాడతను. ఇప్పుడు చూస్తే అక్కడ అనేక టెంట్లు కనిపిస్తున్నాయి. ఎరుపు, నీలి రంగుల చారలతో మధ్యలో పెద్దగా ఉన్న టెంటు ప్రదర్శన ఇవ్వటానికని అర్థమవుతోంది. దాని చుట్టూ చిన్న చిన్న టెంట్లు ఉన్నాయి.

అయితే అతన్ని ప్రత్యేకంగా ఆకర్షించింది ఆ సర్కస్ పేరు. 'రాయల్ సర్కస్' అన్న పేరు చూడగానే, ఆ పేరుతో ముడిపడి ఉన్న జ్ఞాపకాలు అతన్ని ముసురుకున్నాయి.

* * *

దాదాపు మూడున్నర దశాబ్దాల క్రితం...

రాజన్న అప్పటికి కేవలం రాజు మాత్రమే. అతని స్నేహితుడు సాగర్. రాజు డిగ్రీ పూర్తి చేశాడు. సాగర్కు చదువు అబ్బలేదు. ఇద్దరివీ ఆర్థికంగా బలహీన కుటుంబాలే. ఇద్దరికీ ఎంత ప్రయత్నించినా పని దొరకటం లేదు.

'ఒక వ్యక్తికి యవ్వనంలో కమ్యూనిస్టు భావాలు లేవన్నా, వయసు మళ్లాక క్యాపిటలిస్టు భావాలు రాలేదన్నా అతనిలో ఏదో లోపం ఉందని అనుకోవాలి...' అన్నాడు ఒక పెద్ద మనిషి. రాజు

కూడా చదుకునే రోజుల నుండే అన్నల ప్రభావంలో పడ్డాడు. కానీ వారి పిలుపు అందుకుని అడవుల్లోకి వెళ్లే ధైర్యం చేయలేక పోయాడు.

ఆ రోజు సమయం సాయంత్రం అయిదవు తోంది. స్నేహితులు ఇద్దరూ మాట్లాడుకుంటూ నడుస్తున్నారు.

''అందరు మన కులాలకు రిజర్వేషన్లు ఉన్నాయంటారు. అసలు ప్రభుత్వ ఉద్యోగాలు ఉంటే కదరా రిజర్వేషన్ అమలయ్యేది. ప్రైవేటు ఉద్యోగాలకెళ్తే ముందు అడిగే మాట నీ కులం ఏమిటని. మన కులం పేరు చెప్పగానే ఖాళీలు లేవంటారు. ఇక ఉద్యోగం వచ్చేది ఎక్కడ?'' ఆక్రోశంగా అన్నాడు రాజు.

"కులం సంగతి పక్కన పెట్టు. మనిషి రంగు కూడా ముఖ్యమే తెలుసా? మొన్న ఒక హోటల్లో పని అడిగితే కుదరదు పొమ్మన్నాడు. ఎందుకంటే... నేను నల్లగా ఉన్నానంట. నా పళ్లు ఎత్తుగా ఉన్నాయంట." నవ్వుతూ చెప్పాడు సాగర్.

"నీకు నవ్వెట్లా వస్తుందిరా?"

"ఏడిస్తే ఉపయోగం లేదు కాబట్టి నవ్వుతున్నాను. మొన్న మోతుబరి ఇంట్లో వ్యవసాయ పనులకు వెళ్లాను. అక్కడ అతని ఇంట్లో ఎద్దుల్ని చూశాను. పందాలకు పంపుతాడంట. వాటికి పెట్టే తిండి చూస్తే నాకు నోరు ఊరింది. వాటికి మనుషులు మాలిష్ చేస్తున్నారు. ఇంకో వైపు కోడి పుంజులు ఉన్నాయి. సంక్రాంతి పందాలకు తయారు చేస్తున్నాడంట. వాటికి బాదం పప్పు పెట్టి బ్రాందీ తాగిస్తున్నారు. ఆయన ఇంట్లో ఒక కుక్క ఉంది. దానికి ముక్క లేందే ముద్ద దిగదు. మనుషులతో సమానత్వం గురించి మాట్లాడుతున్నావు. కనీసం ఆ జంతువులతో సమం కాగలమా?"

అతని మాటలు విన్న రాజు అతని భుజం మీద చెయ్యేసి, "ఈ అసమానతలు పోవాలంటే మరో ప్రపంచం రావాలి. అది విప్లవంతోనే వస్తుంది..." అన్నాడు.

"నువు చెప్పే అన్నల రాజ్యం వస్తే మనకు పని దొరుకుతుందంటావా?"

"ఒక్క పని అనేమిటి? ప్రతి ఒక్కరికి సమాన హక్కులు ఉంటాయి. కులాలు, మతాలు ఉండవు..."

రాజు చెప్పే మాటలు విని, "అలాంటి రోజులు నిజంగా వస్తాయో, రావో కానీ... నీ మాటలు వింటుంటే భలేగా ఉందిరా." అన్నాడు సాగర్.

మాటల మధ్య వారు ఊరి బయటకు వచ్చారు. గత కొన్ని రోజులుగా ఊరి బయట ఉన్న మైదానంలో సర్కస్ విడిది చేసి ఉంది. 'రాయల్ సర్కస్' అన్న పేరు రిక్షాలకు కట్టిన మైకుల్లో ఊరంతా ప్రచారం చేస్తున్నారు. అక్కడి హడావిడిని చూస్తూ దూరంగా కూర్చుని ఉన్నారు వారిద్దరు. సర్కస్ చూడటానికి అవసరమయిన డబ్బులు వారిద్దరిలో ఎవరి దగ్గరా లేవు. సర్కస్‌కు ఇవాళే ఆఖరి రోజు. రేపు బిచాణా ఎత్తి మరో ఊరు వెళ్ళిపోతున్నారు వారు.

ఇంతలో అటుగా వెళ్తున్న ట్రాక్టర్ వారి దగ్గర ఆగింది. "ఏం బాబూ! ఖాళీగా కూర్చున్నారు. కొద్దిగా సాయానికి వస్తారా?" అడిగాడు ట్రాక్టరులోని వ్యక్తి.

"ఏం సాయం చెయ్యాలి?"

"సర్కస్‌లో ఏనుగులకు మేత కోసుకు రావాలి. మీరు కూడా తోడుంటే చిటుక్కున వని అయిపోతుంది. ఊరికినే వద్దులే, డబ్బులు లేకుండా సర్కస్ చూపిస్తాను..." అన్నాడతను.

సర్కస్ చూడాలన్న కోరిక వారిద్దరినీ మరో ఆలోచన లేకుండా అతన్ని అనుసరించేటట్లు చేసింది.

పని ముగించుకుని వారు తిరిగి వచ్చేటప్పటికి రాత్రి ఏడు గంటలయింది. చీకటి పడింది. ఇప్పుడు ఆ ఆవరణంతా రంగురంగుల లైట్ల కాంతిలో వెలిగిపోతోంది. ఒక పెద్ద ఫోకస్ లైటు ఆకాశంలోకి కాంతిని విరజిమ్ముతూ కొన్ని కిలోమీటర్ల మేర సర్కస్ ఉనికిని తెలియచేస్తోంది. ''రాత్రి రెండో ఆట తొమ్మిదిన్నరకి మొదలవుతుంది. అప్పుడు లోపలకి పంపిస్తాలే. ఈలోపు దీన్ని అన్లోడ్ చేద్దాం రండి..." అన్నాడు సర్కస్ మనిషి.

అతనితో పాటు వారు లోపలకు నడిచారు.

అక్కడ ఏనుగులు, ఒంటెలు, గుర్రాలు, పులులు, సింహాలు, అనేకం ఉన్నాయి. మధ్యమధ్యలో వాటిని టెంటులోకి తీసుకువెళ్లి వాటి చేత ప్రదర్శన ఇప్పించి తీసుకువస్తున్నారు. పొట్టి పొట్టి డ్రస్సులు వేసుకున్న అమ్మాయిలు పరుగులు తీస్తూ లోపలకు బయటకు తిరుగుతున్నారు. రంగురంగుల బట్టలు వేసుకుని, ముక్కుకు ఎర్రటి బంతి లాంటిది పెట్టుకున్న జోకర్లను చూసిన ప్రేక్షకుల నవ్వులు బయటకు వినిపిస్తున్నాయి.

అదంతా ఎప్పుడూ చూడని ఒక కొత్త లోకంలా ఉంది. ఎప్పుడెప్పుడు లోపలకి వెళ్ళి సర్కస్ చూస్తామా అన్న ఆత్రుతను వారు ఆపుకోలేకపోతున్నారు. ఎట్టకేలకు తొమ్మిదిన్నర షోకి వారిని లోపలకు పంపాడతను.

ఆ తరువాత రెండున్నర గంటలు ఎలా గడిచి పోయాయో తెలియదు. ఆనందం, ఆశ్చర్యం, అద్భుతం... అన్ని రసాలు ఒకదాని తరువాత ఒకటిగా వారిని ఆవహించాయి. అందమయిన డ్రస్సులు వేసుకున్న అమ్మాయిలు ఒంట్లో ఎముకలు లేనట్లు రకరకాల విన్యాసాలు చేస్తున్నారు. ఒక్క చక్రం ఉన్న సైకిల్ తొక్కుతున్నారు. గుర్రం మీద నిలబడి పల్టీలు కొడుతున్నారు. తీగ మీద నడుస్తున్నారు. ఇంద్రజాలికుడు వచ్చి మాయలు చేస్తున్నాడు. బావిలో బైకులు నడుపుతున్నారు. ఎక్కడో ఆకాశంలో ఉయ్యాల ఊగుతూ గాలిలో ఎగిరి ఒకరినొకరు అందుకుంటున్నారు. పులులు, సింహాలు రింగ్‌మాస్టర్ చెప్పినట్లు ఆడుతున్నాయి. ఏనుగులు దేవుడికి పూజ చేస్తున్నాయి. ఇక బఫూన్లయితే ప్రేక్షకులను తెగ నవ్విస్తున్నారు.

సర్కస్ పూర్తయి బయటకు వచ్చేటప్పటికి అర్ధరాత్రి అయింది.

ఇద్దరు ఊరి వైపు నడవటం మొదలు పెట్టారు. కొద్ది దూరం వచ్చాక, "ఒక్క నిమిషం ఆగరా! ఇక్కడ కూర్చో. నీతో మాట్లాడాలి..." అన్నాడు సాగర్. ఇంత అర్ధరాత్రి మాట్లాడే అంత ముఖ్య విషయం ఏమిటా అని ఆశ్చర్యపోతూనే రోడ్డు పక్క ఉన్న మైలు రాయి మీద కూర్చున్నాడు రాజు.

"నేను ఒక నిర్ణయానికి వచ్చానురా..." అన్నాడు సాగర్.

ఏమిటన్నట్లు చూశాడు రాజు.

"నేను సర్కస్లో చేరిపోతాను."

''నీకేం పిచ్చా? వాళ్లు నెలకొక ఊరు తిరుగుతారు. వాళ్ల జీవితాలకు స్థిరత్వం ఉండదు. పైగా ఎప్పుడు ఏ ప్రమాదం నెత్తి మీద పడుతుందో తెలియదు. నీకెందుకురా ఆ జీవితం?"

"ఆ అమ్మాయి కోసం..." అన్నాడు సాగర్.

''ఏ అమ్మాయి?'' ఏమీ అర్థం కాక

- పుట్టగంటి గోపీకృష్ణ

అయోమయంగా అడిగాడు రాజు.

"నడుస్తున్న గుర్రం మీద ఎక్కి ఏడు కప్పులు, సాసర్లు ఒక దాని మీద ఒకటి నెత్తి మీద పెట్టుకుని బ్యాలెన్స్ చేసింది చూడు ఆ అమ్మాయి..."

"అసలు ఆ అమ్మాయిది ఏ భాషో? ఇప్పటికే పెళ్లయిందేమో? అవన్నీ కుదిరినా, నీతో పెళ్ళికి ఆ అమ్మాయి ఒప్పుకుంటుందో లేదో... ఇవన్నీ తెలియకుండా సర్కస్‌లో చేరి ఏం చేస్తావ్?"

"అంత ఆలోచించి చెయ్యటానికి ఇదేమన్నా యుద్ధమా? తెల్లవారితే వాళ్లు వేరే ఊరు వెళ్లిపోతారు. ఆ అమ్మాయి తిరిగి నాకు కనిపించకపోవచ్చు..." అంటూ వెను తిరిగి సర్కస్ డేరాల వైపు నడవటం మొదలు పెట్టాడు.

చూస్తుండగానే కనుమరుగయిపోయిన సాగర్ నుండి దృష్టి మరల్చి, ఒక్కడే నడవటం మొదలు పెట్టాడు రాజు. తెల్లారేటప్పటికి సర్కస్ వాళ్ల చేత ఛీ కొట్టిచ్చుకుని వాడు ఇంటికి రావటం గ్యారంటీ అని కూడా అనుకున్నాడు.

ఇంకొద్ది దూరం నడిచాడో లేదో రోడ్డు దిగువన పొలాల్లో అలజడి వినిపించింది. కుతూహలం కొద్దీ ఆగాడు అతను. ఏదో గొడవ జరుగుతోంది. హఠాత్తుగా తుపాకీ పేలిన శబ్దం వినిపించింది.

భయపడి ముందుకు నడవబోతుంటే, "ఎవర్రా అది?'' అన్న మాట వినిపించింది. తనను పలుకరించేది ఎవరా అని చూస్తే కాలేజీలో సీనియర్ ఉన్నాడు అక్కడ.

"సర్కస్‌కు వచ్చి ఇంటికి వెళ్తున్నాను. ఈ సమయంలో నువ్వేంటి ఇక్కడ?" అడిగాడు రాజు.

"అన్నలు ఏదో పంచాయితీ చేస్తున్నారు. ఇటు ఎవరూ రాకుండా నన్ను కాపలా పెట్టారు..." చెప్పాడు సీనియర్.

"నువ్వు అన్నల్లో చేరావా? ఎలా ఉంది అక్కడ జీవితం?" ఈసారి కుతూహలం, ఆశ్చర్యం కలగలిపి అడిగాడు రాజు.

"జీవితం ఇప్పుడు ఎలా ఉన్నదన్నది ముఖ్యం కాదు. మనం అనుకున్న సమసమాజం వచ్చాక ఎలా ఉంటుందన్నది ఊహించుకో..."

అతని మాటలు పూర్తికాకముందే పొలాల్లో నుండి అన్నలు వచ్చారు. "ఎవర్రా వీడు?" అన్నారు రాజును చూసి.

"మనోడే అన్నా! కాలేజీలో నా జూనియర్..." పరిచయం చేశాడు సీనియర్.

"ఏరా! మాతో వస్తావా?" అడిగాడు వాళ్ల లీడర్.

ఒక్కొక్కసారి ఒక్కొక్క నిర్ణయం ఎందుకు తీసుకుంటారో తీసుకున్న వారికి కూడా తెలియదు. అలానే తల నిలువుగా ఊపాడు రాజు.

* * *

గదిలోకి నర్సు వచ్చింది. పెట్టినంత వేగంగా ట్యూబులు తీసేసి, శరీరం నుండి సూదులు

"దాదాపు ముప్ఫయి అయిదేళ్ల క్రితం నా స్నేహితుడు సాగర్ ఈ సర్కస్‌లో చేరతానని వెళ్లాడు. తరువాత ఏం జరిగిందో తెలియదు. ఇక్కడ ఆ పేరుతో ఎవరన్నా ఉన్నారా?" అడిగాడు రాజు. అతని మాటలు పూర్తికాక ముందే రాజును నిశితంగా చూశాడు ఆ వ్యక్తి. లేచి నిలబడి, "ఉరేయ్ రాజూ..." అంటూ రాజును గట్టిగా కౌగలించుకున్నాడు.

బయటకు తీసింది. "ఇక నువు వెళ్లొచ్చు..." అంది.

లేచి నిలబడ్డాడు రాజు. కొద్దిగా కళ్లు తిరుగుతున్నాయి. అలానే ఆసుపత్రి నుండి బయటకు వచ్చాడు. గత మూడున్నర దశాబ్దాలలో సాగర్ ఎన్నోసార్లు గుర్తుకు వచ్చాడు. వాడు సర్కస్‌లో చేరిపోయి ఉంటాడా? కోరుకున్న అమ్మాయిని పెళ్లి చేసుకుని ఉంటాడా? తనకు దొరకని అందమయిన జీవితాన్ని వాడయినా సాధించి ఉంటాడా? అన్న ప్రశ్నలు ప్రశ్నలుగానే మిగిలిపోయాయి. అజ్ఞాతం వీడి బయటకు వచ్చాక ఈ ట్రీట్మెంట్ కారణంగా స్వంత ఊరు వెళ్లలేదు. వెళ్లినా అక్కడ ఎవరన్నా గుర్తుపడతారా? అన్నది కూడా అనుమానమే. ఇప్పుడు మరోసారి రాయల్ సర్కస్ అన్న పేరు చూడగానే నిద్రాణంగా ఉన్న జ్ఞాపకాలు మళ్లీ ప్రాణం పోసుకున్నాయి.

తడబడే అడుగులతో ఎదురుగా ఉన్న మైదానం వైపు అడుగులు వేశాడు రాజు.

సర్కస్ డేరాలు నిలబెట్టటం పూర్తయింది. పూర్తి షోలు వేయటానికి అంతా తయారుగా ఉంది. పరిసరాలు గమనిస్తూ ఇంకొద్దిగా లోపలకు నడిచాడు.

మైదానం మధ్య ఎత్తుగా, పెద్దగా ఉన్న టెంటు ఎదురుగా ఒక టేబుల్ వేసుకుని కూర్చుని ఉన్నాడు ఒక వ్యక్తి. ఎత్తుగా, లావుగా ఉన్నాడు. అందరి మీద అజమాయిషీ చేస్తున్నాడు.

వెళ్లి అతని ఎదురుగా నిలబడ్డాడు రాజు.

అతను తలెత్తి చూసి, "ఎవరండీ మీరు? ఏం కావాలి?" అన్నాడు.

"ఒక చిన్న వివరం కావాలి..." అన్నాడు రాజు.

కూర్చోండి అంటూ ఎదురుగా ఉన్న కుర్చీ చూపించాడు అతను. తరువాత, "ఇప్పుడు చెప్పండి. ఏం కావాలి?" అన్నాడు.

"దాదాపు ముప్ఫయి అయిదేళ్ల క్రితం నా స్నేహితుడు సాగర్ ఈ సర్కస్‌లో చేరతానని వెళ్లాడు. తరువాత ఏం జరిగిందో తెలియదు. ఇక్కడ ఆ పేరుతో ఎవరన్నా ఉన్నారా?" అడిగాడు రాజు.

అతని మాటలు పూర్తికాక ముందే రాజును నిశితంగా చూశాడు ఆ వ్యక్తి. లేచి నిలబడి, "ఉరేయ్ రాజూ..." అంటూ రాజును గట్టిగా కౌగలించుకున్నాడు.

అయోమయంగా చూస్తున్న రాజుతో, "నేనేరా నీ సాగర్ని..." అన్నాడు అతను.

వారిద్దరు చాలాసేపు ఒకరినొకరు పట్టుకుని ఉండిపోయారు.

"నేను ఒకటి రెండు సార్లు మన ఊరు వచ్చాను. నీకోసం అడిగాను. కానీ నువ్వు అజ్ఞాతంలో ఉన్నావని చెప్పారు..." అన్నాడు సాగర్.

"అవును. అలవిమాలిన ఆదర్శాల పేరుతో ఒక జీవిత కాలం వృథా చేసుకున్నాను..."

"భార్యా, పిల్లలు..."

"ఎవరూ లేరు." అని ఒక్క క్షణం ఆగి, "నీ సంగతి ఏమిటి? నువు ఒక అమ్మాయిని ఇష్టపడి వెళ్లావుగా! తరువాత ఏం జరిగింది?"

"సర్కస్‌లో చేరటం పెద్దగా కష్టం కాలేదు. కానీ నాలాంటి అనాకారికి ఆ అమ్మాయిని ఒప్పించటం కష్టం అయింది. కానీ అది కూడా జరిగింది. మాకు పెళ్లయింది. ఇద్దరు పిల్లలు పుట్టారు."

"తను ఇక్కడే ఉంటుందా?"

"లేదు. కరోనా వచ్చి చనిపోయింది."

"అయ్యో! అయామ్ సారీ..."

"పర్లేదు..." అంటూనే ఎవరినో పిలిచి కాఫీ తెమ్మని చెప్పాడు. "నువు భోజనం కూడా ఇక్కడే చెయ్యాలి..." అన్నాడు.

"నీ పిల్లలు ఏం చేస్తున్నారు?"

"ఈ సర్కస్ ఎంతకాలం సాగుతుందో ఎవరికీ తెలియదు. ఇంతకు ముందులా ఎవరూ తమ పిల్లల్ని ఇక్కడే ఉంచెయ్యాలనుకోవటం లేదు. నేను కూడా నా పిల్లలను బోర్డింగ్ స్కూల్లో పెట్టి బాగా చదివించాను. ఇప్పుడు వాళ్లు మంచి ఉద్యోగాలు చేసుకుంటున్నారు." చెప్పాడు సాగర్.

సాగర్ కోరుకున్నట్లే రాజు ఆరోజు అక్కడే ఉన్నాడు. వారు ఇన్ని సంవత్సరాల ఎడబాటు

కారణంగా చెప్పుకోని ఎన్నో మాటలు చెప్పుకున్నారు.

"మతమనీ, కులమనీ మనుషుల మధ్య అడ్డు గోడలు లేని సమాజం కావాలని ఇన్నేళ్లు పోరాడావు. లోకంలో ఏమన్నా మార్పు కనిపించిందా?" అడిగాడు సాగర్ రాత్రి భోజనాలయ్యాక.

తల వంచుకున్న రాజు అడ్డుగా తల ఊపాడు. "నిజం చెప్పాలంటే ఈ అడ్డుగోడలు ఇప్పుడు మరింత ఎక్కువయ్యాయేమో..."

"కానీ నువు కోరుకున్న సమాజం నీ ముందే ఉంది. నువు గుర్తించటం లేదంతే..." అన్నాడు సాగర్.

అర్థం కానట్లు చూశాడు రాజు.

"మనిద్దరం ఒకే రోజు సమాజం నుండి విడివడి, రెండు ప్రపంచాలను ఎంచుకున్నాం. నీవు ఎంచుకున్న అడవి జీవితం సంగతి నాకు తెలియదు. కానీ, ఈ సర్కస్ ఎవరికీ అర్థం కాని మరో ప్రపంచం. ఇక్కడ నువ్వు నువ్వుగా స్వీకరించబడతావు. నీది ఏ మతం, ఏ కులం అని ఎవరూ అడగరు. నువు తెలుపా, నలుపా అని చూడరు. భాషతో అవసరం లేకుండా భావం ఒకరి నుండి ఒకరికి చేరుతుంది. అవసరంలో ఒకరి కోసం ఒకరు పాకులాడతారు. ఆపదలో ఒక తాటి మీద నిలబడతారు. వయసు ఇచ్చే అనుభవానికి గౌరవం, యవ్వనం ఇచ్చే ఉత్సాహానికి ప్రోత్సాహం దొరుకుతాయి. మనిషితో పాటు జంతువులకు కూడా సమాన గౌరవం దొరుకుతుంది..." అన్నాడు సాగర్.

ఒకసారి ఆలోచించి చూస్తే అది నిజమే అనిపించింది రాజుకి కూడా.

"ఇలాంటి ప్రపంచం నీకు మరెక్కడా దొరకదు. నువు కూడా మా సర్కస్‌లో చేరిపో రాజూ. నీ కోరిక కూడా తీరుతుంది..." అన్నాడు సాగర్.

"ఈ వయసులో నన్ను చేర్చుకునే మూర్ఖుడు ఎవరు?"

"నేనే!" అన్నాడు సాగర్ నవ్వుతూ. "ఈ సర్కస్ కంపెనీ ఓనర్ని నేనే. ఒకప్పుడు సర్కస్ అనేది లాభసాటి వ్యాపారం. జంతువులతో ప్రదర్శన నిషేధించి ప్రభుత్వం పెద్ద దెబ్బే కొట్టింది. గత రెండేళ్లుగా కరోనా మహమ్మారి వచ్చి అంతకంటే పెద్ద దెబ్బ కొట్టింది. ఇంతకు ముందు ఉన్న ఓనర్ నడపలేక వెళ్లిపోతుంటే నేను తీసుకున్నాను. మా పిల్లలు అప్పు చేసి మరీ నాకు సహకరించారు. నేను ఇది చేసింది లాభాల కోసం కాదు. దీని మీద ఆధారపడి ఉన్న వారి జీవనోపాధి పోకుండా..."

"అయినా నా అనారోగ్యంతో..."

అతని మాటల్ని మధ్యలో అడ్డుకుంటూ, "రేపే ఆసుపత్రికి వెళ్దాం. నీకు నా కిడ్నీ ఇస్తాను. త్వరగా మామూలు మనిషివి అవుతావు..." చాలా సింపుల్గా చెప్పాడు సాగర్.

నీటితో కళ్లు నిండి పోతుంటే ఏం మాట్లాడాలో తెలియక నిలబడి పోయాడు రాజు.

"ఈ ప్రపంచంలో నువు కోరుకున్న సిద్ధాంతాలు నువు బ్రతికి ఉండగా ఆచరణలోకి వస్తాయన్న ఆశ లేదు. కానీ నా సర్కస్‌లో మాత్రం నువు కోరుకున్న ప్రతిదీ ఉంది. ఛాయిస్ నీదే..." అన్నాడు సాగర్.

"నేను ఏ పని చేయగలను?" తన అంగీకారాన్ని పరోక్షంగా చెప్తూ అన్నాడు రాజు.

"బయటి ప్రపంచంలో మనల్ని బఫూను అంటే అవమానంగా ఫీల్ అవుతాం. కానీ ఇక్కడ అది కూడా గౌరవప్రదమే. నేను అదే పని చేస్తున్నాను. నువ్వూ అదే చేద్దువు. నిజం చెప్పాలంటే మనలాంటి వారికి అదే తగిన పని..." అన్నాడు సాగర్.

భాషతో అవసరం లేకుండా భావం ఒకరి నుండి ఒకరికి చేరుతుంది. అవసరంలో ఒకరి కోసం ఒకరు పాకులాడతారు. ఆపదలో ఒక తాటి మీద నిలబడతారు. వయసు ఇచ్చే అనుభవానికి గౌరవం, యవ్వనం ఇచ్చే ఉత్సాహానికి ప్రోత్సాహం దొరుకుతాయి. మనిషితో పాటు జంతువులకు కూడా సమాన గౌరవం దొరుకుతుంది..." అన్నాడు సాగర్.

వచ్చేవారం కథ..
జీవగడియారం - సరసి

FORM IV

(See Rule 8)

The Registration of Newspapers (Central) Rules, 1956.

Place of Publication	:	HYDERABAD
Periodicity of Publication	:	WEEKLY
Printer's Name	:	**Nagol Sreenivas Reddy**
Nationality	:	INDIAN
Address	:	10-3-304/13, C/o Ashwini Poly Clinic, Humayun Nagar, Hyderabad-500 028. Telangana.
Publisher's Name	:	**Nagol Sreenivas Reddy**
Nationality	:	INDIAN
Address	:	10-3-304/13, C/o Ashwini Poly Clinic, Humayun Nagar, Hyderabad-500 028. Telangana.
Editor's Name	:	**Dr. Goparaju Narayana Rao**
Nationality	:	INDIAN
Address	:	Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli Kachiguda, HYDERABAD - 500 027.
Names and Address of indivi duals who own the news paper and partners or Shareholders holding more than one percent of the total capital	:	**JAGRITI PRAKASHAN TRUST(Regd.)** Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli Kachiguda, HYDERABAD - 500 027.

1. I Nagol Sreenivas Reddy hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

1-3-2024 Sd/-

HYDERABAD Publisher

అవినీతి కేసులలో ఎవరూ అతీతులు కారు

అవినీతికి సంబంధించిన ఆరోపణలు, దర్యాప్తులు తమ మీద జరిగినప్పుడు రాజకీయ కక్షతో ప్రభుత్వం తమను వేధిస్తోందంటూ కేకలు వేసి, ఆరోపణలు చేసే ప్రతిపక్షాలకు సుప్రీం కోర్టు వాతపెట్టింది. అవినీతి విషయంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు ఆకాశంలోంచి ఊడిపడలేదని, వారు చట్టానికి అతీతులు కానే కాదనే విషయాన్ని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. సభలో ఓటు వేసేందుకు కానీ, ప్రశ్న లేదా ఉపన్యాసం ఇచ్చేందుకు కానీ లంచం తీసుకున్నట్టు నేరారోపణలు ఎంపీ లేదా ఎమ్మెల్యేపై వచ్చినప్పుడు వారు చట్టం నుంచి మినహా యింపు కోరలేరంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో తృణమూల్ ఎంపీ మహువా మొయిత్రా మొదలుకొని పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇరుకున పడ్డారనే విషయం వేరే చెప్పనవసరం లేదు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు జడ్జీల ధర్మాసనం తమ తీర్పును వెలువరిస్తూ శాసన సభ్యులకు గల చట్టపరమైన పరిరక్షణలు అవినీతి కేసులలో ఎలా వర్తింపు కావో వివరించి, ఎవరికీ ఎటువంటి సందేహం లేకుండా చేశారు.

తీర్పు వెలువడిన వెంటనే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ, 'స్వాగతం! గౌరవ సుప్రీం కోర్టు ఇచ్చిన ఈ గొప్ప తీర్పు అవినీతిరహిత రాజకీయాలను ఖరారు చేయడమే కాక న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు విశ్వాసాన్ని పెంపొందిస్తుంది' అంటూ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'పై పోస్ట్ చేశారు. ఇప్పటికే మోదీ నేతృత్వంలో ప్రభుత్వం, సంస్థలు అవినీతిపై చేస్తున్న యుద్ధానికి ఈ తీర్పు మద్దతునివ్వనుండగా, అవినీతికి పాల్పడిన, పడుతున్న ప్రతిపక్ష నేతల గుండె వేగాన్ని పెంచుతోంది. ఈ తీర్పును కాంగ్రెస్ పార్టీ కూడా ఆహ్వానించింది. పార్టీ అధికార ప్రతినిధి అభిషేక్ మనుసింఘ్వి, ఇది ఒక మంచి అడుగు అని, ఈ పని ఎప్పుడో చేయవలసినదంటూ పేర్కొన్నారు.

సదుద్దేశంతో రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 105-194ను అడ్డుపెట్టుకొని ఎంపీలు, ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతూ చట్టానికి చిక్కకుండా పెద్దమనుషులుగా చెలామణీ అయిపోతున్నారు. వాస్తవానికి, తమపై చట్టపరమైన చర్య తీసుకుంటారన్న భయం లేకుండా పని చేయడం, నిర్భయంగా అభిప్రా యాలను వ్యక్తం చేయడం కోసం ఈ ఆర్టికళ్లను రాజ్యాంగంలో పొందువరిచారు. ఈ నిబంధనలు వారికి వాక్‌స్వాతంత్ర్యాన్ని ఇవ్వడమే కాకుండా, సభలో వారు చేసిన వ్యాఖ్యలకు లేదా పార్లమెంటులో లేదా తాను సభ్యుడిగా ఉన్న హౌజ్ కమిటీలో తనకు నచ్చినట్టు స్వతంత్ర ఆలోచనతో ఓటు వేసిన సందర్భంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం నుంచి కాపాడతాయి.

ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ ఉ పయోగించుకున్నంతగా ఈ వాక్‌స్వాతంత్ర్యాన్ని మరెవరూ ఉపయోగించుకొని ఉండరు. తాను ప్రధాని నరేంద్ర మోదీపై నిరూపించలేని ఆరోపణలు, నేలబారు వ్యాఖ్యలు చేయాలనుకున్నప్పుడు అర్జెంటుగా శాసనసభ సమావేశాన్ని ఏర్పాటు చేసి, నోటికి వచ్చినట్టు మాట్లాడడానికి కారణం ఈ నిబంధనల దన్ను చూసుకునే అన్నది మనకు తెలిసిందే. సభలో చేసిన వ్యాఖ్యలపై ఎంపీ లేదా ఎమ్మెల్యే పరువు నష్టం దావాను ఎదుర్కోనవసరం లేదు. వారు ఏదైనా అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసినప్పుడు కోర్టులు కాకుండా శాసనసభా స్పీకర్ చర్య తీసుకుంటారు.

శాసనసభ్యులు చెలరేగిపోవడానికి కారణమైన తీర్పు

దాదాపు మూడు దశాబ్దాల కింద, 1993లో నాటి ప్రధాని పివి నరసింహారావు ప్రభుత్వానికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినప్పటి ఘటనకు సంబంధించిన కేసులో వచ్చిన తీర్పే రాజకీయ నాయకులు క్రమశిక్షణ లేకుండా

వ్యవహరించడానికి కారణమైంది. నాడు ఆయనది మైనార్టీ ప్రభుత్వం. దానిని కూలగొట్టాలని అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు ఆయన ప్రభుత్వం అత్యంత స్వల్ప మెజారిటీతో విజయం సాధించింది. కాగా, ఒక ఏడాది తిరగగానే ఝార్ఖండ్ ముక్తి మోర్చా పార్లమెంటు సభ్యులు ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు వేసేందుకు నోట్లు తీసుకున్నారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. దీనితో కేసు సుప్రీంకోర్టుకు వెళ్లడం, ఐదేళ్ల అనంతరం అంటే 1998లో సుప్రీం తీర్పును వెలువరించడం జరిగాయి. నాడు సుప్రీం ఇచ్చిన తీర్పు ప్రకారం, ఎంపీలు, ఎమ్మెల్యేలు తాము ఇచ్చిన మాటకు కట్టుబడి ఓటు వేస్తే ఆ సందర్భంగా వారు చేసిన అవినీతి నుంచి మినహాయింపు ఉంటుందని, వారు శిక్షార్హులు కారని, 3:2 మెజారిటీతో తీర్పును కోర్టు వెలువరించింది.

సరిగ్గా, ఈ తీర్పునే జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పక్కకు పెట్టింది. తాము పివి నరసింహారావు కేసులో తీర్పుతో ఏకీభవించడం లేదని, ఓట్లు వేసేందుకు నోట్లు తీసుకున్న ఎంపీలకు మినహాయింపును ఇచ్చిన కేసును ఓవర్ రూల్ చేస్తున్నామని, ఏకగ్రీవంగా స్పష్టం చేసింది. పైగా, 1998లో ఇచ్చిన తీర్పు ఫలితంగా, లంచం తీసుకుని, ఇచ్చిన మాట ప్రకారం ఓటు వేసిన చట్టసభ సభ్యుడి సభ్యత్వాన్ని ఒకవైపు పరిరక్షిస్తూ, లంచం తీసుకున్నా స్వతంత్రంగా ఓటు వేసిన వ్యక్తిని శిక్షించడమన్నది సరికాదని, ఇది 'వైరుధ్య పరిస్థితి' సృష్టిస్తుందని తాము భావిస్తున్నామని ధర్మాసనం పేర్కొంది.

కొత్త తీర్పు ఏం చెబుతోంది

లంచం తీసుకోవడం అనేది స్వతంత్రంగా చేసే నేరమని పేర్కొంటూ, శాసనసభ్యుడు పార్లమెంటులోనో లేదా అసెంబ్లీలోనో చేసేదానితో దానికి సంబంధం ఉండదని కోర్టు స్పష్టం చేసింది. కనుక శాసనసభ్యులకు దీని నుంచి మినహాయింపు ఉండదని పేర్కొంది. ఆర్టికల్ 105 -194 శాసనసభ్యులను లంచం కేసులలో కాపాడలేవని, ఎందుకంటే, అవినీతికి, శాసనసభ్యులుగా వారి విధులకు సంబంధం ఉండదని స్పష్టం చేసింది. అటువంటి వారికి రక్షణ కల్పించడమంటే చట్టం నుంచి అనియంత్రిత మినహాయింపును పొందే ఒక వర్గాన్ని సృష్టించినట్టవుతుందని కోర్టు హెచ్చరించింది.

శాసనసభ్యులు అవినీతికి, లంచాలకు పాల్పడదమన్నది భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య పనితీరును ధ్వంసం చేస్తుందని ధర్మాసనం అప్రమత్తం చేసింది. ఆర్టికల్ 105ను చర్చకు తగిన వాతావరణాన్ని ఏర్పరచి, నిర్వహించే లక్ష్యంతో చేసిందని, కానీ ఒక సభ్యుడు సభలో ప్రశ్న వేసేందుకు లేదా ఉపన్యసించేందుకు లంచం తీసుకుంటే, ఈ వాతావరణం దెబ్బతింటుందని పేర్కొంది.

కాగా, 2008లో, 2015లో ఓటుకు నోటు కేసులు సంచలనం సృష్టించిన విషయం మనందరికీ తెలిసిందే. యూపీఏ ప్రభుత్వ కాలంలో, భారత్ -యుఎస్ అణు ఒప్పందం విషయంలో సీపీఎం నేతృత్వంలోని లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వానికి తమ మద్దతును ఉపసంహరించుకున్నప్పుడు, సభలో తమ మెజారిటీని రుజువు చేసుకోవలసి ఉన్న సందర్భంలో జులై 22, 2008లో ఓటు వేయడానికి బీజేపీ ఎంపీలకు లంచం ఇచ్చారనే వదంతులు షికార్లు చేశాయి.

ఇటువంటి కేసే మరొకటి 2015లో తెలంగాణలో చోటు చేసుకుంది. ఈ అవినీతి వ్యవహారంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన టీడీపీ నాయకుల జోక్యం ఉంది. తెలంగాణ శాసన మండలికి 2015లో జరిగిన ఎన్నికలలో తమకు ఓటువేయాలని కోరుతూ నామినేటెడ్ ఎమ్మెల్యే ఎల్విస్ స్టీఫెన్‌సన్‌కు డబ్బు ఇవ్వ జూపిన వీడియో బయటకు రావడం సంచలనమైంది. దీనితో నాడు తెలుగుదేశం ఎమ్మెల్యేగా ఉన్న రేవంత రెడ్డిని తెలంగాణ పోలీసులు అరెస్టు చేశారు. రూ. 50 లక్షలు స్టీఫెన్‌సన్‌కు ఇవ్వచూపాడన్న ఆరోపణతో ఈ అరెస్టు జరిగింది. ఇదంతా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన కుట్ర అంటూ తెలుగుదేశం అధినేత విరుచుకుపడ్డ విషయాన్ని చూశాం. కాగా, తగిన ఆధారాలు లేకపోవడంతో రాష్ట్ర హైకోర్టు రేవంతరెడ్డికి, మరో ఇద్దరికీ బెయిల్ ఇచ్చింది. ★



భారత రాజకీయ కుటుంబాల కథ

కుటుంబ పాలన అంటూ పదే పదే ఎందుకు మాట్లాడుతున్నారు కొందరు! అందులో తప్పేమిటి? నలుగురు పిల్లలు ఉంటే అందులో ఒకరు రాజకీయాలలోకి రావాలని ఉబలాటపడితే, పిల్లల సరదా తీర్చడానికి తండ్రి కాస్త లైన్ క్లియర్ చేస్తే అదే పెద్ద తప్పిదమా? దీనికే ఇంత రాద్ధాంతం చేయాలా? మీకు కుటుంబం లేదని, మీకు అలా వారసుల బాధ లేదని, మిగిలిన వాళ్లకి కూడా ఉండకూడదని అనడం ఏమి న్యాయం? అన్న పద్ధతిలో నిలదీసింది పట్నాలో జరిగిన ఇండీ కూటమి. ఫిబ్రవరి 4న జరిగిన ఈ సమావేశం చరిత్రాత్మకంగా నిలిచిపోతుంది. జన విశ్వాస్ మహా ర్యాలీ దీని పేరు. పట్నాలోని గాంధీ మైదాన్‌లో జరిగింది. మిగిలిన వారు ఏం మాట్లాడారో, ఎంత మాట్లాడారో మీడియా పట్టించుకోలేదు. ఎందుకంటే ఆర్‌జేడీ అధినేత, బిహార్ మాజీ ముఖ్యమంత్రి దాణా కుంభకోణం ఫేం లాలూ ప్రసాద్ యాదవ్ ఉపన్యాసం జాతిని తిట్టి లేపే విధంగా ఉంది. ఆయన మాటలే మీడియా అంతటా ప్రతిధ్వనించాయి.

అది కుటుంబ పాలన.. మీది కుటుంబ పాలన, విపక్షాలన్నీ కుటుంబ పాలన బాధితులే అంటూ ప్రధాని నరేంద్ర మోదీ విపక్షాల వారిని తరచు విమర్శించడం లాలూ యాదవ్‌కు బొత్తిగా నచ్చలేదు. నరేంద్ర మోదీకి కుటుంబం లేకపోతే దానికి మేమా బాధ్యులం అంటూ ఎలాంటి శషభిషలు లేకుండా నిండు సభలో ప్రశ్నించారాయన. ఇక్కడ లాలూ ఘోష ఏమిటీ అంటే మోదీకి కూడా కుటుంబం ఉండి ఉంటే, సంతానమూ ఉండేది, కాబట్టి సహజంగానే సదరు సంతానం రాజకీయాలలోకి వస్తామని కాళ్లకి అడ్డం పడేది. చేసేదేమీ లేక మోదీ కూడా సంతానాన్ని రాజకీయాలలోకి తీసుకురాక తప్పేదా అన్నదే. ఈ మాటలు అంటున్నప్పుడే లాలూలో ఇంకాస్త ఆవేశం పెల్లుబుకింది? ఈ మాట కంటే తిక్క హఠాత్తుగా ముదిరిందనడం సబబు. ఆ ఆవేశంలో, అసలు నీకు పిల్లులు ఎందుకు లేరో చెప్పాలి? అని కూడా అరిచారు. కాపురం చేయని వ్యక్తికి పిల్లలు ఎలా ఉంటారు లాలూజీ!



ప్రతిసారి రామాలయం కట్టానని మోదీ చెప్పుకుంటున్నారు (నిజమా! అలా మోదీ ఎప్పుడు చెప్పారు?). మోదీ ఏం చెప్పుకున్నా, అసలు ఆయన నికార్సయిన హిందువే కాదు అని ఒక మహా రహస్యాన్ని లాలూ భారతజాతి ముందు విప్పారు. ఎందుకు నకిలీ హిందువూ అంటే తల్లి మరణించినప్పుడు మోదీ శిరోముండనం చేయించుకోలేదట. తల్లి చనిపోతే శిరోముండనం చేయించుకోని వాడు కూడా ఓ హిందువేనా అన్నది లాలూ లాజిక్. ఎక్కువ మంది పిల్లలు ఉన్నవాళ్లకి మోదీ మాటలు ఎంత బాధిస్తాయో కదా అన్నట్టు చెప్పారాయన. బిహార్ ఎందరికో గొప్పవారికి జన్మనిచ్చింది. వారు ఈ గాంధీ మైదాన్ నుంచే దేశాభ్యుదయానికి పిలుపునిచ్చారని గుర్తుచేశారు. ఇవాళ బిహార్ ఏమి ఆలోచిస్తుందో రేపు భారతదేశం అదే ఆలోచిస్తుందని ఆయన కొత్త విషయం చెప్పారు. కానీ అదృష్టం, దాణా కేసులో భారతదేశం అలా చేయలేదు. అది లాలూ గుర్తించాలి. మనమంతా సంతోషించాలి. నిజానికి ఈ కార్యక్రమానికి మమతా దీదీ రాలేదు కాబట్టి సరిపోయింది. వస్తే పెద్ద రగడే జరిగేది.చీలిన ఇండీ ఈ ఉపద్రవాన్ని తప్పించినందుకు ఆనందిద్దాం. 'ఇవాళ బెంగాల్ ఏమి ఆలోచిస్తే రేపు భారత్ అదే ఆలోచిస్తుంది' అని కదా! దీనిని మీరు హైజాక్ చేస్తే ఎలా! అందుకే విపక్షాల మధ్య పొసగడం లేదు అని దీదీ ఎదురుదాడికి దిగేవారే.

బిహార్ ఆలోచించినట్టు భారతదేశం ఆలోచించే అవకాశమే లేదు. ఎందుకంటే లాలూ ప్రసాద్ మిగిలిన చోట్ల పుట్టలేదు. ఆయన శైలే వేరు. సినిమా భాషలో ఆయన రూటే వేరు. కొద్దికాలం క్రితం ఒక చెణుకు చెలామణిలో ఉండేది. ఒకసారి జపాన్ వాళ్లు మీ బిహార్‌ను మా చేతిలో పెడితే నాలుగేళ్లలో టోక్యోలో మార్చేస్తాం అన్నారట. ఎంతయినా లాలూ చమత్కారం, అందులో వేగం అసాధారణం. మీరు టోక్యోని మా చేతిలో పెడితే రెండు వారాలలో మా బిహార్‌లా మార్చేస్తాం అన్నారట. ఈ మాటలు చెప్పడమంటే నాయకమ్మన్యులు ఘనత చెప్పడమే. సాధారణ ప్రజల గురించి కాదు. అలాగే ఒకసారి పట్నాలో కార్ల షోరూమ్ ప్రారంభోత్సవానికి లాలూని పిలిచారట. ప్రారంభోత్సవం అయిన తరువాత ఒక కారు–ఖరీదైనదే సుమా–లాలూకు కానుకగా ఇచ్చారట కంపెనీ వారు. ఏమిటి లంచమా? అని నిలదీశారట లాలూ. అబ్బే అలా అనుకోవద్దు కావాలంటే ఒక యాభయ్ రూపాయలు ఇవ్వండి అదే మేమిచ్చిన కారుకు మీరు చెల్లించే మూల్యం అన్నారట. వెంటనే లాలూ జేబులో నుంచి వంద రూపాయల కాగితం తీసి ఇచ్చి సాయంత్రం రెండు కార్లు మన ఇంటి దగ్గర పార్కు చేయించండి అని చెప్పాడట.

మోదీ కుటుంబం వ్యాఖ్య మీద ప్రతిస్పందన తీవ్రంగానే వచ్చింది. దీనికి లాలూ ప్రసాద్ తనయుడు, మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ సమాధానం ఇచ్చారు. మా నాన్న అన్నదాంట్లో తప్పేముంది అంటారాయన. దీనికి ఉపోద్ఘాతంగా తేజస్వీ అన్నమాట చెప్పుకోదగినది. మా నాన్న వ్యాఖ్యలు బీజేపీని ఇంతగా కదిలించినందుకు ముందు నాకు చాలా సంతోషంగా ఉంది అన్నారాయన. మోదీ చాలా మాట్లాడతారు. కానీ నిరుద్యోగం గురించి ఎందుకు మాట్లాడరు? పెరిగిపోతున్న పేదరికం గురించి ఎందుకు పెదవి విప్పరు? అని ఉప ప్రశ్నలు వేశారు తేజస్వీ. దేశంలో ఉన్న 140 కోట్లమంది తన కుటుంబ సభ్యులేనని చెప్పుకున్న మోదీ ఆందోళనకు దిగిన రైతులను ఎందుకు అణచివేస్తున్నారు అంటూ ప్రశ్నించారు. నిజమే కదా! తల్లి చనిపోతే శిరో ముండనం చేయించుకోవాలి. మోదీ చేయించుకోలేదు. అన్నట్టు గెడ్డం కూడా తీయించాలి. అదీ చేయలేదు అంటారు తేజస్వీ. ఆఖరికి సంప్రదాయం కాబట్టి తన కుమార్తెకు కూడా తాను శిరో ముండనం చేయించానని ఆయన చెప్పారు. మాకు హిందుత్వ తెలియదన్నట్టు, అంతా బీజేపీదే అన్నట్టు చెబుతున్నారు కానీ, తమది కూడా సంప్రదాయ హిందూ కుటుంబమేనని ఆయన ప్రకటించారు. మా ఇంట్లోనే ఉన్న దేవుడి గుడిలో రోజూ ఉదయం, సాయంత్రం కూడా హారతి ఇస్తారని తెలియచేశారు.

ఈ సమావేశానికి కాంగ్రెస్ మహా నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సమాజ్‌వాదీ నాయకుడు అఖిలేశ్ కూడా హాజరయ్యారు. మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకే ఊతమిస్తున్నదని రెండువేల ఒకటో సారి గర్జించారు రాహుల్. పెద్ద నోట్ల రద్దు, జీఎస్‌టీ వల్ల చిన్న తరహా వ్యాపారులు నష్టపోతున్నారని వాపోయారు. అమృతకాల్ అనేది ఏదైతే ఉందో అది బీజేపీ పాలన ముగిసిన తరువాత మాత్రమే వస్తుందని సీపీఎం నేత సీతారాం ఏచూరి, అఖిలేశ్ కోరస్‌గా అన్నారు.

మోదీ శైలి తెలిసి కూడా ఇలాంటి వ్యాఖ్యలు ఎందుకు చేయడం? పాపం ఇప్పుడు ఇండీ కూటమిని చూస్తే జాలి లాంటిదేదో వేస్తుంది. మన అదిలాబాద్ సభలోనే మోదీ నాకు కుటుంబం లేకపోవడం ఏమిటి? 140 కోట్ల మంది భారతీయులు నా కుటుంబమే అని కరతాళ ధ్వనుల మధ్య ప్రకటించారు. తామంతా మోదీ పరివార్ అంటూ ప్రతి బీజేపీ నాయకుడు ఒక ట్వీట్ పెట్టాడు. ఆఖరికి మోదీ వీరాభిమాని, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని కూడా నేను సైతం అంటూ మోదీ పరివార్ సభ్యురాలిగా ట్వీట్ చేశారు.

ఇవన్నీ వేరు, బీజేపీ అధికార ప్రతినిధి, రాజ్యసభ సభ్యుడు సుధాంశు త్రివేది ఇచ్చిన రిటార్ట్ ఒకటీ వేరు. అయ్యా లాలూగారూ! భక్తులకే వారసత్వం వస్తుంది తప్ప, కొడుకులకు కాదు అని గుర్తు చేశారు త్రివేది. ఎలాగంటే దేశం నిండా రాముడి భక్తుడు ఆంజనేయస్వామికి గుడులు ఉంటాయి. కానీ రాముడి కుమారులు కుశలవులకు ఎక్కడైనా ఆలయాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. సామాజిక సంబంధాలలో గురు శిష్య సంబంధం ఉంది కానీ, తండ్రి కొడుకుల సంబంధం కుటుంబానికే పరిమితమై ఉంటుంది కదా అని త్రివేది గుర్తు చేశారు. అయినా ఇవన్నీ లాలూ ప్రసాద్‌కీ, అఖిలేశ్‌కి, రాహుల్‌కి ఎలా అర్థమవుతాయి? రాహుల్ ముత్తాత ఈ దేశ తొలి ప్రధాని. నానమ్మ మూడో ప్రధాని. తండ్రి నాలుగో ప్రధాని. ఈ సత్సంప్రదాయం తప్పితే అరిష్టం కాదూ అనుకుంటున్నారు వారంతా. అలాగే లాలూ వారసునిగా తేజస్వీ యాదవ్ లైన్‌లో ఉన్నాడు. ములాయం వారసుడిగా అఖిలేశ్ కొంతకాలం చక్రం తిప్పి ప్రస్తుతం విశ్రాంతిలో ఉన్నాడు. ఇలాంటి జాగ్రత్త, ముందుచూపు మోదీకి లేకపోతే మాదా తప్పు అంటున్నారు ఇండీ సభ్యులు. అదే పట్నా ర్యాలీ ఫలశ్రుతి.

– జాగృతి డెస్క్

భారత క్రికెట్‌కు గత పుష్కరకాలంగా అరుదైన విజయాలు, అసాధారణ రికార్డులు అందిస్తూ వచ్చిన స్పిన్ మాంత్రికుడు రవిచంద్రన్ అశ్విన్ ఓ అరుదైన ఘనత సాధించాడు. తొమ్మిది దశాబ్దాల భారత టెస్టు చరిత్రలో వంద టెస్టుల మైలురాయిని చేరిన 14వ క్రికెటర్‌గా నిలిచాడు.

భారత క్రికెట్ 'చక్రధారి' రవిచంద్రన్ అశ్విన్!

క్రికెట్ ఓ నిరంతర ప్రవాహం. వచ్చే ఆటగాళ్లు వస్తుంటే, పోయే ఆటగాళ్లు పోతున్నా తమకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకోడం ద్వారా చరిత్రలో నిలిచిపోయేవారు అతికొద్దిమంది మాత్రమే ఉంటారు. అలాంటి వారిలో నేటితరం భారత క్రికెట్ స్పిన్ ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ప్రపంచ క్రికెట్లోకి తమిళనాడు నుంచి దూసుకొచ్చిన మేటి స్పిన్ జాదూ అశ్విన్ గత 13 సంవత్సరాలుగా ఇటు బ్యాటుతోనూ అటు బంతితోనూ ఎన్నో అరుదైన రికార్డులతో పాటు భారతజట్టుకు పలు అపురూప విజయాలు అందించాడు.

అమ్ములపాదిలో విలక్షణ అస్త్రాలు...

జానూ పటేల్, ఇరాపల్లి ప్రసన్న, ఎన్ .వెంకట్రాఘవన్, హర్భజన్ సింగ్ లాంటి ఎందరో గొప్పగొప్ప ఆఫ్ స్పిన్ బౌలర్లను అందించిన భారత స్పిన్ వారసత్వాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్న ఘనత 37 సంవత్సరాల అశ్విన్ కు మాత్రమే దక్కుతుంది. సంప్రదాయ ఆఫ్-బ్రేక్‌లతో క్యారమ్ బాల్, దూస్రా, టాప్ స్పిన్నర్ లాంటి విలక్షణ అస్త్రాలను మిళితం చేస్తూ ప్రపంచ మేటి బ్యాటర్లను బోల్తా కొట్టించిన ఘనుడు అశ్విన్. భారత్‌కు కేవలం తన ఆల్ రౌండ్ ప్రతిభతోనే గొప్పగొప్ప విజయాలు అందించిన మొనగాడు.భారత క్రికెట్ మక్కా ఈడెన్ గార్డెన్స్ వేదికగా 2011లో తన టెస్టు కెరియర్ ప్రారంభించిన అశ్విన్ గత 13 సంవత్సరాల కాలంలో భారత నంబర్ వన్ స్పిన్నర్‌గా నిలుస్తూ వచ్చాడు.

క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

ప్రస్తుత సిరీస్‌లోని నాలుగో టెస్టు వరకూ ఆడిన 99 మ్యాచ్‌ల్లో అశ్విన్ 507 వికెట్లు పడగొట్టడం ద్వారా అత్యధిక వికెట్లు పడగొట్టిన భారత టెస్ట్ రెండో బౌలర్‌గా ఇప్పటికే అనీల్ కుంబ్లే (610 వికెట్ల) తర్వాతి స్థానంలో నిలిచాడు. రాంచీ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టిన అశ్విన్‌కు 35సార్లు ఓ ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టిన రికార్డు సైతం ఉంది.

ధర్మశాల వేదికగా అశ్విన్ వందోటెస్టు....

అశ్విన్ ధర్మశాల వేదికగా 100వ టెస్టుమ్యాచ్ ఆడుతూ గతంలో ఇదే ఘనత సాధించిన మరో 13 మంది భారత దిగ్గజ క్రికెటర్ల సరసన నిలిచాడు. శత టెస్టులు ఆడిన భారత 14వ క్రికెటర్‌గా రికార్డుల్లో చేరాడు. సంప్రదాయ టెస్టు చరిత్రలో అత్యధికంగా 200 టెస్టులు ఆడిన ప్రపంచ రికార్డు మాస్టర్ సచిన్ టెండుల్కర్ పేరుతో ఉంది. 163 టెస్టులతో రాహుల్ ద్రావిడ్, 134 టెస్టులతో వీవీఎస్ లక్ష్మణ్, 132 టెస్టులతో అనీల్ కుంబ్లే, 131 టెస్టులతో కపిల్ దేవ్ మొదటి ఐదుస్థానాలలో కొనసాగుతున్నారు.

125 టెస్టులతో సునీల్ గవాస్కర్, 116 టెస్టులతో దిలీప్ వెంగ్ సర్కార్, 113 టెస్టులతో సౌరవ్ గంగూలీ, 105 టెస్టులతో ఇశాంత్ శర్మ, 103 టెస్టులతో హర్భజన్ సింగ్, 103 టెస్టులతో చతేశ్వర్ పూజారా, 103 టెస్టులతో వీరేంద్ర సెహ్వాగ్ వందటెస్టుల క్లబ్‌లో చేరిన భారత క్రికెటర్లుగా ఉన్నారు.

ఇంగ్లండ్ ప్రత్యర్థిగా 100 వికెట్లు, 1000 పరుగుల రికార్డు.:

ఇంగ్లండ్ ప్రత్యర్థిగా 100 వికెట్లు , 1000 పరుగులు సాధించిన భారత ఏకైక బౌలర్ గా అశ్విన్ రికార్డు నెలకొల్పాడు. తన కెరియర్ లో 200 మందికి పైగా ఎడమచేతి వాటం బ్యాటర్లను పడగొట్టిన ఘనత సైతం అశ్విన్ కు ఉంది.

వందోటెస్టు ఆడే సమయానికే ముత్తయ్య మురళీధరన్ 584 వికెట్లు పడగొడితే, అశ్విన్ 507 వికెట్లతో 51.3 స్ట్రయిక్ రేట్ నమోదు చేశాడు. అశ్విన్ సాధించిన మొత్తం 507 వికెట్లలో 214 మందిని క్లీన్ బౌల్డ్ చేయడం ద్వారాను, 113 మందిని ఎల్బీడబ్లుగాను పడగొట్టాడు. 74 మందిని డకౌట్లుగా అవుట్ చేసిన రికార్డు సైతం అశ్విన్ కు మాత్రమే సొంతం. కొత్తబంతితో భారత బౌలింగ్ ను ప్రారంభించిన సమయంలో అశ్విన్ 44 టెస్టుల్లో 170 వికెట్లు సాధించాడు.

సొంతగడ్డపై అశ్విన్ విశ్వరూపం...

స్వదేశంలో ఆడిన టెస్టు సిరీస్‌ల్లో అశ్విన్ విశ్వరూపమే ప్రదర్శించాడు. భారతగడ్డపై ఆడిన 59 టెస్టుల్లో 44 విజయాలు అందించాడు. భారత్ కేవలం ఆరు పరాజయాలు మాత్రమే చవిచూసింది. విదేశీగడ్డపై భారత్ సాధించిన 23 టెస్టు విజయాలలోనూ అశ్విన్ తనవంతు పాత్ర నిర్వర్తించాడు. భారత్ సాధించిన 58 విజయాలలో అశ్విన్ 354 వికెట్లు పడగొట్టాడు. ప్రతి 43 బంతులకూ ఓ వికెట్ చొప్పున సాధించడం విశేషం. 2012-13 తర్వాత నుంచి స్వదేశంలో భారత్ ఆడిన 20 సిరీస్‌ల్లో అశ్విన్ పాల్గొనడం ద్వారా అశ్విన్ 30.41 సగటుతో 3.95 ఎకానమీ నమోదు చేశాడు.

అశ్విన్ తన 13 సంవత్సరాల టెస్ట్ కెరియర్‌లో ఏడాదికి 50కి పైగా వికెట్లు నాలుగు క్యాలెండర్ సంవత్సరాలలో సాధించాడు. 2015లో 62, 2016లో 72 వికెట్లు, 2017లో 56 వికెట్లు, 2021లో 54 వికెట్లు సాధించిన రికార్డు అశ్విన్‌కు మాత్రమే సొంతం. టెస్టు క్రికెట్లో 5 వికెట్లు పడగొట్టడంతో పాటు సెంచరీలను మూడుసార్లు నమోదు చేసిన భారత ఏకైక ఆఫ్ స్పిన్నర్ అశ్విన్ మాత్రమే. తొమ్మిదిసార్లు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు అందుకొన్నాడు. టెస్టు క్రికెట్లో అత్యంత వేగంగా 50, 100, 150, 200, 250, 300, 350, 400, 450, 500 వికెట్లు పడగొట్టిన భారత తొలి బౌలర్ అశ్విన్ మాత్రమే. ధర్మశాల వేదికగా అశ్విన్ వందో టెస్టుమ్యాచ్ భారత్‌తో పాటు ఈ దిగ్గజ స్పిన్నర్‌కూ చిరస్మరణీయంగా మిగిలిపోవాలని కోరుకొందాం. ★

హిందూ సమాజ సంఘటనే పరిష్కారం

– అఖిలభారత సహ సంయోజక ధర్మ జాగరణ ఏలే శ్యామ్‌కుమార్

కడప: గత 98 ఏళ్లగా రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ దేశంకోసం పని చేస్తున్నదని, హిందూ సమాజం సంఘటితమైతేనే దేశం శక్తిమంతమవుతుందని, తద్వారా ప్రపంచం సుభిక్షంగా ఉంటుందని ధర్మ జాగరణ అఖిలభారత సహ సంయోజక ఏలే శ్యామ్ కుమార్ అన్నారు. ఫిబ్రవరి 18న ఏర్పాటు చేసిన కడప నగర సాంఘిక్‌లో శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ

దేశం కోసం నిస్వార్థంగా పని చేయాల్సిన అవసరం ఉన్నదని, మనమంతా ఒకే తల్లి సంతానమనీ, సోదర భావంతో మెలగాలనీ, దేశం పట్ల భక్తి భావం ఉండాలని కోరారు. కోల్పోయిన గుణాలను, విస్మరించిన గత చరిత్ర వైభవాన్ని, దేశభక్తిని నింపే ప్రయత్నం ఆర్ఎస్ఎస్ చేస్తున్నదని వెల్లడించారు. శతాబ్దాల బానిసత్వకారణంగా దేశభక్తి లోపించిందని, తిరిగి దేశ ప్రజల్లో దేశభక్తి పెంపొందించే కార్యక్రమం ఆర్ఎస్ఎస్ నిరంతరం చేస్తున్నదని తెలిపారు. శివాజీ జీవితమే హిందుత్వమని, శివాజీ జయంతి ఉత్సవాల ఉద్దేశం అదేనని చెప్పారు. వినాయక ఉత్సవాల ద్వారా బాలగంగాధర్ తిలక్, ఇతర మార్గాల ద్వారా రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద వంటి మహానుభావులు భారతీయులలో చైతన్యం తెచ్చారని ఆయన అన్నారు. వివేకనంద విదేశాలలో పర్యటించి హిందూ ధర్మం గొప్పతనం, చరిత్ర, వీరుల గురించి చాటి వచ్చారని, గొప్ప దేశభక్తుడు సుభాశ్ చంద్రబోస్ విరోచిత పోరాటం సాసోపేతమైనదని వివరించారు. పూజనీయ డాక్టర్‌జీ కూడా ఇదే కోరు కున్నారని, దానిని సాధించడానికి 1925లో ఆర్ఎస్ఎస్ ప్రారంభించారని శ్యామ్‌కుమార్ గుర్తుచేశారు. హిందువులు ఏనాడు ఇతరులపై దాడులు చేయనేలేదనీ, అందరినీ ఆదరిండం వారి స్వభావమని తెలిపారు. యూదులను ప్రపంచం మొత్తం తిరస్కరించిన, ఒక భారతదేశం మాత్రం ఆదరించి అక్కున చేర్చుకొని రక్షణ కల్పించిదన్నారు. పార్శిలను కూడా అలాగే మన సమాజం ఆదరించిందని చెప్పారు. గ్రీకులు, హూణులు, శకులు, మొగలాయిలు డచ్, ఫ్రెంచ్, బ్రిటిష్.. ఎంతోమంది భారతదేశానికి వచ్చారని, విదేశీ దురాక్రమణ దారుల కారణంగా దేశం నష్ట పోయిందని, మన సంస్కృతి సంప్రదాయాలను నాశనం చేశారని శ్యామ్‌కుమార్ గుర్తు చేశారు.ప్రకృతి వనరులను పరదేశీయులు అందిన కాడికి దోచుకుని వాడుకుంటున్నారన్నారు. పాశ్చాత్య దేశాల ధోరణితోనే పర్యావరణం కలుషితమవుతున్నదని, తుపానులు, వరదలు, భూకంపాలు వంటి విపత్తులకు కారణమవుతున్నదని తెలిపారు. కానీ భారతీయ జీవన విధానం పర్యావరణను రక్షిస్తున్నదని చెప్పారు. అందుకే ప్రపంచం హిందుత్వాన్ని ఆదరిస్తున్నదని తెలిపారు. హిందూ జీవన విధానం చాలా గొప్పదని, ఇందులో చెట్టును, పుట్టను, కొండను, నదులను పూజిస్తామని చెప్పారు. విష సర్పాలను కూడా పూజిస్తున్నామని శ్యామ్‌కుమార్ పేర్కొన్నారు. వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, రామాయణ, భారత, భాగవత గ్రంథాలు భారతీయుల ఆదర్శ గ్రంథాలు. ఈ భూమిని పూజించే వారే హిందువులు. రాష్ట్రీయులు అని చెప్పారు.

హిందూ సమాజం జాగృతం కావాలి

హిందూ సమాజం జాగృతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అప్పుడే ప్రపంచ మానవాళికి మేలు జరుగుతుందని శ్యామ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. క్రికెట్ ఆటలో పాకిస్తాన్ చేతిలో భారత్ ఓడిపోతే సంబరాలు చేసుకునేవారు ఉన్నారని, ఈ తీరు జాతికి మంచిది కాదని, దేశం పట్ల భక్తి ప్రేమ కలిగిఉండాలన్నారు. 1947లో దేశాన్ని మత ప్రాతిపదికన విడగొట్టారని, ఒకనాడు పాకిస్తాన్‌లో ఉన్న కోట్లఁది హిందువుల సంఖ్య ఇప్పుడు లక్షలకు చేరిందని వారంతా ఏమైపోయారని ప్రశ్నించారు. బంగ్లాదేశ్, అఫ్ఘానిస్తాన్ వంటి దేశాలలో హిందువులకు రక్షణ లేదని, ఊచకోతల కోశారని, ఎందరినో మతం మార్చారని చెప్పారు. దేశంలోని 9 రాష్ట్రాల్లో హిందువులు మైనార్టీలు. కశ్మీర్‌లో 4 లక్షల మంది హిందువులను తరిమేశారు. వారు కట్టు బట్టలతో పారిపోయి దేశంలోనే శరణార్థులుగా బ్రతుకు తున్న దుస్థితికి కారకులు ఎవరని ప్రశ్నిం చారు. బైంసాలో అల్లర్లు చెలరేగుతున్నాయి. హిందువులపైన దాడులు జరుగుతున్నాయి. పాతబస్తీలో హిందువుల మైనారిటీగా మారారని ఉదహరిస్తూ, ఇందుకు కారణం ఏమిటని ఆయన నిలదీశారు.

అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ

500 సంవత్సరాల పోరాట ఫలితమే అయోధ్య రామాలయ నిర్మాణమని శ్యామ్‌కుమార్ చెప్పారు. లక్షలాదిమంది ప్రాణ త్యాగాలు చేశారు. ఫలితంగా అయోధ్యలో బాలరాముడి విగ్రహం ప్రాణ ప్రతిష్ఠ జనవరి 22 తేదీన వైభవోపేతంగా జరిగిందని, దేశవ్యాప్తంగా శోభాయమానంగా శోభాయాత్రలు నిర్వహించారు. ప్రపంచం మొత్తం పండుగ చేసుకున్నది. విశ్వనగరంగా అయోధ్య రూపుదిద్దుకుంటుందని అభిప్రాయపడ్డారు.

నగరాలు మొదలు, గ్రామాల వరకు ఆర్ఎస్ఎస్ విస్తరించాలని, క్రమ తప్పకుండా శాఖలు నిర్వహించాలని, తద్వారా వ్యక్తి నిర్మాణం జరగాలని పిలుపునిచ్చారు. ★



భాగ్యనగర్: జాగృతి ప్రచురించిన **'తక్షణ, చారిత్రక అవసరం ఉమ్మడి పౌరస్మృతి'** పుస్తకాన్ని ఫిబ్రవరి 23న తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ హాల్‌లో ఆవిష్కరిస్తున్న భారత అదనపు సొలిసిటర్ జనరల్ నరసింహశర్మ. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు రామారావు, రవీందర్ విశ్వనాథ్, పులి దేవేందర్ సుంకరి జనార్దన్ పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ నిజ రూపకర్త గాడ్గే బాబా

భాగ్యనగర్: సంత్ గాడ్గేబాబా 148వజయంతి వేడుకలు ఫిబ్రవరి 23న రత్నానగర్ ఓబస్తీలో జరిగింది. దక్షిణ మధ్య క్షేత్ర ధర్మజాగరణ ప్రముఖ్ అమర లింగన్న సంత్‌గాడ్గే బాబా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరలింగన్న, గాడ్గే బాబా సాధువు, సంఘ సంస్కర్త, గ్రామాల్లో శుభ్రత, తోటివారికి సాయపడే లక్షణం, కుల నిర్మూలన,అంటరానితనం నిర్మూలన, ఆధ్యాత్మిక చైతన్యం, సేవా వంటి వాటిని ప్రచారం చేశారనీ, అనేక పాఠశాలలు, మహారాష్ట్ర యూనివర్సిటీ కూడా స్థాపించారని గుర్తు చేశారు. గాంధీజీ కంటే 15 సంవత్సరాల ముందే 'స్వచ్ఛభారత్'ను కనిపెట్టి ఆచరించిన మహనీయుడు గాడ్గే బాబా. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గాడ్గే బాబా తన గురువు అని బీబీసీ ద్వారా వెల్లడించారు. అలాంటి గొప్ప వ్యక్తిత్వం కలిగిన సంత్ గాడ్గే బాబా నేటి,రేపటి పౌరులకు స్ఫూర్తి దాయకమని అమరలింగన్న అన్నారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ ధర్మ జాగరణ ప్రముఖ్ వెంకటేశ్ రత్న నగర్ బస్తీవాసులు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పోలాస శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సాయికుమార్ టూషన్ టీచర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

టెన్త్ అభ్యర్థులకు పెన్నుల పంపిణీ

హనుమకొండ: లష్కర్ బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఫిబ్రవరి 29వ తేదీన వరంగల్ మాధవ స్మారక సమితి పరీక్ష అట్టలు, పెన్నులు, చిన్న సంచులు బహూకరించింది. గత సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో జిల్లాలో ప్రథమ స్థాయిలో నిలిచిన బి.వైశాలికి 5001/– రూపాయి నగదు పురస్కారాన్ని ఈ కార్యక్రమంలో అంద జేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.జగన్, స్టాఫ్ సెక్రటరీ గుజ్జ వెంకటేశం, మాధవ స్మారక సమితి ప్రతినిధులు డాక్టర్ సుధాకర్‌రావు, అలువాల భిక్షపతి, దాస్యం రామానుజం, పోల్సాని శ్రీనివాసరెడ్డి, పెద్దిరెడ్డి మల్లారెడ్డి, లెక్కల జలంధర్ రెడ్డి, రాచకట్ల లక్ష్మణ్ సుధాకర్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

వైభవంగా అభ్యాసికల బాలమేళా

నంద్యాల : సంఘమిత్ర సేవా సమితి (సేవాభారతి) సంవత్సర కాలంగా నంద్యాల, పరిసర గ్రామాల్లోని 20 సేవా బస్తీల పాఠశాల విద్యార్థులకు ఉచిత ట్యూషన్ తరగతులు నిర్వహిస్తూ వారి విద్యాభివృద్ధికి పాటుపడుతున్నది. పాఠశాల తరగతులు ముగిసిన అనంతరం విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలను మానవీయ విలువలను బోధించే కార్యక్రమం చేపట్టింది. ఈ సేవా ప్రస్థానం నంద్యాలలో ఆరంభమై సంవత్సరం పూర్తైన శుభ సందర్భంగా విద్యార్థుల ప్రతిభా పాఠవాల ప్రదర్శనకు బాలమేళ నిర్వహించారు. విద్యార్థులు సనాతన సంస్కృతీ సాంప్రదాయాలు ప్రతిబింబించే చక్కటి ప్రదర్శనలు చేశారు.

ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు కర్నాటి నాగసుబ్బారెడ్డి (సంఘమిత్ర అధ్యక్షులు) జ్యోతి ప్రజ్వలనం చేశారు. ముఖ్య అతిథులుగా ఉలపు లీలావతిదేవి, ఆత్మకూరు ఐసీడీఎస్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దేశం కృష్ణారెడ్డి, ఆడిటర్ చిలుకూరు శ్రీనివాస్ (సంఘమిత్ర కార్యదర్శి) వేదికనలంకరించారు. సంఘమిత్ర సేవా సన్నద్ధతను సభాధ్యక్షులు కర్నాటి నాగసుబ్బారెడ్డి తొలి పలుకులలో వివరించారు. చిలుకూరు శ్రీనివాస్ కార్యదర్శి నివేదికలో సంఘమిత్ర నిరాశ్రయ బాలుర ఆవాసం, అభ్యాసికలతో పాటు, దత్తత తీసుకున్న 40 చెంచుగూడేలలో వైద్యసేవలు, స్వచ్ఛభారత్, కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, వైద్య శిబిరాలు వంటి సేవా కార్యక్రమాలను వివరించారు

ప్రధాన వక్త, ఆంధ్రప్రదేశ్ ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవాహ వేణుగోపాల నాయుడు ఈ సేవాప్రకల్పం గొప్పతనాన్ని, నేటి సామాజిక సంక్షుభిత పరిస్థితుల్లో రేపటి పౌరులను ఆదర్శవంతంగా తీర్చి దిద్ద వలసిన ఆవశ్యకతను, ఆ దిశలో సేవాభారతి రాష్ట్రమంతటా చేపడుతున్న వివిధ ప్రకల్పాలనీ తన సందేశంలో వివరించారు. చిన్నపిల్లలు ఎలా ఉండాలి, ఆ పిల్లల అవసరాలు ఏమిటి, వాటికి తన వంతు బాధ్యతగా చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్‌గా తను చేస్తున్న విషయాలను ఇటువంటి పిల్లలకు సంప్రదాయ పద్ధతిలో ఏర్పాటుచేస్తున్న సంఘమిత్ర సేవా కార్యక్రమాల గురించి లీలావతి కొనియాడారు. దేశం కృష్ణారెడ్డి సంఘమిత్ర కార్యక్రమాల గురించి శ్లాఘించారు, కార్యక్రమంలో విభాగ కార్యదర్శి సురేంద్ర సంఘమిత్ర కార్యవర్గ సభ్యులందరూ పాల్గొన్నారు.

నంద్యాల ప్రాంతంలోని 20 అభ్యాసికల విద్యార్థినీ విద్యార్థులు చక్కటి సాంస్కృతిక కార్యక్రమాలతో వచ్చిన అందరినీ అలరించారు. వచ్చిన అతిథులు అందరూ ఈ కార్యక్రమాలను ఆనందిస్తూ చిన్నారులందరినీ అభినందించారు. కార్యక్రమంలో పుర ప్రముఖులు విష్ణువర్ధన్‌రెడ్డి, అభిరుచి మధు, మేడా మురళీధర్, శివనాగిరెడ్డి, నంద్యాల ఐయమ్ఏ సభ్యులు తల్లిదండ్రులు అన్ని అభ్యాసికల విద్యార్థినీ విద్యార్థులు సుమారు 700 మంది పాల్గొన్నారు. ★

తెలుసుకుందాం

పచ్చల సోమేశ్వరాలయం నల్లగొండ

తెలంగాణలోని నల్లగొండ జిల్లా, పానగల్లు గ్రామంలో ఈ ఆలయం కొలువుదీరింది. పురాణాలను వర్ణించే శిల్పాలతో అలంకరించిన రెండు వేర్వేరు ఆలయ సముదాయాల కలిగిన ఈ త్రికూట అలయం పురాతన శైవ క్షేత్రాల్లో ఒకటి. స్వామికి నిరంతరం పచ్చలహారం ధరింపజేయటం వల్ల ఈ దేవాలయానికి పచ్చల సోమేశ్వరాలయం అని పేరు వచ్చింది. 10,12 శతాబ్దాల్లో కాకతీయ సామంతులైన కందూరు చోళులు దీనిని నిర్మించినట్లు తెలుస్తోంది. ఏటా మహాశివరాత్రి సమయంలో ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. భక్తులు పెద్దసంఖ్యలో వస్తుంటారు.

కథ

చెట్టు-నీడ

ఒక గ్రామంలో ఒక ఆసామి ఇంటి ముందు పెద్ద చెట్టుండేది. ఆ ఆసామి అక్కడికి వచ్చి అతను తరచూ కూర్చుండేవాడు. ఒకనాటి మధ్యాహ్నం ఆయన భోజనం చేసి చెట్టు కింద కూచోటానికి వచ్చేసరికి అక్కడ ఒక వ్యక్తి కూచుని ఉన్నాడు. "ఇదేమిటి? నిన్నిక్కడ ఎవరు కూచోనిచ్చారు? పద పద!' అని ఆసామి ఆ వ్యక్తిని అదిలించాడు.

'ఎందుకు బాబూ, అలా కోప్పడతారు? ఎండ జాస్తిగా ఉంది. నీడలో చల్లగా ఉందని కూచున్నాను!' అన్నాడు ఆ వ్యక్తి మర్యాదగా.

"అదేమీ కుదరదు. ఈ చెట్టు నా చెట్టు. నేను దీనికి ఎన్నో ఏళ్లుగా నీళ్లు పోసి పెంచి ఇంత చేశాను. అందుచేత దీని నీడ నాకే సొంతం" అన్నాడు ఆసామి.

"అలా చెప్పరేం! అయితే ఒక పని చేయండి. ఈ నీడ నాకు అమ్మండి, డబ్బిస్తాను!"

అన్నాడు ఆ వ్యక్తి.

డబ్బు మాట వినేసరికి ఆసామికి ఆశ పుట్టుకొచ్చింది. "సరే అమ్ముతాను. ఏమిస్తావు?' అన్నాడు.

బేరం కుదిరింది. ఇద్దరు ముగ్గురు దారిన పోయేవాళ్ల సమక్షంలో ఆ వ్యక్తి ఆసామికి డబ్బిచ్చి చెట్టునీడను కొనుకున్నాడు.

ఇక రోజూ వచ్చి ఆ వ్యక్తి చెట్టునీడను కూచుండేవాడు. దారిన తెలిసిన వాళ్లెవరన్నా పోతుంటే వాళ్లను కూడా పిలిచి నీడలో కూచోబెట్టేవాడు. అంతేకాదు, ఆ చెట్టు నీడ ఎక్కడెక్కడ పడిందో అక్కడికల్లా వెళ్లేవాడు. సమయాన్ని బట్టి, రుతువును బట్టి ఆ చెట్టునీడ ఆసామి ఇంటి అవరణలోనూ, పడకగదిలోనూ, వరండాలోనూ పడేది. ఆ వ్యక్తి మొహమాటం లేకుండా నీడ పడిన చోటుకల్లా వెళ్లి

పద్యం

తనపై దయ నూల్కొనఁగను
గొన నేతెంచినను శీల గురుమతులను వం
దనముగఁ బూజింపం దగు
మన మలరగ నిదియ విబుధ మతము కుమారా!

భావం : ఓ కుమారా! తన మీద దయతో ప్రవర్తించే మంచి ప్రవర్తన కల వారికి నమస్కారము చేసి గౌరవించుట అవతలి వారి మనస్సు సంతోష పడునట్లుగా నడుచుకొనుటయే బుద్ధిమంతులు చేయుపని.

శ్లోకం

'కలహాంతాని హర్మ్యాణి...

'కలహాంతాని హర్మ్యాణి
కువాక్యానాంచ సౌ హృదమ్
కురాజాంతాని రాష్ట్రాణి
కుకర్మాంతం యశోనృణామ్'

భావం : తగవుల వల్ల ఇళ్లకు ఇళ్లే (కాపురాలు) కూలిపోతాయి. అనుచిత మాటలతో స్నేహం నశిస్తుంది. దుష్ట పాలకుడి వల్ల రాజ్యం నష్టపోతుంది. పాపకార్యాల వల్ల ఉన్న పేరు పోతుంది.

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

దులిప్ ట్రోఫీ	బ్యాడ్మింటన్
ఉబర్ కప్	హాకీ
సంతోష్ ట్రోఫీ	క్రికెట్
డబ్ల్యూపీఎల్	ఫుట్ బాల్
ధ్యాన్ చంద్ ట్రోఫీ	మహిళా క్రికెట్

ష్ణ్ణ-ష్ణ్ణి
ర్ణ్ణ ర్ణ్ణి ;ర్ణ్ణక్ష్ణి ఱ్ణ్ణా-ర్ణ్ణర్ణ్ణి ;ర్ణ్ణ ర్ణ్ణి-ష్ణ్ణి ర్ణ్ణ్ణ్ణ ;ర్ణ్ణంష్ణి-ర్ణ్ణ ర్ణ్ణ ;ర్ణ్ణక్ష్ణి-ష్ణ్ణి ర్ణ్ణర్ణ్ణ : ణ్ణఱ్ణ్ణ్ణ

భారత స్వాతంత్ర్య సమరయోధులు

బాలకృష్ణ శర్మ

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, పండితుడు, రాజకీయ నాయకుడు కూడా. డిసెంబరు 8, 1897న మధ్యప్రదేశ్‌లోని షాజాపూర్ జిల్లా, భ్యానా గ్రామంలో జన్మించారు. చిన్నప్పటి నుంచే సాహిత్యంపై ఆసక్తి. 'నవీన్' అనే కలంపేరుతో అనేక రచనలు చేశారు. సహాయ నిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా ఉన్న సమయంలో 1921 నుండి 44 మధ్యకాలంలో ఆరుసార్లు బ్రిటిష్ ప్రభుత్వం అతనిని నిర్బంధించింది. ప్రమాదకరమైన ఖైదీగా ప్రకటించింది. అయినా ఆయన ఏమాత్రం వెనకడుగు వేయలేదు. స్వాతంత్ర్య కోసం చివరి దాకా పోరాడు. స్వాతంత్ర్యానంతరం రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. ఏప్రిల్ 29, 1960న తుదిశ్వాస విడిచారు.

జనరల్ నాలెడ్జ్

1. 'సిటీ ఆఫ్ కాజా' అని ఏ నగరాన్ని పిలుస్తారు?
2. భారతదేశంలో మొదటి పోస్టాఫీసును ఎక్కడ ప్రారంభించారు?
3. అజంతా, ఎల్లోరా గుహలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?

జవాబులు: 1. సియోల్ (దక్షిణ కొరియా) 2. కోల్‌కతా 3. మహారాష్ట్ర

మెదడుకు మేత

ఒకే అగ్గిపెట్టెలో ఇద్దరు పోలీసులు.. ఏమిటది?

జవాబు: అగ్గిపుల్ల

మంచిమాట

నాయకత్వమంటే దారిపొడవునా ముందు నడవడం కాదు. బాట వెయ్యడం, త్రోవ చూపడం.

తిష్టవేసేవాడు.

ఇదంతా చూసి ఆసామికి మండిపోయింది. "ఏయ్! మా దొడ్లోకీ, వరండాలోకీ, గదిలోకీ వచ్చి కూచునేటందుకు నీకేం హక్కున్నది?" అని ఆయన అతన్ని గద్దించి అడిగాడు.

"బాబుగారు, నేను మీ చెట్టు నీడను డబ్బు పోసి కొనుక్కున్నాను. అది ఎక్కడెక్కడ పడుతుందో అక్కడల్లా కూచోవడానికి నాకు హక్కున్నది! అన్నాడు ఆ వ్యక్తి. ఆసామి రుసరుసలాడాడు. కాని తాను తన చెట్టు నీడను ఆ వ్యక్తికి అమ్మిన మాట నిజమే.

ఒక రోజు ఆసామి ఇంట ఏదో పండగ జరిగింది. బంధువులను పిలిచి విందు చేస్తున్నారు. వారంతా భోజనం చేసే చోట చెట్టునీడ పడింది. సమయానికి నీడ కొన్న వ్యక్తి చటుక్కున అక్కడ కూచున్నాడు.

వచ్చిన అతిథులకు ఇదేమీ అర్థం కాలేదు. "పిలవని పేరంటంగా వచ్చి ఈ మనిషి ఎవడో ఇక్కడ చతికిలబడ్డాడేమిటి?" అని వారు ఒకరినొకరు ప్రశ్నించుకున్నాడు. తాను నీడ కొనుక్కున్న సంగతిని ఆసామి బంధువులకు చెప్పేశాడా వ్యక్తి.

డబ్బులపై ఆసామికి ఉన్న కక్కుర్తి విని చూసి అక్కడున్న వాళ్లు గొల్లున నవ్వారు. ఆసామికి నలుగురిలోనూ తల తీసేసినట్లయింది. ★

వారఫలాలు

11 -17 మార్చి 2024

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

కొత్త కార్యక్రమాలు అనుకున్న సమయానికి పూర్తిచేస్తారు. నిరుద్యోగులకు ఊరించే ప్రకటనరావచ్చు. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తి లాభం. స్థిరమైన అభిప్రాయాలతో అందర్నీ మెప్పిస్తారు. వాహనసౌఖ్యం. వ్యాపారులు మరింత అభివృద్ధి సాధిస్తారు. ఉద్యోగులకు ఉన్నత హోదాలు లభించవచ్చు. పారిశ్రామిక, రాజకీయవేత్తలకు కీలక సమాచారం అందుతుంది. 11,12 తేదీల్లో బంధువిరోధాలు. ప్రయాణాలు వాయిదా.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

ఉత్సాహంగా కార్యక్రమాలు సాగుతాయి. సన్నిహితులు, స్నేహితులతో విభేదాలు తొలగి ఊరట చెందుతారు. ఆప్తుల నుంచి ధన సహాయం పొందుతారు. ఆస్తి వివాదాలు కొలిక్కి వస్తాయి. కొద్దిపాటి ఆరోగ్య సమస్యలు తప్పవు. గృహ నిర్మాణయత్నాలు అనుకూలిస్తాయి.వ్యాపారులకు కొత్త పెట్టుబడులు సమకూరతాయి. విద్యార్థులు, కళాకారులు లక్ష్యం సాధిస్తారు. 14,15 తేదీల్లో వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

ముఖ్య కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేసి ఊపిరిపీల్చుకుంటారు. అపురూపమైన వస్తువులు సేకరిస్తారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి చేకూరుతుంది. వాహనసౌఖ్యం. వ్యాపారులు లాభాలతో పాటు, పెట్టుబడులు అందుకుంటారు. ఉద్యోగులు విధి నిర్వహణలో మెప్పు. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు విదేశీ పర్యటనలు ఉండవచ్చు. 16,17 తేదీల్లో దూరప్రయాణాలు. శారీరక రుగ్మతలు.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

ఆత్మీయులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని కాంట్రాక్టులు దక్కవచ్చు. గృహనిర్మాణయత్నాలు కలసివస్తాయి. స్థిరాస్తివృద్ధి. దేవాలయాలు సందర్శిస్తారు. శారీరక రుగ్మతలు బాధించవచ్చు. వ్యాపారులు లక్ష్యాల సాధనలో ముందడుగు. పెట్టుబడులకు తగిన లాభాలు అందుతాయి. ఉద్యోగులకు ఉన్నత పోస్టులు. పారిశ్రామికవేత్తల చిరకాల స్వప్నం నెరవేరే అవకాశం. విద్యార్థులకు అనూహ్యమైన రీతిలో అవకాశాలు. 11,12 తేదీలలో అనుకోని ఖర్చులు.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

రాబడి ఆశాజనకంగా ఉండి రుణ విముక్తులవుతారు. వ్యూహాల అమలులో ఆటంకాలు తొలగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. నిరుద్యోగులకు ఉద్యోగయోగం. విద్యార్థులకు నూతన అవకాశాలు. కొత్త కాంట్రాక్టులు దక్కుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. రాజకీయ, పారిశ్రామికవేత్తలకు సంతోషకరమైన సమాచారం. . 12,13 తేదీల్లో వృథా ఖర్చులు. స్నేహితులతో విభేదాలు.

కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితుల సలహాలతో నిర్ణయాలు తీసుకుంటారు. వాహనాలు, ఆభరణాలు కొంటారు. గృహ నిర్మాణాలలో ఆటంకాలు అధిగమిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలు ఆశాజనకంగా ఉండి, మరింత పుంజుకుంటాయి. పారిశ్రామిక, రాజకీయవేత్తలకు అనుకోని ఆహ్వానాలు, . 14,15 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. బంధువిరోధాలు.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

కొత్త కార్యక్రమాలు ప్రారంభిస్తారు. నిరుద్యోగులకు ఉపయుక్తమైన సమాచారం అందుతుంది. బంధువర్గం నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఆస్తి వివాదాలు పరిష్కారదశకు చేరతాయి. భూ, గృహ యోగ సూచనలు. కొత్త పెట్టుబడులు అందుతాయి. విద్యార్థులకు విదేశీ విద్యావకాశాలు. 16,17 తేదీల్లో స్నేహితుల నుంచి ఒత్తిళ్లు. ఆరోగ్యసమస్యలు. దూరప్రయాణాలు.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఆదాయం కొంత నిరాశ పర్చినా అవసరాలు తీరతాయి. ఆప్తుల నుంచి అందిన సమాచారంతో ఊరట చెందుతారు. దూరప్రయాణాలు ఉంటాయి. భూవివాదాల నుంచి బయటపడతారు. దేవాలయాలు సందర్శిస్తారు. వాహనయోగం. వ్యాపార విస్తరణచేపడతారు. రాజకీయవేత్తలు, కళాకారులకు సత్కారాలు. 11,12 తేదీల్లో శారీరక రుగ్మతలు. స్నేహితులతో తగాదాలు.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేస్తారు. విద్యార్థులు అనుకున్నది పట్టుదలతో సాధిస్తారు. కాంట్రాక్టులు సైతం పొందుతారు. వాహనాలు, ఆభరణాలు సమకూర్చుకుంటారు. కొన్ని వివాదాలు తీరి ఊరట లభిస్తుంది. వ్యాపారులు ఊహించని విధంగా లాభాలు ఆర్జిస్తారు. ఉద్యోగులకు ప్రమోషన్లు. 13,14 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ముఖ్య కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుని కష్టసుఖాలు విచారిస్తారు. ఆత్మీయులనుంచి పిలుపు రావచ్చు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. ఆరోగ్య సమస్యలు తీరతాయి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు. పారిశ్రామికవర్గాలకు మరింత ఉత్సాహం. కళాకారులకు అవార్డులు దక్కించుకుంటారు. 16,17తేదీల్లో దుబారా వ్యయం. ఆకస్మిక ప్రయాణాలు.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

ముఖ్య కార్యక్రమాలు నత్తనడకన సాగుతాయి. వ్యయప్రయాసలు తప్పవు. కొన్ని రుగ్మతలు బాధిస్తాయి. ఎంతగా కష్టించినా ఫలితం కనిపించదు. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారాలలో భాగస్వాములతో వివాదాలు, తద్వారా పెట్టుబడులలో జాప్యం. పారిశ్రామిక, వైద్య రంగాల వారికి చికాకులు విద్యార్థులు కొంత నిరాశ. 12,13 తేదీల్లో శుభవర్తమానాలు. ఆకస్మిక ధనలబ్ధి. స్థిరాస్తి వృద్ధి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ఆదాయం సంతృప్తినిస్తుంది. నూతన కార్యక్రమాలు చేపడతారు. మీపై ఉంచిన బాధ్యతలు కష్టమైనా సమర్థవంతంగా పూర్తి చేస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి. దేవాలయ దర్శనాలు. నిరు ద్యోగులకు శుభవార్తలు. విద్యార్థుల కృషి ఫలిస్తుంది. వ్యాపారులు కొద్దిపాటి లాభాలు ఆర్జిస్తారు. ఉద్యోగులకు కొత్త బాధ్యతలు దక్కవచ్చు. పారిశ్రామిక వేత్తలు, కళాకారులకు విదేశీ పర్యటనలు. 16,17 తేదీల్లో వృథా ఖర్చులు. స్నేహితులతో వివాదాలు. ★

పదరసం-455



ఆధారాలు

అడ్డం

1) చదువుకంటే ఇది ముఖ్యమంటారు (3)
3) హడావుడిగా కంగారుకంగారుగా (6)
6) డబ్బు ఖర్చు మొదలైన వానిలో చూపే అత్యాశ (3)
7) నిశ్చయం, 8 నిలువు లేకుండా (అటునుంచి) (3)
9) తిరగబడ్డ దండయాత్ర (2)
11) వీటిలో చిక్కుకోవడం అంటే తప్పించుకోవడం అసాధ్యం (6)
15) తొనలకాయ పగిలిపోయింది (3)
16) కాంతి (4)
17) తిరగబడ్డ పరితాపం, వ్యాకులత (3)
19) మన పీఠభూమి చెదరిపోయింది (3)
21) ఆపదలలో ఆదుకునేవాడు (6)
22) దీనిని పేదవాని ఆపిల్ అంటారు (4)
23) నీరు నిలవ ఉండటంవలన పట్టే పాచి (3)
24) నేర్పరితనం (3)

నిలువు

1) పోట్లాట, ఢీకొనుట (4)
2) పైకొచ్చిన జాలి, దయ (4)
3) దుఃఖం, వ్యధ (2)
4) మధ్యేమార్గ ఒప్పందం (2)
5) ఇప్పుడు వాడుకలో లేని నాణెం (3)
8) సందేహం, శంక (4)
10) ఈ బెరడు ఒక మసాలాదినుసు (5)
12) బీడు (3)
13) చెదరిపోయిన కష్టాలు (4)
14) ఇది లేదంటే చడి చప్పుడు లేనట్లు (6)
18) తలక్రిందులైన దృతరాష్ట్రుని పుత్రులు (4)
20) మాట చమత్కారం (4)
22) వల (2)

పదరసం - 454సమాధానాలు

కుం[1]	భ	క్రో[2]	ణం		వా[3]		సా[4]	రో	భ[5]
కు		త		రా[6]	య	బా[7]	రం		వి
మ[8]	ద్ది	ల		మ		కీ			ష్య
పూ		రా[9]	మి	సే	స		సం[10]	గ	తి
వు[11]	వా	యు		తు			ర		
		డు[12]	చె[13]		నై[14]	త	ర	ణి	
ణ[15]			ట్టా[16]	గ	భో		ఠ		వా[17]
ర[18]	ప	రం	ప		గం[19]	గా[20]	జ	లం[21]	
ద			ట్టా[22]	చి		ణి		క్ష[23]	చ్చు
ఆ[24]	న	వా	లు		రా[25]	మా	య	ణం	

కుహనా రాజకీయ చిత్రాలకు చుక్కెదురు!

ఎన్నికలు జరిగే సమయంలో తెలుగునాట రాజకీయ చిత్రాలు విడుదల కావడం, ఏదో ఒక స్థాయిలో ఓటర్లను ప్రభావితం చేయడం సహజం. ఇప్పటికే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు అయిపోయాయి. త్వరలోనే లోక్ సభ ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగబోతున్నాయి. ఈ నేపథ్యంలో తెలుగులో కొన్ని రాజకీయ చిత్రాలను సదరు పార్టీల అభిమానులు, కార్యకర్తలు నిర్మిస్తున్నారు. అలా ఇప్పటికే 'యాత్ర -2, రాజధాని ఫైల్స్, వ్యూహం' చిత్రాలు వెలుగు చూశాయి.

సినిమా రంగం నుంచి రాజకీయాల్లోకి వెళ్లిన ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే రాజకీయ చిత్రాలు వచ్చాయి. దానికి ముందు వ్యవస్థను ప్రశ్నించే చిత్రాలు, రాజకీయ నేతల వైఖరిని విమర్శించే చిత్రాలు తెలుగులో వచ్చాయి. కానీ పార్టీలను, పార్టీ అధినేతలను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ సినిమాలు రాలేదు. ఎన్టీఆర్ సినిమా వ్యక్తి కాబట్టి, ఆయన రాజకీయ నిర్ణయాలను తప్పు పడుతూ అప్పట్లో కృష్ణ, ప్రభాకరరెడ్డి, దాసరి వంటి వారు సినిమాలు నిర్మించారు. అలా మొదలైన ఈ ధోరణి ఇప్పటికీ కొనసాగుతోంది. చిరంజీవి, పవన్ కళ్యాణ్ వంటి వారిని టార్గెట్ చేస్తూ పూర్తి స్థాయిలో సినిమాలు తీయకపోయినా, ఈ తరహా రాజకీయ చిత్రాలలో వారి నిర్ణయాలను తప్పుపడుతూ కొందరు సినిమాలు తీశారు. గత ఎన్నికల్లోనూ ఇలాంటి సినిమాలు కొన్ని వచ్చాయి. ఎన్టీఆర్ మరణానంతరం ఆయన వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ కొందరు సినిమాలు తీశారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో రెండు భిన్నధోరణులు కలిగిన పార్టీలమధ్య వైరం సాగుతోంది. అధికార వైయస్ఆర్ సీపీవర్గం ఒకటి అయితే, తెలుగు దేశం, జనసేన వర్గం మరొకటి. వీరిరువురూ తమకు అనుకూల చిత్రాలను ప్రమోట్ చేసే పనిలో పడ్డారు.

ఐదేళ్ల క్రితం ఫిబ్రవరి 8న మహి వి రాఘవ 'యాత్ర' పేరుతో ఓ సినిమాను నిర్మించారు. వై.యస్. రాజశేఖరరెడ్డికి రాష్ట్ర ప్రజల మీద ఎలాంటి ప్రేమ ఉంది? వారి కష్టనష్టాలను తెలుసుకోవడానికి ఎంత శ్రమకోర్చి ఆయన పాదయాత్ర చేశారు? దాని పర్యవసానంగా ఎలా అధికార పీఠాన్ని అధిరోహించారనే దానిని ఆ సినిమాలో చూపించారు. అప్పట్లో జగన్ పార్టీ అధికారంలోకి రావడానికి కొంతలో కొంత 'యాత్ర' సినిమా కూడా దోహదం చేసిందనే చెప్పాలి. ఆ పార్టీ నేతలంతా ప్రజలను థియేటర్లకు తరలించి, ఉచితంగా దానిని చూపించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మీద ఉన్న అభిమానంతో సామాన్య జనం సైతం 'యాత్ర' చిత్రాన్ని ఆదరించారు. ఇప్పుడు కూడా ఎన్నికలు దగ్గర పడేసరికి రాజకీయ నేపథ్య చిత్రాలు వస్తున్నాయి. అప్పుడు 'యాత్ర'ను రూపొందించిన మహి వి రాఘవే ఇప్పుడు 'యాత్ర -2' చిత్రాన్ని తీసి ఫిబ్రవరి 8వ తేదీన జనం మీదకు వదిలారు. వైయస్ఆర్ హత్యానంతరం ఏపీలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు, జగన్ ను కాంగ్రెస్ అధిష్ఠానం తొక్కిపెట్టి జైలుకు పంపిన వైనం ఇందులో ఉంది. ఆ కుట్రలు కుతంత్రాలను ఎదుర్కొని ఓదార్పు యాత్ర చేసి, ఐదేళ్లు ప్రతిపక్షంలో ఉండి, ఆ పైన జగన్ ముఖ్యమంత్రి అయిన అంశాలను 'యాత్ర-2'లో ప్రస్తావించారు.

జగన్‌ను ఎలివేట్ చేయడం కోసం ఢిల్లీ నాయకులు, ప్రతిపక్ష నేతలను ఈ సినిమాలో విలన్స్ మాదిరి చూపించారు. చిత్రం ఏమంటే... జగన్ రాజకీయ ప్రస్థానంలో వెన్నంటి ఉన్న ఆయన సోదరి షర్మిల పాత్రను సినిమాలో ఒక్క ఫ్రేమ్‌లోనూ లేదు. దాంతో ఇది కేవలం జగన్‌కు, ఆయన సిద్ధాంతాలకు బాకా ఊదే చిత్రంగా మిగిలిపోయింది.

ఇదే ఫిబ్రవరి 15న 'రాజధాని ఫైల్స్' అనే మరో రాజకీయ చిత్రం వచ్చింది. తెలుగుదేశం పార్టీ అభిమాని, ఆ పార్టీ నుండి టిక్కెట్ ఆశిస్తున్న కంఠమనేని రవిశంకర్ ఈ సినిమాను నిర్మించారు. ఇది తెలుగుదేశం పార్టీని ప్రత్యక్షంగా బలపరిచిన చిత్రం కాకపోయినా... రాజధాని కోసం రైతుల నుండి గత ప్రభుత్వం భూములు తీసుకోవడం, ఆ తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం ఆ రైతులను నడి రోడ్డు మీదకు ఈడ్చిన అంశాలను ఇందులో ప్రస్తావించారు. అధికార పార్టీ నేతల అరాచకాలే కాదు... స్వయంగా ముఖ్యమంత్రే తన బాబాయిని హత్య చేసినట్లు చూపించారు. రాజధాని రైతుల అంశాన్ని అడ్డంగా పెట్టుకుని ప్రస్తుత ప్రభుత్వ దమనకాండను ఈ సినిమాలో దర్శకుడు భాను శంకర్ ఎండకట్టారు. మితిమీరిన నాటకీయత కారణంగా 'రాజధాని ఫైల్స్'ను జనం పట్టించుకోలేదు. ఈ సినిమా ప్రదర్శనను ఓ స్థాయిలో నిలుపుదల చేయడానికి జగన ప్రభుత్వం కృషి చేసింది కానీ కోర్టు ద్వారా నిర్మాత అనుమతి సంపాదించుకోవడంతో ఈ వివాదం సద్దుమణిగింది.

ఇక కోర్టు కేసుల్ని, సెన్సార్ నిబంధనలను దాటుకుని తాజాగా మార్చి 2న జనం ముందుకు వచ్చింది రామ్ గోపాల్ వర్మ 'వ్యూహం' సినిమా. ముందు నుండి అనుకుంటున్నట్టుగానే ఇది జగన్ ప్రభుత్వం కొమ్ము కాచేదిగానే ఉంది. ఈ సినిమా నిర్మాత దాసరి కిరణ్ కుమార్ టి.టి.డి. కార్యవర్గ సభ్యుడు కావడంతో జగన్ పార్టీకి అనుకూలంగా సినిమా నిర్మించి, తన స్వామిభక్తిని నిరూపించుకున్నాడు. అయితే జగన్‌ను ఎలివేట్ చేయడం కోసం చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్‌ను వర్మ దారుణంగా చూపించాడు. చంద్రబాబు చేతిలో పవన్ కళ్యాణ్ కీలుబొమ్మ అని, అతనో ప్యాకేజ్ స్టార్ అని ఇందులోని పలు సన్నివేశాలతో ఎస్టాబ్లిష్ చేసే ప్రయత్నం చేశాడు. సెన్సార్ నిబంధనలకు విరుద్ధంగా సినిమా తీసిన వర్మకు కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రివైజింగ్ కమిటీ సర్టిఫికెట్‌ను రద్దు చేసిన కోర్టు మరోసారి సెన్సార్ చేయమని కోరింది. దాంతో వర్మ దిగి వచ్చి, ప్రాంతీయ సెన్సార్ బోర్డ్ కమిటీ నిర్ణయాలకు తలొగ్గి, సినిమాలో మార్పులు చేర్పులూ చేశారు. ఈ మూడు సినిమాలు క్విడ్ ప్రోకో కేటగిరిలోకే వస్తాయని ఈ సినిమా దర్శక నిర్మాతలకు లభించిన లబ్ధిని బట్టి అంచనా వేయొచ్చు. కొస మెరుపు ఏమిటంటే... 'వ్యూహం' సినిమా ప్రేక్షకుల తిరస్కారానికి గురైనా వర్మ తగ్గదేలే అంటున్నాడు. త్వరలో విడుదల కాబోతున్న మరో పొటిలిటిక్ మూవీ 'శపథం'కు కొనసాగింపుగా 'శాసనం' అని మరో సినిమా తీస్తానని తాజాగా ప్రకటించాడు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

90 ఏళ్ల వయసులోను...

అయోధ్య రామమందిరంలో జనవరి 27 నుంచి రాగసేవ ఆరంభమైన సంగతి తెలిసిందే. ప్రపంచ ప్రఖ్యాత కళాకారులు ఆ సేవలో భాగస్వాములయ్యారు. 45 రోజుల పాటు ఆ కార్యక్రమం జరిగింది. ఇందులో వైజయంతిమాలా బాలి ప్రదర్శించిన భరతనాట్యం ప్రత్యేకత సంతరించుకుంది. ఆమె వయసు 90 ఏళ్లు. ఈ వీడియో ఇటీవలనే బాగా వైరల్ అయింది. కళా తృష్ణకు వయసుతో సంబంధం లేదని వైజయంతిమాల రుజువు చేశారని ఆమె అభిమానులు చెబుతున్నారు. 75వ గణతంత్ర వేడుకల సందర్భంగానే ఆమెకు భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ ప్రకటించింది.

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 18

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.220/-

వెల : ₹.200/-



వెల : ₹.390/-



వెల : ₹.250/-



వెల : ₹.250/-



వెల : ₹.360/-



వెల : ₹.90/-

వెల : ₹.200/-



వెల : ₹.100/-



వెల : ₹.150/-



వెల : ₹.999/-



వెల : ₹.395/-



వెల :₹.495/-



వెల : ₹.799/-



వెల : ₹.599/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.
040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 8333812687